ఆదివారం
గతి మారనులు పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-10-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 266 పేజీలు: 10+4 వెల: 6.50



నేటి నుంచి రాష్ట్రాలు, యుటిల్లో 'సర్': సిఇసి 2

వాణిజ్య ఒప్పందం దిశగా భారత్-అమెరికా చర్చలు 5


ఛాత్‌పూజలో రాష్ట్రపతి



సోమవారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఛాత్‌పూజ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్య కాంత్

సిఫారసు చేసిన జస్టిస్ గవాయ్ 2







కౌలాలంపూర్‌లో సోమవారం ఆసియాన్ సమ్మిట్‌లో మలేసియా విదేశాంగ మంత్రి మొహమ్మద్ హాజీ హసన్‌తో భేటీ అయిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

# అప్రమత్తంకండి ఆందోళన వద్దు

## తుఫాన్ హెచ్చరికలపై అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలి

రైతులకు నష్టం లేకుండా పంట కొనుగోలు చేయాలి

మంత్రులు నిరంతరం పరిస్థితిని సమీక్షించాలి: సిఎం రేవంత్





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు27:** తెలంగాణ రాష్ట్రానికి వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సోమవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్ని జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వారికి వివరించారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. 12 శాతానికంటే ఎక్కువగా తేమ ఉంటే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో వరుసగా కురుస్తున్న వర్షాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎక్కడ ఏ సమయంలో వర్షం పడుతుందో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. కొద్దిసేపు ఎండ కొద్దిసేపు వాన కురవడంతో రైతులకు ఏం చేయాలో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నోటికాడికి వచ్చిన >>2

## ధాన్యం, మొక్కజొన్నకు నష్టం లేకుండా చూస్తాం

రైతుకు పూర్తి సాయం అందిస్తాం: సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్





సోమవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,అక్టోబరు 27,ప్రభాతవార్త:** బంగాళఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ తోతెలంగాణాలోను అకాల వర్షలా ప్రభావం చూపే అవకాశం ఉన్నదని ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మీద తుఫాన్ ప్రభావం పడకుండా చూడాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖా ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్,కమిషనర్ గోపి,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,పౌర సరఫరాల శాఖా డైరెక్టర్ హనుమంతు కొండుబా,డైరెక్టర్ మార్కెటింగ్ లక్ష్మీ బాయిలతో కలిసి మఱ్ఱి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పౌర సరఫరాల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతాంగం నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితిలో రైతుకు నష్టం జరకూడదని అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం తెలంగాణా రాష్ట్రంలోనూ పడే ప్రమాదం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నదని రైతులు భయాందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు.వానాకాలం ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బ తినకుండా ముందస్తు జాగ్రత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపక్రమించిందని ఆయన రైతులకు భరోసా ఇచ్చేలా ప్రకటన చేశారు. >>2

# భారీగా పెరిగిన ఎరువుల ధరలు!

## బస్తాకు రూ.25 నుండి రూ.100 పెరుగుదల

రబీ ఆరంభంలోనే రైతుకు బిగ్‌షాక్

ఇప్పటికే డీలర్లకు కంపెనీల నుంచి సమాచారం



**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రబీ (యాసంగి) సీజన్‌లో రైతులకు ఎరువుల సర ఫరా సవాలుగా మారనుంది. రాష్ట్రంలో ఖరీఫ్ (వానాకాలం) సీజనులో ఎరువుల కొరతతో అష్టకష్టాలు పడ్డ రైతులకు ప్రస్తుత రబీపై ఆందోళన మొదలైంది. వ్యవసాయంలో పెట్టు బడుల భారం రోజురోజుకు పెరుగుతుండడంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈయాసంగి ఆరంభంలోనే పెరుగుతున్న ఎరువుల ధరలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా యూరియాతో సహా కొన్ని ఎరువుల ఎగుమతిని చైనా నిషేధించింది. దీని వలన భారత్ లో ఎరువులు ధరలు 10 నుండి 15 శాతం పెరిగాయి. యూరియా మినహా అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరుగుదల చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ పెరుగుదలపై డీలర్లకు కంపెనీలు సమాచారం ఇచ్చాయి. డీఏపీ ధర ప్రస్తుతం పాత ధర 50 కిలోల బస్తాకు రూ.1,350 అలాగే ఉంది. మిగతా ఎరువుల బస్తాలపై రూ.25 నుంచి రూ.100 వరకు పెరిగాయి. కాంప్లెక్స్ ఎరువులు 20:20:13 ప్రస్తుతం రూ.1,350 ఉండగా, అది రూ.1,400లకు చేరింది. అలాగే 14:35:14 ఎరువులు ప్రస్తుతం రూ.1,850 ఉండగా, అది రూ.1,900లకు, 20:20:13 ఎరువు రూ.1,350 నుంచి రూ.1,400లకు, 10:26:26 ప్రస్తుతం రూ.1,800 నుంచి రూ1,825లకు, 20:20:0.13 ఎరువులు రూ.1,300 నుంచి రూ.1,375లకు, 24:24:00 రూ.1,800 నుంచి రూ.1,900లకు, కాంప్లెక్స్ 16:16:0 రకం ఎరువులు రూ.1,600 నుంచి రూ.1,1650లకు పెరిగింది. యాసంగిలో కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగానే ఉంటుంది. దీంతో రైతులకు అదనంగా కోట్ల రూపాయల భారం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం డీలర్ల వద్ద పాత నిల్వలు ఉండడంతో వాటిని కొందరు బ్లాక్ చేసి పెరిగిన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యాసంగిలో వినియోగించే ఎరువులకు మాత్రం పెరిగిన ధరలతోనే వస్తాయని కంపెనీలు చెబుతున్నాయి. ముడి >>2



## వీధికుక్కల బెడదను

# ఆపలేరా?

ఇతర దేశాల్లో భారత్‌కు చెడ్డపేరు వస్తోంది

రెండు నెలలైనా సమాధానం లేదే!

అన్ని రాష్ట్రాల సిఎస్‌లు కోర్టుకు రండి: సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** వీధి కుక్కల కేసులో రాష్ట్ర ప్రభుత్వాలపై సోమవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ కుక్కలను పట్టుకోవడం, వాటి సంతానోత్పత్తిని నిరోధించడం, వాటిని శిబిరాలకు తరలించడంపై తీసుకుంటున్న చర్యలు తెలియజేసేలా అఫిడవిట్లు దాఖ లు చేయకపోవడాన్ని ప్రశ్నించింది. >>2


డిజిటల్ అరెస్టులపైనా సుప్రీం ఆగ్రహం 7


# రియల్ ప్లస్ లిక్కర్!



సోమవారం నల్లగొండలో డ్రా తీస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

## తెలంగాణలో ముగిసిన మద్యంషాపుల డ్రా ప్రక్రియ

రియల్ ఎస్టేట్ నుంచి మద్యం వ్యాపారంలోకి పలువురు

వైన్స్ టెండర్లలో హ్యాట్రిక్ కొట్టిన ఓ యువకుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల ఎంపిక కోసం లాటరీ ప్రక్రియను ఆ జిల్లాల కలెక్టర్లు సోమవారం నిర్వహించారు.95,137 దరఖాస్తులను లాటరీ పద్ధతిలో లైసెన్స్‌ల ఎంపిక జరిగింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా కొత్త షాపుల నిర్వహణ కొనసాగనుంది. కాగా, మద్యం షాపులు దక్కించుకునేందుకు కొందరు సిండికేటై టెండర్లు వేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం నుంచి కొందరు యువకులు బయటకు వచ్చి మద్యం వ్యాపారంపై దృష్టి సారించారు. పలు చోట్ల గ్రూపుగా ఏర్పడి ఎక్కువగా దరఖాస్తులు వేశారు. ఎంపికైన దరఖాస్తు దారులు షాప్ ఎక్సైజ్ పన్ను మొదటి వాయిదాను చెల్లించి షాపు కేటాయింపు నిర్ధారణ లేఖ తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు. సంగారెడ్డిలో వైన్స్ టెండర్ ప్రక్రియలో నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నరసింహగౌడ్,దిలీప్‌గౌడ్,ప్రభుగౌడ్‌లు కలిసి సిండికేట్‌గా మూడు మద్యంషాపులకు టెండర్లు వేశారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలోని షాప్‌నెంబర్ 82 తడ్కల్,షాప్ నెంబర్ 83 మానూర్, షాప్ నెంబర్ 84 కరస్తుతికి సంబంధించి వరుసగా మూడు షాపులకు లక్కీడ్రా తీయగా టోకెన్ ద్వారా ఈ మూడు షాపులు వీరికి దక్కాయి. వరుసగా మూడు షాపులు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి పట్టణానికి చెందిన రాజేశ్వర్‌గౌడ్ సిండికేట్‌గా సంగారెడ్డి పట్టణంలోని మొత్తం 24 షాపులకు టెండర్లు వేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి జెఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఎక్సైజ్ శాఖ లక్కీ లాటరీలో రాజేశ్వర్ గౌడ్‌కి షాప్ నెంబర్ 1,3,8 లాటరీ ద్వారా దక్కాయి.ఏకంగా మూడు షాపులు రాజేశ్వర్‌కి దక్కడంతో అతను సంతోషం వ్యక్తం చేశారు. ఒకజిల్లాలో ఒకవ్యక్తి ఒక దరఖాస్తు చేసుకోగా, లక్కీ డ్రాలో అతనికి షాపు కేటాయింపు జరిగింది. రూ. 3లక్షల ఫీజు కట్టి దరఖాస్తు చేసుకున్నా షాప్ నిర్వహణకు నిధులు లేవని తన వద్ద లేవని పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 34 కేంద్రాల్లో 2620 మద్యం దుకాణాలకు డ్రాను నిర్వహించారు. దరఖాస్తుల్లో అధికంగా శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో వచ్చాయి. శంషాబాద్ పరిధిలోని 100 షాపులకు గాను 8,536 దరఖాస్తులు వచ్చాయి. ఇక, రెండోస్థానంలో సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీసు >>2



ఇసికి ఫిర్యాదు చేస్తున్న బిఆర్‌ఎస్ నేతలు

## జూబ్లీలో కాంగ్రెస్

# కోడ్ జంప్!

ఇసికి బిఆర్‌ఎస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు27:** జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ యధేచ్ఛగా కోడ్ ఉల్లంఘనలకు పాలడుతోందని శాసన మండలి ప్రతిపక్ష నేత ఎస్ మధుసూదనా చారి నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రతినిధి బృందం రాష్ట్ర ఎన్నికల >>2

# అమ్మబోతే అడవి..

## క్వింటాల్‌కు ఐదు కిలోలు అదనంగా తూకం

ట్రక్‌షీట్ జారీ జాప్యంతో 78 గంటల్లో రైతుల ఖాతాల్లోకి చేరని డబ్బులు

వేధిస్తున్న గన్నీబ్యాగ్‌ల కొరత కూడా..

క్వింటాల్‌కు రూ.34 హమాలీ చెల్లింపులతో రైతు జేబుకు చిల్లులు




**హైదరాబాద్, అక్టోబరు 27,ప్రభాతవార్త:** ప్రతికూల వాతావరణ పరిస్థితులు, సకాలంలో యూరియా అందకపోవడంతో పెట్టుబడులు వ్యయం పెరిగినా మొక్కవోని ధైర్యంతో ఆల్‌టైం రికార్డును సృష్టిస్తూ 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేసిన రైతులకు తెలంగాణలో అమ్మబోతే అడవిగా మారింది. తెలంగాణ వ్యాప్తంగా వానాకాలం వరికోతలు ఇరువై రోజులుగా ఊపందుకున్నాయి.రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకోసం 8342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉంది. వానలు గత పదిహేను రోజులుగా దంచి కొడుతున్నాయి. మొంథా తుఫాన్ దూసుకొస్తున్నది. అనేక చోట్ల కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం, తెరిచినా కొన్ని చోట్లకొనుగోలు చేయకపోవడం, కొనుగోలు చేసిన కోతలు విధిస్తూ అమ్మకాల సమయంలోనూ రైతులకు నష్టాలు తప్పడంలేదు. ధాన్యం కొనుగోలు చేయాలని, ట్రక్‌షీట్స్ త్వరగా జారీ చేయాలని, తరుగు పేరుతో క్వింటాల్‌కు నాలుగు నుంచి ఐదు కిలోల ధాన్యం ఎక్కువ తూకం వేయద్దని రైతులు ఆందోళన చేయాల్సిన దుస్థితి తెలంగాణ వ్యాప్తంగా నెలకొంది. గన్నీబ్యాగుల కొరతతోపాటు తరుగు హమాలీ సడెం,చేట అంటూ రైతు జేబుకు చిల్లులు పొడుస్తున్నారు. నల్గొండ జిల్లాలో శనివారం మాడుగుల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధ్యాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మాడుగుల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో దాదాపు 700 మంది రైతులు క్వింటాళ్ల కొద్ది ధ్యాన్యాన్ని ఆరబోయగా కేవలం నాలుగు లారీల ధ్యాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. ఎమార్వో, పోలీసులు ధ్యాన్యాన్ని కొనుగోలు చేస్తామని >>2

## కామారెడ్డిలో కానిస్టేబుల్

# ఆత్మహత్య

కుటుంబ కలహాలే కారణం



జీవన్ రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్, అక్టోబరు 27,ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లాలో కుటుంబ కలహాల కారణంగా ఓ కాని స్టేబుల్ పెట్రోల్ పోసుకుని ఒంటికి నిప్పంటించుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. జిల్లాలోని దేవన్‌పల్లి పరిధిలో ఈ ఘటన జరిగింది. కామారెడ్డి జిల్లాలోని అడ్లూరుకు చెందిన రేకులపల్లి జీవన్ రెడ్డి (38) 2009లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సాయుధ పోలీసు విభాగంలో కానిస్టేబుల్‌గా చేరాడు.అప్పటి నుంచి >>2



ముంబయిలో సోమవారం జరిగిన ఇండియా మారిటైమ్ వీక్ 2025' ప్రారంభోత్సవం అనంతరం శివాజి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# బెడదను ఆపలేరా?

>> ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వీధి కుక్కల దాడులు నమోదవుతోన్న నేపథ్యంలో న్యాయ స్థానం నుంచి తీవ్ర స్పందన వచ్చింది. రాష్ట్రాల నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. వీధి కుక్కల దాడులు పెరుగుతున్నాయి. నిరంతరం ఈ ఘటనలు జరుగుతున్నాయి. ఆ బెడద వల్ల విదేశాల్లో భారత్‌ను చెడుగా చిత్రీకరిస్తున్నారు. మేం కూడా వార్తా కథనాలను చూస్తున్నాం. రెండు నెలల సమయం ఇచ్చినా ఇంతవరకు సమాధానం రాలేదు. అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలి. ఈ ఆలస్యానికి గల కారణాన్ని వివరించాలి అని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. పశ్చిమబెంగాల్, తెలంగాణ, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేశాయని వెల్లడించింది. అయితే దీపావళి బ్రేక్ సమయంలో వాటిని సమర్పించినందున అవి కూడా రికార్డుల్లో లేవని పేర్కొంది. అలాగే ఢిల్లీ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ సమాధానం ఇచ్చిందని, ప్రభుత్వం నుంచి అఫిడవిట్ రాలేదని మందలించింది. ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వచ్చిన వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆగస్టు 11న ఆదేశించింది. దానిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆ నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దానిని విచారించింది. ఆ సందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. వాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంటూ ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది.

# అప్రమత్తంకండి

>> పంట మొత్తం నీటి పాలవుతుండడంతో ముఖ్యంగా పత్తి, వరి సాగుచేస్తున్న రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. హనుమకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వాణిజ్య పంటగా పిలువబడే పత్తిని అత్యధిక విస్తీర్ణంలో సాగుచేశారు. జూన్ నెలలో పత్తి విత్తనాలు పెట్టిన రైతులకు సరైన వర్షాలు రాకపోవడంతో రెండు మూడు సార్లు విత్తనాలను వేశారు. రాత్రి, పగలు కష్టపడి కలుపు తీసి, ఎరువులు వేసి, పూర్తి పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయంలో భారీ వర్షాలు పత్తి రైతులను కొలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. వరుస వానలకు పత్తి మొక్కలపైనే పత్తి తడిసి ముద్దవుతుంది. రంగు మారి, చేనుపైనే మొలకలెత్తే పరిస్థితి ఏర్పడింది. కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయానికి వర్షాలు రైతులకు తీవ్ర నష్టంతో పాటు కన్నీళ్లను మిగులుస్తున్నాయి. పండిన కొద్దిపాటి పంటను తీసుకుందామంటే వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు చెబుతున్నారు. ఎలాగో అలా పత్తిని తీసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే తేమ, నాణ్యత పేరుతో కొర్రీలు పెట్టి క్వింటాలుకు సుమారు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు తమ బాధను వెలిబుచ్చుతున్నారు. ఒక్కో ఎకరానికి సుమారు రూ.50 వేల చొప్పున పెట్టుబడి పెట్టామని కనీసం ప్రస్తుతం అదీ కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు సెంటర్లను ప్రారంభించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 8 నుంచి 12 శాతం తేమ ఉండే విధంగా రైతులు పత్తిని ఆరబెట్టి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 8,110 పొందాలని, దళారులను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో మోసపోవద్దని పరకాల వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాజిరెడ్డి రైతులకు సూచించారు.

# ఆందోళన వద్దు

>> టార్పాలిన్ లను వినియోగించి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యాం చెడి పోకుండా చూస్తున్నారని ఆయన తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించే ఏర్పాట్లు చెయ్యాలని ఆయన కోరారు. అందుకు అవసరమైన రవాణా వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. 30 నుండి 45 రోజుల వరకు ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని కోరారు. అకాల వర్షాలు సంభవిస్తున్న నేపద్యంలో వరి కోతలు నిలిపి వేస్తే రైతులకు ఇబ్బంది ఉండదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకొన్నామని చెప్పారు. ఇప్పటి వరకు 4,428 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశామని గణాంకాలతో వివరించారు. మిగిలిన 3,814 కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. సోమవారం వరకు 22,433 మంది రైతుల నుండి ప్రభుత్వం 1,80,452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని చెప్పారు. అందులో దొడ్డు రకం 73,628 మెట్రిక్ టన్నులు,సన్నాలు 1,06,824 మెట్రిక్ టన్నులు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 431.09 కోట్లు అని ఆయన చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పై నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడా ఆటంకాలు కలుగ కుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖాధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో అవినీతి చోటు చేసుకుంటే ఉపేక్షించేది లేదని అన్నారు.అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు కఠినాత్మకంగా ఉంటాయిధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఈ తరహా ఆరోపణలకు తావు లేకుండా చూడాలని అన్నారు. ఇది రైతుపక్ష పాత ప్రభుప కారణం చేత నైనా రైతులకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని అన్నారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంత్రితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేశామని తెలిపారు. ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో ఇన్చార్జీలు అప్రమత్తంగా ఉన్నారని,వాతావరణ శాఖ సూచనలు గమనిస్తూ ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారనితెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు పాల్గొన్నారు.

# తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్
## సిఫారసు చేసిన జస్టిస్ గవాయ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ సూర్యకాంత్ పేరు ఖరారైంది. ప్రస్తుత చీఫ్ జస్టిస్ భూషణ్ ఆర్.గవాయ్.. తన వారసుడిగా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సోమవారం సిఫారసు చేశారు. దీంతో దేశ 53వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి మార్గం సుగమమైంది.

జస్టిస్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సిజెఐ పేరును సూచించాలని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ కోరిన మీదట జస్టిస్ గవాయ్ ఈ సిఫారసు చేశారు. సుప్రీం కోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్.. నవంబర్ 24న నూతన సిజెఐగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేసేంత వరకు, అంటే సుమారు 14 నెలల పాటు ఈ అత్యున్నత పదవిలో కొనసాగుతారు.

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ నుంచి 1981లో డిగ్రీ, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన ప్రాక్టీసును ప్రారంభించారు. 1985లో చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2000 జులై 7న హర్యానా రాష్ట్రానికి అత్యంత పిన్న వయస్కుడైన అడ్వొకేట్ జనరల్‌గా రికార్డు సృష్టించారు.

2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ గవాయ్ సిఫారసుతో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనుంది.

## వారం - వర్జ్యం

28-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.7.59
పూర్వాషాఢ మ.3.41
వర్జ్యం : రా.12.15-1.59
దు.ఉ.8.23-9.09
2) రా.10.18-11.04
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంతాలలోని ఆత్మీయుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** నిలకడ లేని ఆర్థికవ్యవహారాలు చికాకు పరుస్తాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో పురోభివృద్ధి ఒడిదుడుకులు లేకుండా సానుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** బంధువులతో మాట పట్టింపులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం:**గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. నూతన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** ఇంటి వాతావరణం ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధువుల కలయిక.

**తుల :** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**వృశ్చికం:**నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. వస్త్రాల కొనుగోలు.

**ధనుస్సు:** మీ సన్నిహితుల నుండి సకాలంలో సహాయం అందకపోవచ్చు.

**మకరం:** ఎంతటి కార్యాన్నైనా పట్టుదలతో సాధిస్తారు. శుభవార్తలు వింటారు.

**కుంభం:**చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వ పరంగా ఆహ్వానాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రియల్ ప్లస్ లిక్కర్!

>> నిలిచింది. సరూర్‌నగర్ పరిధిలో 134 షాపులు ఉండగా 7,845 దరఖాస్తులు, మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 114 షాపులకు గాను 6,063 దరఖాస్తులతో మూడోస్థానంలో నిలిచింది. వాటితో పాటు మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 88 షాపులకు గాను 5,168 దరఖాస్తులు, నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 155 షాపులకు గాను 4,906 దరఖాస్తులు, సంగారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 101 షాపులకు గాను 4,432 దరఖాస్తులు, ఖమ్మం పరిధిలోని 122 షాపులకు గాను 4,430 దరఖాస్తులు వచ్చాయి. ఇక, కొత్తగూడెంలోని 88 షాపులకు 3,922 దరఖాస్తులు రావడం విశేషం. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు రాగా (రత్నా గార్డెన్ మావాలలో) డ్రా నిర్వహించారు. కొమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680 దరఖాస్తులు (కలెక్టర్ కాంప్లెక్స్ లో), మంచిర్యాలలో 73 షాపులకు 1,712 (పివిఆర్ గార్డెన్‌లో), నిర్మల్‌లో 47 షాపులకు 3,002 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్ లో), జగిత్యాలలో 71 షాపులకు 1,966 రాగా (విరూపాక్షి గార్డెన్)లో, కరీంనగర్‌లో 94 షాపులకు 2,730 (కలెక్టర్ కాంప్లెక్స్ లో), పెద్దపల్లిలో 77 షాపులకు 1,507 దరఖాస్తులు రాగా (స్వరూప గార్డెన్‌లో), రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1,381 రాగా, (కలెక్టర్ కాంప్లెక్స్ లో), ఖమ్మంలో 122 షాపులకు 4,430 దరఖాస్తులు రాగా (సిక్వేల్ క్లబ్), కొత్తగూడెంలో 88 షాపులకు 3,922 రాగా (కొత్తగూడెం క్లబ్‌లో), జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774 రాగా (ఐడిఓసి కాంప్లెక్స్ లో), మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2,487 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్ లో),నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1,518 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్ లో), వనపర్తిలో 37 షాపులకు 757 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్ లో), మెదక్‌లో 49 షాపులకు 1,920 దరఖాస్తులు రాగా (శ్రీ వెంకటేశ్వర కాంప్లెక్స్ లో), సంగారెడ్డి 101 షాపులకు 4,432 దరఖాస్తులు రాగా (జెఎస్ఆర్ గార్డెన్, పంక్షన్‌హాల్‌లో), సిద్దిపేట్ లో 93 షాపులకు 2,782 దరఖాస్తులు రాగా (సిసి గార్డెన్, కరీంనగర్ రోడ్డు), నల్లగొండలో 155 షాపులకు గాను 4,906 దరఖాస్తులు రాగా (లక్ష్మీ గార్డెన్ హైదరాబాద్ రోడ్డులో), సూర్యాపేట్‌లో 99 షాపులకు గాను 2,771 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్ లో), యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2,776 దరఖాస్తులు రాగా (రాధాకృష్ణ పంక్షన్‌హాల్‌లో), కామారెడ్డిలో 49 షాపులకు 1,502 దరఖాస్తులు రాగా (రేణుకాదేవి, కళ్యాణమండపంలో), నిజామాబాద్‌లో 102 షాపులకు 2,786 దరఖాస్తులు రాగా (భారతి గార్డెన్‌లో), మల్కాజిగిరిలో 88 షాపులకు 5,168 దరఖాస్తులు రాగా (పాలనీ కన్వేషన్‌లో), (మేడ్చల్‌లో 114 షాపులకు 6,063 దరఖాస్తులు రాగా (పాలనీ కన్వేషన్‌లో), సరూర్‌నగర్‌లో134 షాపులకు 7,845 దరఖాస్తులు రాగా (మల్లిక కన్వేన్షన్‌లో), శంషాబాద్‌లో100 షాపులకు 8,536 దరఖాస్తులు రాగా (మల్లిక కన్వేన్షన్‌లో), వికారాబాద్‌లో 59 షాపులకు 1,808 దరఖాస్తులు రాగా (అంబేద్కర్ భవన్‌లో), జనగాంలో 47 షాపులకు 1,697 దరఖాస్తులు రాగా (నందన్ గార్డెన్‌లో), భూపాలపల్లిలో 60 షాపులకు 1,863 దరఖాస్తులు రాగా (ఇల్లెంద్ క్లబ్‌హౌజ్‌లో), మహబూబాబాద్‌లో 59 షాపులకు 1,800 దరఖాస్తులు రాగా (ఏబి పంక్షన్‌హాల్‌లో), వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1,958 దరఖాస్తులు రాగా (నానీ గార్డెన్‌లో), వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3,175 దరఖాస్తులు రాగా (అంబేద్కర్ భవన్, గోకుల్‌నగర్, హన్మకొండలో) ఈ డ్రాను నిర్వహించారు.

# నేటి నుంచి రాష్ట్రాలు, యుటిల్లో 'సర్'
## సిఇసి జ్ఞానేష్ కుమార్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎస్ఐఆర్ నిర్వహించడంపై తీవ్ర దుమారం రేపుతున్న వేళ దేశవ్యాప్తంగా రెండో దశ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 12 రాష్ట్రాల్లో ఈ ఎస్ఐఆర్ రెండో దశను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఓటర్ లిస్ట్ సెకండ్ ఫేజ్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రక్రియ మంగళవారం నుంచే మొదలు కానుందని వివరించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రారంభం అవుతుందని సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెల్లడించారు. దేశంలోని 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఓటర్ల జాబితా సవరణ జరుగుతుందని, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాలతోపాటు అండమాన్ అండ్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి వంటి కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఓటరు ఇంటిని కనీసం 3 సార్లు సందర్శించి కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడానికి ఏవైనా తప్పులను సరిదిద్దుతారని సీఈసీ జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారం6, డిక్లరేషన్ ఫారాలను సేకరించి, కొత్త ఓటర్లు ఫారాలను నింపడానికి, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) లేదా అసిస్టెంట్ ఈఆర్ఓకి అందజేస్తారని తెలిపారు. ఎస్ఐఆర్ రెండో దశ శిక్షణ కార్యక్రమాలు మంగళవారం నుంచి ప్రారంభం అవుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. అన్ని ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు రానున్న రెండు రోజుల్లో రాజకీయ పార్టీలతో సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియపై వారికి వివరించాలని సీఈసీ ఆదేశాలు జారీ చేశారు. ఏ పోలింగ్ స్టేషన్‌లోనూ 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉండరని జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు.ఇక ఈ సర్వేలో చనిపోయిన వారు, బదిలీ చేయబడిన వారి ఓటర్లను తొలగిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం చెప్పింది. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ కార్యక్రమం లక్ష్యమని వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రతీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో సవరణలు తప్పనిసరని పేర్కొంది. రెండోదశలో 51 కోట్లమంది ఓటర్లు భాగం అవుతారని, నవంబరు 4నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించి ముసాయిదా ఓటర్ల జాబితాను డిసెంబరు 9న ప్రకటిస్తామని, తుదిజాబితాను ఫిబ్రవరి ఏడోతేదీ విడుదలచేస్తామని సిఇసి జ్ఞానేష్‌కుమార్ తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఈ అర్ధరాత్రి నుంచే ఓటర్ల జాబితాను సీజ్ చేస్తామని ప్రకటించింది. ఇప్పటివరకు దేశంలో 1951 నుంచి 2004 మధ్య 8 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేశారని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు అనేక సందర్భాల్లో ఓటర్ల జాబితాల నాణ్యత సమస్యను లేవనెత్తాయని తెలిపారు. కాగా బీహార్‌లో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తైన సంగతి తెలిసిందే.



న్యూఢిల్లీలో సోమవారం ప్రధాని మోడీతో భేటీ అయిన రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ

# అమ్మబోతే అడవి..

>> హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో కొనుగోలు కేంద్రం నిర్వహకుల నుంచి మొదలు కొని మిల్లర్ల వరకు ఎవరికి కావలసినంత వారు అధికంగా తూకం వేసుకొని రైతులకు తీరని నష్టాన్ని మిగుల్చుతున్నారు. కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ధాన్యం సేకరణ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు.ఓవైపు తిరోగమన రుతుపవనాలు అత్యంత చురుకుగా కదులుతుంటే మరోవైపు అరెబియా సముద్రంలో మొన్న ఒక తుఫాను, నేడు బంగాళాఖాతంలో మొంథా తుఫాన్‌తో రాకాసి మేఘాలు దడ పుట్టిస్తోంది. ధాన్యంలో తేమ ఉందని అందుకే తూకం వేయడంలేదని సెంటర్ నిర్వహకులు ఇబ్బందులకు రైతులను మనోవేదనకు గురిచేస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం కురిసిన భారీ వర్షంతో అన్నదాతలకు తీవ్రనష్టం వాటిల్లింది. తేమ శాతం 16 వచ్చినాకేంద్రం నిర్వహకులు కాంటా పెట్టకుండా కాలయాపన చేశారని, దీంతో ఒక్కసారిగా కురిసిన వర్షానికి ధాన్యం చాలా వరకు కొట్టుకుపోయిందని రాచర్ల బొప్పాపూర్ కు చెందిన రైతు కిషన్ ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట తదితర మండలాల్లో ఎక్కువ నష్టం వాటిల్లింది. రాచర్ల బొప్పాపూర్లోని మార్కెట్ యార్డు, గోదాంల వద్ద సీసీపై పోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆయా కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలు కూడా తడిసిపోయాయి. సైదాపూర్ మండలంలో పదిహేను రోజుల క్రితం పంట కోసి రైతులు ఆరబెట్టుకొన్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.మండలంలో 27కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవ డంలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కాంటాలోనే పెద్ద ఎత్తున రైతును దగా చేస్తున్నారు. 40 కిలోల సంచికిలో ధాన్యం నింపాల్సి ఉంటుంది, తరుగు పేరుతో కొనుగోలు కేంద్రాలలో కిలోన్నర అదనంగా తూకం వేస్తున్నారు. ఇలా కొనుగోలు కేంద్రంలోనే క్వింటాలు ధాన్యానికి 3 నుంచి 4 కిలోల వరకు నష్టపోతున్నామని కర్షకులు వాపోతున్నారు. మళ్లీ రైస్ మిల్లుకు వెళ్లిన తర్వాత మిల్లర్లు కూడా క్వింటాల్‌కు కిలో చొప్పున కోత విధిస్తున్నారు.మరోవైపు హమాలీ ఛార్జీల పేరుతో సంచికి రూ.15 నుంచి రూ.17 వరకు.. అంటే క్వింటాలుకు రూ.30 నుంచి రూ.34 వరకు ఖర్చు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రైతులకు కొన్నేళ్ల నుంచి హమాలీ ఛార్జీలు రావడం లేదు. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తీసుకున్న 12 లారీల ధాన్యాన్ని ఆయా రైస్ మిల్లులకు పంపించారు. కేంద్రాల్లో 40 కిలోల సంచికి 41.200 చొప్పున కాంటా చేశారు. రైస్ మిల్లరు మళ్ళీ సంచికి అదనంగా మరో 400 గ్రాములు చొప్పున ఇస్తేనే లారీలను అన్‌లోడ్ చేసుకుంటామని కిరికిరి పెట్టారు. అందుకు రైతులు ఒప్పుకోలేదు. ఎట్టకేలకు అధికారులు చర్చలు జరిపి రైతులనే సముదాయించడంతో లారీల్లోని ధాన్యాన్ని మిల్లర్లు దించుకున్నారు. రైతునుంచి ఎంత ఎక్కువ ధాన్యం అక్రమంగా తీసుకోవాలో అంత మేరకు రాజీ పడకుండా క్వింటాలుకు దాదాపు మూడు కిలోలకు పైగా తరుగు తీసి ధాన్యం తీసుకుని తమ పంతం నెగ్గించుకున్నారు. ధాన్యం దింపుకొనే అంశంలో రాష్ట్రంలో మిల్లర్ల పేచీలు ఇలాగే ఉన్నాయి. మిల్లర్లు తరుగు పేరిట ఎక్కువ కోత పెడుతున్నారు. దీంతో ఎక్కువగా నష్టపోతున్నాం. వర్షాల కారణంగా దిగుబడి సైతం గణనీయంగా తగ్గింది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా 690 కేంద్రాలకు గాను 279 కేంద్రాల్లో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికారులు తీసుకున్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఖరీఫ్‌లో 80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి సరికొత్త రికార్డు సృష్టిస్తామని, అంతే కాదు ధాన్యం సేకరణ చేసిన 48 నుంచి 72గంటల్లోనే చెల్లింపులు చేస్తామని గొప్పలు చెప్పుకొన్నా క్షేత్రస్థాయిలో అలాంటి సూచనలు నామమాత్రంగా లేవు. ధాన్యం కొనుగోలుకు 23వేల కోట్లు వెచ్చిస్తామని సన్నాలకు బోనస్ ఇస్తామని తెలిపినా, ట్రక్‌షీట్లు జారీ జాప్యం చేస్తే చాలు ఇక 72గంటల చెల్లింపు హుష్‌కాకీ తూచ్ అన్నట్లు అవుతుందని వాటి జారీ జాప్యం చేస్తున్నారు. సూర్యపేట, నిజామాబాద్ జిల్లాలో ట్రక్ షీట్ల జారీలో జాప్యం జరగడంతో గత వారం రోజుల నుంచి అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. నిజామాబాద్ సూర్యపేట తదిర జిల్లాలో వారం రోజులుగా ట్రక్ షీట్లు లేక ధాన్యం విక్రయించి పదిహేను రోజులైనా రైతుల ఖాతాలోకి డబ్బులు రావడం లేదని రైతులు ఆవేదన చెంతున్నారు.

# కానిస్టేబుల్ ఆత్మహత్య

>> అతను పలుచోట్ల పనిచేస్తున్నాడు. జీవన్ రెడ్డికి భార్య ఇద్దరు పిల్లలు వున్నారు. కొంత కాలంగా భార్యతో అతనికి గొడవలు వున్నాయి. ఈ కారణంగా సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో జీవన్ రెడ్డి అడ్లూరు శివార్లలో ఖాళీ ప్రదేశంలో తన ఒ ంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఈ ఘటనలో అతను తీవ్రంగా గాయపడి కింద పడిపోయాడు. దీనిని గమనించిన కొందరు వెం టనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడ్డ జీవన్ రెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించ గా అక్కడ చనిపోయాడు. దీని తరువాత మృతుడి భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. జీవన్ రెడ్డి ఆత్మ హత్య ఘటనపై జిల్లా పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై దేవన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేప ట్టారు.

# జూబ్లీలో కాంగ్రెస్ కోడ్ జంప్!

>> ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసింది. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూసఫ్ గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సినిమా వర్కర్ల కు సన్మానం పేరిట నిర్వహిస్తున్న సభకు అనుమతిని రద్దు చేయాలని సీఈవో కిచ్చిన పిటిషన్‌లో కోరారు. ఈ సభకు కొనసాగిస్తే సీఎం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది .మధుసూదనాచారితో పాటు సీఈఓను కలిసిన వారిలో కార్పొరేషన్ మాజీ ఛైర్మన్లు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి,పల్లె రవికుమార్ గౌడ్,బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె .కిషోర్ గౌడ్ ఉన్నారు

# పెరిగిన ఎరువుల ధరలు!

>> సరుకుల ధరలు పెరగడంతోనే ఎరువులపై పడ్డ భారం రైతులు మోయాల్సి వస్తుంది. ప్రస్తుత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 63.55 లక్షల ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా, 80 లక్షల ఎకరాలకు పైగా సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. గత ఏడాది రబీ సీజనులో రాష్ట్రంలో 67.70 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి దాదాపు 19.60 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయని అంచనా. ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా, 1.6 లక్షల డిఎపి, 7 వేల టన్నుల ఎంఒపి, కాంప్లెక్స్ 7 వేల టన్నులు, ఎంఎస్‌పి 6 వేల టన్నులు చొప్పున వినియోగం అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన ఎరువుల ధరలు రైతులపై భారీ అదనపు భారాన్ని మోపుతాయని అధికారులు చెబుతున్నారు.

# 'మొంథా'తో విమానాలు రద్దు

**గన్నవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** తీవ్రతుఫాన్ మెంతా ప్రభావానికి పలు విమానసర్వీసులు రద్దుచేస్తున్నట్లు విజయవాడ విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మంగళవారం భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయన్న అంచనాల నేపథ్యంలో మంగళవారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగించే 8 ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానసర్వీసులు రద్దయ్యాయి. విశాఖపట్నం-గన్నవరం మధ్య తిరిగే ఐఎక్స్ 2819, గన్నవరం-హైదరాబాద్ ఐఎక్స్ 2862, ఐఎక్స్ 2875 బెంగుళూరు-గన్నవరం, ఐఎక్స్ 2876 గన్నవరం-బెంగుళూరు, ఐఎక్స్ 976 షార్జా-గన్నవరం , ఐఎక్స్ 975 గన్నవరం-షార్జా, ఐఎక్స్ 2743 హైదరాబాద్-గన్నవరం, ఐఎక్స్ 2743 గన్నవరం-విశాఖపట్నం విమానసర్వీసులను రద్దు చేసారు. విశాఖపట్నం నుండి వెళ్ళే ఎయిరిండియా, ఇండిగో విమానసర్వీసులను రద్దు చేసినట్లు సమాచారం.

# 97 రైలు సర్వీసులు రద్దు
## విజయవాడ డిఆర్ఎం మోహిత్ సోనాకియా
### తుఫాన్ ఎఫెక్ట్‌తో అప్రమత్తమైన రైల్వేశాఖ

**విజయవాడ.అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మొంథా తుపాను కమ్ముకొస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఉండనున్న ప్రాంతాల్లో రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ పర్యటించారు. ప్రభావిత ప్రాంతాల్లో హై ఎలర్ట్ ప్రకటించారు. అనంతరం విజయవాడలో డివిజన్ అధికారులతో ఆయన సమావేశమై పలు సూచనలు చేశారు. తీసుకున్న చర్యలను జీఎంకు విజయవాడ డీఆర్ఎం మోహిత్ సోనాకియా వివరించారు.

**రైళ్ల రాకపోకల విషయంలో ముందస్తు చర్యలు:** తుపాను దృష్ట్యా ప్రయాణికుల భద్రత, రైళ్ల రాకపోకల విషయంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని జీఎం సంజయ్‌కుమార్ తెలిపారు. ఆపరేషన్, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, మెడికల్ విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లోని రైల్వేస్టేషన్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని వివరించారు. నిరంతరం అధికారులు అందుబాటులో ఉంటూ ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలని జీఎం పేర్కొన్నారు. రైలు వంతెనల స్థితి, నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన అన్నారు.

## నేటి నుంచి 30 వరకు పిజి లా సెట్ ఫైనల్‌ఫేజ్ కౌన్సెలింగ్

### 5న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీ లాసెట్-2025 సెకండ్, ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి(మంగళవారం)నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ కమ్ న వెరిఫికేషన్‌కు అవ కాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న అర్హులైన వారి లిస్టును ప్రకటించనున్నారు.

ఈ నెల 31 నుంచి నవం బరు 2 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిం చారు. నవంబరు 2న వెబ్‌ఆప్షన్లకి ఎడిట్ సౌక ర్యం కల్పించారు. నవంబరు 5న సీట్ల కేటా యింపు చేయనున్నారు. సీటు పొందినవారు ట్యూషన్ ఫీజు చెల్లించి నవంబరు 6, 7 తేదీల్లో ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

## ఎమర్జెన్సీ డోర్లు, అగ్నిమాపక పరికరాలు ఉండాలి

### ఆర్టీసీ ఎసి, నాన్‌ఎసి బస్సులను తనిఖీ చేసిన ఎండి నాగిరెడ్డి

### ప్రయాణ సమయాల్లో జాగ్రత్తలపై డ్రైవర్లకు సూచనలు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** కర్నూలు సమీపంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదం జరిగిన నేపథ్యంలో, టిజిఎస్‌ఆర్‌టిసి ప్రయాణికులకు అందిస్తున్న సుర క్షి త రవాణా సేవలను సంస్థ విసి అండ్ ఎండి వై. నాగిరెడ్డి సోమవారం పరిశీలించారు. మియా పూర్-1 డిపోను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. మియాపూర్-1 డిపోలోని లహరి స్లీపర్, లహరి ఎసి స్లీపర్ కం సీటర్, రాజధాని, సూపర్ లగ్జరీ బస్సు లను తనిఖీ చేసి, అందులో అమర్చబడిన ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఫైర్ డిటెక్షన్ అలారం, ఫైర్ సప్రెషన్ సిస్ట మ్‌ల పనితీరును పరిశీలించారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులను సురక్షి తంగా బయటకు తీసుకొచ్చేందుకు అనుసరించాల్సి న స్టాండర్డ్ ప్రొటోకాల్ పద్ధతులను సిబ్బంది, అధికారులతో సమీక్షి ంచారు. ప్రయాణ సమయంలో తీసుకోవల్సి న జాగ్రత్తలపై డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. బస్సు లన్నింటిలో ఎమర్జెన్సీ డోర్లు,



అద్దాలను పగలగొట్టేందుకు అవసరమైన సంఖ్యలో బ్రేకర్లు, అగ్నిమాపక పరికరాలు తదితర ఏర్పాట్లు అన్నివేళల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎండి అధికా రులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. బస్సు లు బయలుదేరే ముందు ప్రయాణికులకు వెల్కమ్ మెసేజ్‌తో పాటు సేఫ్టీకి సంబంధించిన వివరాలు తెలియజేయాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిం చినట్లయితే ముందుగా ప్రయాణికులను కాపాడే ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రయా ణికులకు నిరంతరం సురక్షి తమైన రవాణా సేవలను అందించేందుకు సిబ్బంది ఎల్లవేళలా కృషి చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రయాణికులకు టిజిఎస్ ఆ ర్ టి సి సురక్షి త ప్రయాణాన్ని అంది స్తోందని, సేఫ్ జర్నీతోనే ఎంతోమంది లైఫ్‌లు ఆధారపడి ఉంటాయన్న విషయాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ మరవకూడదని ఎండి నాగిరెడ్డి అధికారులు, డ్రైవర్లకు సూచించారు.

## కక్షతో భర్తను హత్య చేసిన మహిళా స్వీపర్

### వివాహేతర సంబంధంపై అనుమానంతో వేధిస్తున్న భర్తను అడ్డు తొలగించుకున్న వైనం

### ప్రమాదవశాత్తూ మృతి చెందాడని నమ్మించే యత్నం

### ఎట్టకేలకు మిస్టరీ ఛేదించి నిందితురాలిని కటకటాల వెనక్కి పంపిన మీర్‌పేట్ పోలీసులు



నిందితురాలు ఆలంపల్లి సంధ్య

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** తాను పనిచేస్తున్న చోట వివాహేతర సంబంధం ఉన్నట్లు అనుమానించి కోపంతో ప్రతిరోజూ తనను తీవ్రపదజాలంతో దూషిస్తూ చేయి చేసుకొని వేధిస్తున్న భర్తపై కక్ష పెట్టుకొని హత్య చేసి ప్రమాదశాత్తు మృతి చెందాడని నమ్మించే ప్రయత్నం చేసిన ఓ మహిళా స్వీపర్‌ను పోలీసులు కట కటాల వెనక్కి పంపారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టిం చిన ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్ తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. జిల్లెలగూడ ప్రగతినగర్ కాలనీలో నివసిస్తున్న ఆటో డ్రైవర్ ఆలంపల్లి విజయ్ కుమార్ (42), మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో స్వీపర్‌గా విధులు నిర్వహించే ఆలంపల్లి సంధ్య (34)లు భార్యాభర్తలు. అయితే ఈ నెల 19న అర్ధరాత్రి దాటిన తర్వాత 20వ తేదీన తెల్లవారు జామున కంటే ముందు సంధ్య అచేతనస్థితిలో ఉన్న తన భర్త విజయ్‌కుమార్‌ను పిసల్‌బండ చౌరస్తాలోని డిఆర్‌డిఓ ఆసుపత్రిలోకి తీసుకొచ్చింది. ఇంట్లో బాత్రూం వద్ద కింద పడి స్పృహ లేకుండా ఉన్నాడని చెప్పడంతో అక్కడి డాక్టర్లు పరీక్షించి అప్పటికే అతను మృతి చెందినట్లు వెల్లడిం చారు. దీంతో మృతదేహాన్ని ఇంటికి తీసుకురాగా అనుమానం వచ్చిన విజయ్‌కుమార్ తల్లి, సోదరుడు మీర్‌పేట్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో అనుమానాస్పద మృతి కింద కేసును నమోదు చేసిన పోలీసులు శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే శవపరీక్ష రిపోర్టులో విజయ్ కుమార్ గొంతు, మెడకు గాయాలున్నాయనీ ఊపి రాడక మృతి చెందాడని వెల్లడైంది. దీంతో పోలీసులు హత్య జరిగి నట్లుగా భావించి మృతుడి భార్య సంధ్యను అదుపులోకి తీసుకొని విచారించారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనే సానిటేషన్ విభాగంలో పని చేసే జీవన్‌తో వివాహేతర సంబంధం ఉన్నట్లు అనుమానించిన తన భర్త ప్రతి రోజు తనను అసభ్య పద జాలంతో దూషించి కొడుతూ వేధిస్తుండే వాడని తెలిపింది. 19న మద్యం సేవించి వచ్చి చేయి చేసు కోగా మొదట చున్నీతో ఆ తర్వాత తాడుతో మెడ, గొంతుకు బిగించి అంతమొందిం చినట్లు వెల్లడిం చింది. హత్య కేసును నమోదు చేసి సోమవారం నింది తురాలు సంధ్యను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No.726 of 2025**

**BETWEEN:**
**M/s. YES Bank Ltd.** ...Applicant
And
**M/s. Raghupati Enterprises & Anr** ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1) M/s. Raghupati Enterprises Rep. By its Prop. Mr. Giriraj Bung,** R/o. Ground Floor, Shop No. 22, 5-9-258 & 259, Santokh Towers, Beside Agarwal Chambers Kingkoti, Abids, Hyderabad - 500001.
**2) Mr. Giriraj Bung S/o Shyam Sunder Bang,** Aged about 34 years,. Occ : Prop. of M/s. Raghupati Enterprises, R/o. H.No. 14-1-474, Opp: SBI Bank Lane Darussalam Branch, Aghapura Panmandi Nampally, Hyderabad - 500001.
**Also at : Mr.Giriraj Bung,** R/o. Ground Floor, Shop No.22, 5-9-258 & 259, Santokh Towers, Beside Agarwal Chambers, Kingkoti, Abids, Hydeabad-500 001. ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 726/2025** filed by the applicant for recovery of money of **Rs.21,46,368.01/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **26/11/2025.** In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **26/11/2025 at 10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **23rd of October, 2025.**

**(By order of the Court)**
**Signature of the Officer**
**Authorised to issue Summons**

## ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట హైదరాబాద్‌వాసికి రూ.10 లక్షల టోకరా

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఆగడం లేదు. ఎప్పటికప్పుడు కొత్త తరహాలో అమాయకులను మోసాలు చేస్తూనే వున్నారు. నగరంలోని లంగర్ హౌజ్‌కు చెందిన 42 యేళ్ల వ్యక్తికి ఫేస్‌బుక్‌లో ఓ మహిళ పేరిట ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. దీనికి లైక్ కొట్టడంతో బాధితుడితో సదరు మహిళ కొన్ని రోజులుగా చాటింగ్ చేయసాగింది. వాస్తవానికి సదరు మహిళ ఓ సైబర్ నేరగాడు. మహిళ పేరుతో బాధితుడిని చాటింగ్‌లో దించాడు. తాను వైజాగ్‌కు చెందిన యువతినని, ఆన్‌లైన్ ట్రేడింగ్ చేస్తే దండిగా లాభాలు వస్తాయని నమ్మించింది. నెల రోజులుగా మొదట రూ. 50 వేలు ఆ తరువాత పలుసార్లు రూ. 50 వేలు ఇలా మొత్తం మీద పది లక్షల రూపాయల వరకు కాజేశారు.

ఇందులో లాభాలు ఉంటాయని నమ్మించిన సైబర్ నేరగాడు తన సహచర నేరగాళ్లతో కలిసి మరింత నగదు కోసం బాధితుడిని ఒత్తిడి చేయడంతో తాను మోసపోయినట్లు గ్రహించి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సైబర్‌క్రైం పోలీసులు విచారణ చేబట్టారు.

## ఛాత్ పూజ సబ్సిడీ పేరిట సోషల్ మీడియా పోస్ట్‌లను నమ్మొద్దు

### అదంతా సైబర్ నేరగాళ్ల పన్నాగమంటున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** భారత పోస్టల్ శాఖ ఛాత్ పూజ కోసం సబ్సిడీతో పాటు లక్కీ డ్రా రివార్డ్ నిర్వహిస్తోందని సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతున్న పోస్ట్‌లపై అందరు అప్రమత్తంగా వుండాలని, ఈ తరహా పోస్టులను ఎవరూ నమ్మవద్దని సైబర్ క్రైం పోలీసులు కోరారు. భా రత తపాల శాఖ పేరిట ఎలాంటి ప్రకటన జారీ కాలేదని, ఇదంతా అబద్ధమని, సైబర్ నేరగాళ్ల పన్నాగమని, ఎవరైనా నమ్మి లింకులపై క్లిక్ చేస్తే బ్యాంకుల ఖాతాలు ఖాళీ అవుతాయని సైబర్ క్రైం పోలీసులు హెచ్చరించసాగారు. మరోవైపు ఇదంతా అభూత కల్పన అని ప్రెస్ ఇన్‌ఫర్‌మే షన్ బ్యూరో (పిఐబి) కూడా వెల్లడించింది. కార్తిక మాసం సందర్భంగా దేశ వ్యాప్తంగా చట్ పూజ కార్యక్రమాలు మొదలవడం తెలిసిందే. ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు కొత్త తరహా నేరాలకు శ్రీకారం చుట్టారు. చట్ పూజ నిమిత్తం భారత తపాల శాఖ సబ్సిడీలు ఇస్తోందని, ఇందుకోసం లక్కీ డ్రా చేబట్టిందని కొందరు సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో ప్రకటనలు ఇవ్వడంతో పాటు పోస్టింగులు పెట్టారు. పోస్టాఫీస్‌లలో దీనికి సంబంధించిన అన్ని వివరాలు వున్నాయని ఆ పోస్టుల్లో వుంది. తాము పంపే పోస్టులను ఇష్టపడే వారు లింకులపై క్లిక్ చేయాలని, ఇలా చేస్తే ఆకర్షణీయ మైన బహుమతులతో పాటు, సబ్సిడీలు ఇస్తామని చెబుతున్నారు. నాలుగైదు రోజులుగా వాట్సాప్, ఈ మెయిల్, ఎస్ఎం ఎస్ ద్వారా ఈ తరహా అనుమానాస్పద లింకులు వస్తుండడంతో సైబర్ క్రైం పోలీసులు సోమవారం నాడు అప్రమత్తమయ్యారు. దీనిపై వారు మొదట తపాల శాఖ అధికారులతో మాట్లాడి ఇదంతా అబద్ధమని నిర్ధారించుకున్న తరువాత దీనిపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రకటన జారీ చేశారు. చట్ పూజపై తపాల శాఖ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదని, ఎవరి కీ సబ్సిడీలు కూడా ఇవ్వడం లేదని సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న ఈ పోస్టులన్నీ సైబర్ నేరగాళ్ల కుట్రగా వారు తె లిపారు. వీటిని ఎవరైనా నమ్మి లింకులను క్లిక్ చేస్తే అంతే సంగతులని వారు హెచ్చరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యక్రమాలను అ ధికారికంగా మీడియాకు విడుదల చేసే పిఐబి కూడా దీనిపై స్పందించింది. ఇదంతా అబద్ధమని, చట్ పూజకు సంబంధించి తపాల శాఖ ఎలాంటి కార్యక్రమాలు చేబట్టడం లేదని పిఐబి తెలిపింది.

## పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల కోసం 30న విద్యాసంస్థల రాష్ట్ర బంద్

### బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న విద్యా సంస్థల రాష్ట్ర బంద్‌ను నిర్వహిస్తున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులు సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, సహాయకార్యదర్శి మమత, ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిల్లో భాగంగా తాము హామీ ఇచ్చిన ప్రకారం కనీసం రూ. 1200 కోట్లైనా విడుదల చేయాలని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు విమర్శించారు. తక్షణమే పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసి, మెడికల్, ఇతర ప్రొఫెషనల్ విద్యాసంస్థలు, యూనివర్శిటీల బంద్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే రూ. 1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వారు ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోకుండా హామీ తప్పిందన్నారు. నవంబర్ మొదటి వారంలో బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. రీయింబర్స్ మెంట్ బకాయిలు సమస్యపరిష్కారం కోసం ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యసంస్థలు, ప్రొఫెషనల్ విద్యాసంస్థలు, యూనివటీల బంద్ నిర్వహిస్తున్నామని బంద్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాలు సహాకరించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కోరారు.

## నలుగురు నాన్‌కేడర్ ఎస్‌పిలకు ఐపిఎస్ హోదా

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నలుగురు నాన్ కేడర్ ఎస్‌పి స్థాయి అధికారులకు ఐపిఎస్ హోదా లభించింది. ఈ మేరకు కేం ద్ర హోం శాఖ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 2007 గ్రూప్ వన్ బ్యాచ్ అధికారి సమయ్ జాన్ రావు (సిఐడిలో వున్నారు), రాచకొండలో మ హేశ్వరం డిసిపిగా వున్న 2010 బ్యాచ్ అధికారి సునీతా రెడ్డి, ఇదే బ్యాచ్‌కు చెందిన ఎస్. శ్రీనివాస్ (హైదరాబాద్ పోలీసు విభాగంలో వున్నారు), ఇదే బ్యాచ్ అధికారి సిఐడిలో వున్న గుణశేఖర్‌లకు ఐపిఎస్ హోదా లభించింది.

## మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.20 లక్షలు

### ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 27:** ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుకు అనుమతినిచ్చింది. ఐఏఎస్,ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్ బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

## కులాల పేరుతో ద్వేషిస్తున్న వారిపై చర్యలకు ఇబిసి సంక్షేమ సంఘం జెసి డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** కులాల పేరుతో ద్వేషిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈబిసి సంక్షేమ సంఘం జేఏసి డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసి ఛైర్మన్ వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి సోమవారం నాడు డిజిపి శివధర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. తమ ఆ త్మ గౌరవాన్ని దెబ్బతీస్తూ విద్వేషాలను రెచ్చగొట్టే ఘర్షణలు చెలరేగేలా కొందరు వ్యవహా రిస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొ న్నారు. బిసి రి జర్వేషన్లపై కోర్టు తీర్పు తరువాత కొంద రు కావాలని తమ కులాలను విమర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి రూ. 25 లక్షలతో పరార్



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి కోటిరెడ్డి

### పూజల పేరిట మోసగిస్తున్న ముఠా అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డిసిపి కోటిరెడ్డి

**హైదరాబాద్ (దుండిగల్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** బారీష్ పూజలు చేసి మీ డబ్బులను రెట్టింపు చేస్తామంటూ మాయమాటలు చెప్పి ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి డబ్బులతో పరారీ అవుతున్న ఓ ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరా లను మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి వెల్లడించారు. గండి మైసమ్మ చౌరస్తా మహవీర్ కాంప్లెక్స్‌లో నివాసం ఉండే బస్వ రాజ్‌ను ఆశ్రయించిన ఓ ముఠా బారీష్ పూజ గురించి వివరించారు. పూజ చేయడం వలన మీ డబ్బు లు అక్కడికక్కడే నాలుగింతలు అవుతాయంటూ ప్రలోభ పెట్టి తమ మాయలో పడేశారు. వారి మాటలను నమ్మిన బస్వరాజ్ పూజకు సరే అన్నారు. ఈక్రమంలో ఈనెల 18న 3:30గంటలకు ఆయన నివాసంలో పూజ మొదలవగానే పూజలో రూ,25లక్షల రూపాయలు పెట్టారు. పూజ అనంతరం మత్తుమందు కలిపిన ప్రసాదం ఇవ్వగా తీసుకున్న బస్వరాజ్ కుటుంబసభ్యులు స్పృహకోల్పోడంతో అక్కడ ఉన్న రూ,25లక్షలు తీసుకొని నిందితులు అక్కడి నుండి పరారైయ్యారు. మెలుకు వచ్చిన బాధితులు తాము మోసపాయామని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.


కేసు నమోదు చేసుకున్న చాలేజింగ్‌గా తీసుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. ఈక్రమంలో 26 గండిమైసమ్మ చౌరస్తాలో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులలో నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ ఇఫ్రాన్(44), కామారెడ్డికి చెందిన గుగులోత్ రవీందర్(40), కుత్బుల్లాపూర్‌కు చెందిన కవిరా సాయిబాబా(41) ఖైరతాబాద్‌కు చెందిన ఠాకూర్ మనోహర్‌సింగ్(39)లు ఉన్నారు. వారి వద్ద నుండి రూ,8లక్షల 50వేల నగదు, ఒక ఎయిర్‌గన్, ఒక కత్తిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు ఖయ్యూమ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎసిపి శంకర్‌రెడ్డి, సిసిఎస్ ఎసిపి నాగేశ్వర్ రావు, దుండిగల్ సిఐ సతీష్, సిసిఎస్ సిఐ కిరణ్, సిబ్బందిని డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.

**మాయగాళ్లతో జాగ్రత్త..**

అపరిచితులు, మాయగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిపి సూచించారు. అత్యాశకు పోయి మాయగాళ్ల మాటలకు లోనై మోసపోవద్దన్నారు. మీ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానస్పదంగా సంచరిం చినట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## అఖిల భారత ఆదాయ పన్ను ఆడిట్ సమావేశం చింతన్ శిబిర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** దేశవ్యాప్తంగా ఉన్న ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారు లందరినీ ఒకచోట చేర్చుతూ అఖిల భారత ఆదాయపు పన్ను ఆడిట్ సమావేశం చింతన్ శివిర్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) ఛైర్మన్ అధ్యక్షత వహించగా, సీబీడీటీ మెంబర్ (ఆడిట్, జ్యుడీషియల్) సహఅధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఎం. అనిల్ కుమార్, ఆదాయపు పన్ను శాఖ డైరెక్టర్ జనరల్ (దర్యాప్తు) ఆనంద్ బైవార్, ఆదాయపు పన్ను శాఖ చీఫ్ కమిషనర్ సురేష్ బత్తిని హాజర య్యారు. వారి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అధికార పరిధికి సంబంధించిన చీఫ్ కమిషనర్లు, ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్లు (ఆడిట్) సహా అన్ని ప్రాంతాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ (ఆడిట్) (సీఏజీ) మోనికా వర్మ, హైదరాబాద్ డీజీఏ (సెంట్రల్) హేమ మునివెంకటప్పలూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆదాయపు పన్ను శాఖ ఆడిట్ ప్రణాళికను బలోపేతం చేయడం గురించిన ఆత్మ పరిశీలన, చర్చలు, ఆవిష్కరణలకు 'చింతన్ శివిర్' ఒక జాతీయ వేదికగా నిలిచింది. 'పారదర్శకత, సామర్థ్యం, జవాబుదారీతనం కోసం ఆడిట్‌ను బలోపేతం చేయడం – నూతన విధానా లను అర్థం చేసుకోవడం, అమలు చేయడం' అన్న అంశంపై చర్చలు జరిగాయి. ఆడిట్ నాణ్యతను మెరుగుపరచడం... డేటా విశ్లేషణలను పెంచడం... రెవెన్యూ ఆడిట్, అంతర్గత ఆడిట్, ఫీల్డ్ ఫార్మేషన్స్ మధ్య సమన్వయాన్ని పెంపొందించడంపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి.కీలక ఆడిట్




ఇతివృత్తాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. ఆడిట్ ప్రక్రియల నాణ్యత, కచ్చితత్వం, ఔచిత్యాన్ని పెంపొందించడం కోసం ఉత్తమ పద్ధతులు, వినూత్న ఆలోచనలను పంచుకోవడాన్ని ఈ సమావేశాలు సులభతరం చేశాయి.సీబీడీటీ ఛైర్మన్ మాట్లాడుతూ పన్నులకు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియల నిర్వహణలో పారదర్శకత, సామర్థ్యం, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఆడిట్ ఒక ముఖ్యమైన సాధనం అని వ్యాఖ్యానించారు. నాణ్యతను మెరుగుపరచడం, ఆడిట్ ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయడం, ఆడిట్ ఫలితాలపై క్రమబద్ధంగా ఫాలోఅప్ చేయడంపై ప్రధానంగా దృష్టి సారిస్తూ 2025 నవంబర్ 10 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు అన్ని ప్రాంతాల్లో "స్పెషల్ ఆడిట్ డ్రైవ్" నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రిస్క్ ఆధారిత, డేటా ఆధారిత ఆడిట్ పద్ధతులను అవలంబించడం... నాణ్యత హామీని, అంతర్గత నియం త్రణలను మెరుగు పరచడం... వివిధ ఆడిట్ సంస్థల మధ్య సంస్థాగత సమన్వయాన్ని బలోపేతం చేయడంపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి. ఆడిట్ నాణ్యతను బలోపేతం చేయడానికి, సాంకేతికతను ఉపయోగించుకోవడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందిం చడంతో ఈ సమావేశం ముగిసింది.

**తెలంగాణ ప్రభుత్వము**
**రెవెన్యూ (భూసేకరణ) శాఖ**
**ఫారం - C**
**ప్రకటన**
(చట్టంలోని సెక్షన్ - 11 క్రింద 10 A మినహాయింపు ఇవ్వబడినది)
(రూల్ 6/12 చూడుము)

గెజిట్ నెం. GHMC-42 — తేది: 15.10.2025
నెం. B/615/2025 — తేది: 15.10.2025

తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టర్ (భూ. సే.) & కమిషనర్, GHMC వారికి, హైదరాబాద్ జిల్లా, షేక్‌పేట్ మండలం, షేక్‌పేట్ గ్రామంలో మొత్తం **938.02 చదరపు గజాల** భూమి ప్రజా ప్రయోజనం కోసం, అంటే NFCL జంక్షన్ వద్ద 1వ లెవల్ వన్ వే ఫ్లైఓవర్ నిర్మాణం కింద ప్రభావితమైన భూమిని సేకరించదానికి అవసరమని భావించడమైనది.

అందువల్ల, హైదరాబాద్ జిల్లా, షేక్‌పేట్ మండలం, షేక్‌పేట్ గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం, **938.02 చ॥ గ॥** (ఎక్కువ లేదా తక్కువ) ప్రామాణిక కొలత గల భూమిని యొక్క వివరాలు క్రింది విధంగా ఉన్నవి, ఈ భూమి సేకరణ కొరకు ప్రతిపాదించబడిందని తెలియజేయబడింది.

| [illegible] | ప్రాంగణం నెం. | [illegible] | [illegible] | విస్తీర్ణం చ.గ. లలో | ఆసక్తి గల వ్యక్తి పేరు | సరిహద్దులు | | | | చెట్లు | | కట్టడాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 8-2-248/A/5/1.2.7 | - | - | 9.6 | లక్ష్మీ రెంటల్స్ | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |
| 2 | 6-3-348 | - | - | 197.75 | గిరిజా ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు | | | | | - | - | - | - |
| 3 | 6-3-344/1 | - | - | 45.55 | ఎ మురళీ కృష్ణా రెడ్డి | | | | | | | | |
| 4 | 6-3-344 | - | - | 56 | TGSPDCL | | | | | | | | |
| 5 | 8-2-351 | - | - | 19.2 | GSR ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు | | | | | | | | |
| 6 | 8-2-470/13 | - | - | 62.2 | మహేశ్వరి మెగా వెంచర్స్ లిమిటెడ్ | | | | | | | | |
| 7 | ప్లాట్ నెం.3/1/1/B, సర్వే నెం. 116/3/AA | - | - | 173.42 | ఎస్‌కె క్రైన్ & ఇతరులు | | | | | | | | |
| 8 | - | - | - | 374.30 | నెంగల్ రావు పార్క్, తెలంగాణ ప్రభుత్వం | | | | | | | | |
| | మొత్తం | | | 938.02 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసము మరియు పునరుపాధిలో న్యాయబద్ధమైన నష్టపరిహారం మరియు పారదర్శకతకు హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2013 (కేంద్ర చట్టం నెం. 30/2013) సెక్షన్-11(1) యొక్క సవరించబడిన భూసేకరణ, పునరావాసము మరియు పునరుపాధిలో న్యాయ బద్ధమైన నష్టపరిహారం మరియు పారదర్శకతకు హక్కు చట్టం 2016 (చట్టం నెం. 21 ఆఫ్ 2017) ఏర్పాట్ల క్రింద సంబంధితులు అందరికీ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూ. సే.) & కమిషనర్, GHMC, హైదరాబాద్ వారి కార్యాలయంలో ఉంచబడిన భూమి యొక్క ప్లాన్‌ను ఏదేని పని రోజున కార్యాలయ పని వేళల్లో తనిఖీ చేసుకొనగలరు. తెలంగాణ ప్రభుత్వం / స్పెషల్ కలెక్టర్-సహిత-సముచిత ప్రభుత్వం అధీకృత అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, కమిషనర్, GHMC, హైదరాబాద్ వారిని మరియు వారి సర్వే సిబ్బందిని సర్వే భూమి నందు ప్రవేశించుటకు మరియు భూమిని సర్వే చేయుటకు, ఏదేని భూమి యొక్క లెవల్స్ తీసుకొనుటకు, సబ్-సాయిల్‌ను తవ్వుటకు లేదా బోరు వేయుటకు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ - 12 నందు ఏర్పాటు చేయబడిన మరియు నిర్దిష్ట పరిచిన విధంగా తమ పని కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యల్ని చేపట్టు నిమిత్తం వారిని అధీకృతుల్ని చేయుటకు సమ్మతించినారు.

చట్టం యొక్క సెక్షన్-11(4) క్రింద స్పెషల్ కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏ వ్యక్తి అయినా సదరు భూమికి సంబంధించి ఏ విధమైన లావాదేవీ నిర్వహించుట కానీ, ఏదేని లావాదేవీ కొరకు ప్రేరేపించుట కానీ అనగా విక్రయం / కొనుగోలు, వగైరా లేదా సదరు భూమిపై ఏదేని తాకట్టు రుణభారాలు కల్పించుట కానీ చేయరాదు.

ఒకవేళ సేకరణకు సంబంధించి ఏదేని అభ్యంతరములు ఉన్న యెడల మరియు సంప్రదింపు ద్వారా నష్ట పరిహారం సెటిల్‌మెంట్ కొరకు ఆసక్తి గల / బాధిత వ్యక్తులు అందరి నుండి ఏదేని క్లెయిములు ఉన్నచో చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై) రోజుల్లోగా స్పెషల్ కలెక్టర్ / అధీకృత అధికారి సమక్షమున ఫైల్ చేయవలెను.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ. సే.), జి.హెచ్.ఎం.సి., హైదరాబాద్.

సం/- స్పెషల్ కలెక్టర్, (భూ. సే.) & కమీషనర్, జి.హెచ్.ఎం.సి., హైదరాబాద్.

DIPR No. 768/LA/PP-Advt/Agency/2025-26

దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

-బర్ట్రండ్ రస్సెల్

# ముందస్తుతో ముప్పు తప్పేనా?

భారీ తుపాను హెచ్చరికతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ప్రజలకు కంటి మీద కునుకు లేదు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత ప్రజలయితే ఎప్పుడు ఏ జలఖడ్గం మీద పడ్తుందోనని బెంబేలు పడుతున్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారింది. ఇక్కడొచ్చే భయం అదే. వాయుగుండం బలహీనపడి తీరం దాటేటప్పుడే అసలు సమస్య వస్తుంది. తుఫానులు వాయుగుండాలు, వరదలు తెలియని తీర ప్రాంతంకాదు. కోస్తాతీర ప్రాంతాలకు మూడు రోజులు ముందుగానే వాతావరణ హెచ్చరికలు తెలియడం, తుఫాను తీవ్రతను అంచనా వేయగలగడం ఆధునిక శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకొని వాతావరణ తీవ్రతను తెలియ చేయడం మంచి పరిణామం. దీని వల్ల ప్రాణనష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవడం తేలిక. ఉత్తర ఈశాన్య జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని జారీ చేసిన హెచ్చరికలు మొదట్లో ప్రజల్ని ఆందోళనలో ముంచెత్తినా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఆహ్వానించదగినవి. గతంలో ఉత్తరాంధ్రకు ఎంతో తీవ్రతతో వచ్చి ఆ ప్రాంత ప్రజలపై పంజా విసిరిన 'హుదహుద్' తుఫాను అనంతర చర్యలు ఉపశమనం కలిగించాయి. ఆనాటి అనుభవాలతో ఈ ప్రాంతంలో అలల అలజడికి మరెంతో మంది అప్రమత్తులైనారు. తీరం పొడవునా బీచ్‌లన్నీ మూసేసారు. ఈదురుగాలులకు విద్యుత్ లైన్‌లు, కమ్యూనికేషన్, వంటి మౌలిక సౌకర్యాలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఎక్కువ. కనుక పెద్ద సంఖ్యలో పునరుద్ధరణ సిబ్బందిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రకృతి బీభత్సాలు ఆ ప్రాంతాలకు, ప్రభుత్వాలకు కొత్త కాదు. ఈసారి మరిన్ని ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 2014 అక్టోబరు 12న హుద్‌హుద్ తుపాను ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ముంచెత్తింది. కనీవినీ ఎరుగని రీతిలోరూ. 21,908 కోట్ల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం జిల్లాలు ప్రభావితం కాగా వ్యవసాయ సంబంధిత నష్టం రూ.947 కోట్లుగా అంచనా వేశారు. గత అనుభవాల రీత్యా ఈసారి 'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. సోమవారం రాత్రికి తీవ్ర వాయుగుండం ప్రభావం గట్టిగానే ఉంటుంది. మంగళవారం మధ్యాహ్నం తుపాను బలహీనపడుతుంది. ఇలా జరిగినప్పుడే ప్రకృతి విధ్వంసం తీవ్రంగా ఉంటుంది. కోస్తా జిల్లాలో ఈదురు గాలులతో వర్షాలు పడుతున్నాయి. మొంథా తుపాను మంగళవారం సాయంత్రానికి కాకినాడ, తుని మధ్య తీరం దాటుతుందన్నది అంచనా. ప్రస్తుతానికి చెన్నైకి 520 కి.మి, కాకినాడకి 570కి.మీ, విశాఖపట్నానికి 600 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. తీరం వెంబడి అన్ని పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. జాలర్లను సముద్రంలోకి వెళ్లకుండా నిషేధాజ్ఞలు విధించారు. నెల్లూరు జిల్లాలో ఎగువనున్న సోమశిల డ్యామ్ నుండి పెన్నానదికి వచ్చే వరద ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పొర్లుకట్టల నిర్మాణాన్ని స్థానికులు చేసుకుంటున్నారు. ఎన్నడూలేనిది ఈసారి ఎలాంటి విలయ తాండవానికైనా తట్టుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమౌతోంది. బొర్రా గుహలకు ఈనెల 31వరకు పర్యాటకులెవరూ సందర్శించకుండా సెలవులు ప్రకటించారు. ఉభయ రాష్ట్రాలలో ఎన్నో కష్టాలు కోర్చి వరి, కూరగాయలు, అపరాలు,వగైరా ఎన్నో పంటలను పండించగా ఇటీవలనే కోతల వరకు చేరి మరో పంటకు సిద్ధమైన తరుణంలో ఈ తుపాన్ ప్రభావం నష్టపరిచేదే. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో తుపానుల తాకిడి ఉంటుందని పంటల ఒబ్బిడి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నవారు గట్టెక్కారు. అలా చేసుకోలేని వారు ఆందోళనపడుతున్నారు. ఉభయ రాష్ట్రాల్లో జూన్ నుంచి భారీ వర్షాలు, అత్యంత భారీ వర్షాలు పడుతూనే ఉన్నాయి. ఇందువల్ల వ్యవసాయ కార్యకలాపాల మీద తీవ్ర ప్రభావం చూపాయి. చివరికి పంట చేతికొచ్చిన తరుణంలో నోటికందకుండా చేస్తోంది. అంటే సాగు ఉత్పత్తులను విక్రయించుకునే సమయానికి భారీ వర్షాలు ముంచెత్తిరావడంతో రైతులు కష్టాల సాగు చేసినట్లు భావించాల్సి వస్తోంది. చాలా మంది రైతులు తాము పండించిన పంట ఆదాయ వ్యయాలుచూసుకుంటే అప్పులే మిగిలాయి. దానికితోడు ఈవర్షాలు మరిన్నితిప్పలు తెచ్చిపెట్టాయి. గత నాలుగు నెలల్లోనూ 98 రోజుల భారీ వర్షంతో తెలంగాణ రైతును ఎత్తి కుదేసాయి. ఇక వ్యవసాయం వద్దనుకునే పరిస్థితి. దాదాపు ఆంధ్రప్రదేశ్ రైతాంగం పరిస్థితి అదే. ఎక్కడా వెసులుబాటు లేని స్థితి. మళ్లీ పంటకు పెట్టుబడి పెట్ట లేని స్థితి. రేపటి తుపాను ప్రభావం ఎలా ఉంటుందో తెలియని గందరగోళంలోకోస్తా రైతు కొట్టుమిట్టాడుతున్నారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే తుపానుపై ప్రిడెక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటాను అనుభవంలోకి తీసుకుని ముఖ్యమంత్రి సరైన సమయానికి సరైన నిర్ణయాలు, అప్రమత్తం పాటింపు చర్యలు తీసుకోవడానికి అనువుగా ఉంటుంది. డ్రోన్‌లు, క్రేన్‌లు, జెసిబిలు, రంపాలు వంటి అన్ని ఆధునిక పరికరాలతో బృందాలు సిద్ధమయ్యాయి. తీరం దాటేటప్పుడు ప్రచండగాలులు వీస్తాయని హెచ్చరించడంతో ఉత్తరకోస్తా ప్రాంతం వాళ్లు బతుకు జీవుడా అని కాలం వెళ్లబుచ్చుతున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో నౌకాదళ హెలికాప్టర్లు బోట్లు సిద్ధం చేయడం వల్ల తక్షణ సహాయాన్ని అందివ్వడం వీలవుతుంది.

సమాజంలో మాత్రమే ఒక వ్యక్తి అనుకున్న శక్తులన్నిటినీ అన్ని దిశలలోనూ అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.



వివేకానంద

ఎక్కువ మంది విమర్శిస్తారు, కొద్ది మంది ప్రశంసిస్తారు. బహు కొద్ది మంది ప్రోత్సహిస్తారు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## సాంకేతికత అవసరం

హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వో బస్సు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి మంటలు చెలరేగి, క్షణాల్లోనే అగ్నికి ఆహుతైంది. మొత్తం44మంది ప్రయాణికుల్లో కనీసం20మంది ప్రాణాలు కోల్పోగా,పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రాథమిక విచారణ ప్రకారం,ఢీకొన్న బైక్ బస్సు కింద చిక్కుకోవడంతో స్పార్క్‌లు పుట్టి మంటలు చెలరేగాయి. రాత్రి మూడుగంటల సమయంలోఎక్కువమంది ప్రయాణికులు నిద్రలో ఉండటం,అత్యవసర ద్వారాలు సకాలంలో పనిచేయకపోవడం, బస్సులో ఎలక్ట్రికల్ మార్పులు ఉండటం వంటి అంశాలు ప్రాణనష్టాన్ని మరింత పెంచాయి. ఈ ఘటనఒక్కసారిగా జరిగిన అనర్థంమాత్రమే కాదు భారత రోడ్డు భద్రతా వ్యవస్థలో ఉన్నలోపాలను మళ్లీ బహిర్గతం చేసింది. అతివేగం,డ్రైవర్ అలసట, తగిన పర్యవేక్షణ లేకపోవడం, నిబంధనలు కేవలం పత్రాలకే పరిమితమవడం వంటి కారణాలు ఇప్పటికీ అనేకప్రాణాలను తీస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## యూనివర్సిటీ శుభ్రతను కాపాడాలి

ఉత్తరతెలంగాణ జిల్లాలో పెద్దదైన కాకతీయ యూనివర్సిటీలో నిత్యం వేలాదిమంది నడకదారులు, యోగా చేసే వారు సైకిల్ వాకర్స్ యూనివర్సిటీ లోపల పచ్చని చెట్ల మధ్య ప్రకృతిలో సేదతీరుతారు. అదేవిధంగా కిలోమీటర్ల కొద్ది వాకింగ్ చేస్తూ తమఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ప్రతిరోజు నిత్యం 2000 నుంచి 5000 వరకు ఈ ప్రాంతంలో వాకింగ్ చేస్తారు యూనివర్సిటీ ప్రధాన రహదారివెంబడి చెత్తాచెదారంతో అపరిశుభ్రంగాఉండడం వల్ల నడకదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి

## ఎల్ఐసిపై వాషింగ్టన్ పోస్ట్ ఆరోపణలు

వాషింగ్టన్ పోస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై ఆధారరహిత ఆరోపణలు చేసింది, దాని విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నంగాకనిపిస్తోంది. వాషింగ్టన్ పోస్ట్ లాంటి మీడియా సంస్థలు కుట్ర చేస్తున్నాయని, భారతీయ మీడి యా విచక్షణ లేకుండా ఈ ఆరోపణలను ప్రసారంచేస్తూస్వయం నష్టంకలిగిస్తోందని అనిపి స్తుంది. ఆరోపణలు ఆధారరహితంగా, అతిశయోక్తిగా ఉన్నాయి.

- ఎ.రఘునాథ రెడ్డి, కడప

## అత్యాచారాలు ఆపలేమా?

మన దేశం సంస్కృతి, సంప్రదాయాల పరంగా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. 'మాతృదేవోభవ' స్త్రీను గౌరవించు' అని చెప్పేనేటి రోజుల్లో మహిళలపై చిన్నారులపైనా, దివ్యంగులపైనా, వృద్ధులపైనా జరుగుతున్న అత్యాచారాలు, దాడులు మనసును కలచివేస్తున్నాయి. ఇది మన సమాజం మీద ఒక నల్ల మచ్చగా మారింది.మహిళ అనేది కేవలం ఒక వ్యక్తి కాదు. ఆమె తల్లి, అక్క,చెల్లి, భార్య,స్నేహితురాలు, గురువుగా కూడా మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆమెకు గౌరవం ఇవ్వడం అనేది మన అందరి నీతిపరమైన బాధ్యత. అయితే, కొన్ని మానవతా విలువలు కోల్పోయిన వ్యక్తులు స్త్రీని కేవలం వస్తువుగా చూసిహింసకు,దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఇది అత్యంత దారుణమైన,మానవతను అవమానపరిచేచర్య. మహిళలపైదాడులు ఆగాలంటే ప్రతిపౌరుడుబాధ్యతగా వహరించాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## తెలంగాణ అభివృద్ధికి నూతన దిశ

తెలంగాణ ప్రభుత్వం నవంబర్‌లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును నిర్వహించేందుకు సిద్ధమవ్వడం రాష్ట్ర అభివృద్ధి దిశలో ఒక ప్రగతిశీల అడుగుగా చెప్పుకోవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి చేస్తున్న కృషి తెలంగాణ భవిష్యత్తుకు కొత్త దిశను చూపగల సామర్థ్యం కలిగి ఉంది.'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు, మూసి నది పునరుజ్జీవన ప్రణాళిక వంటి భారీ ప్రాజెక్టులు ప్రపంచ పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారేఅవకాశంఉంది.ఈరెండు ప్రాజెక్టులు హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చి పెట్టే సామర్థ్యంతో పాటు, పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధికి కొత్త మార్గాలను సుగమం చేస్తాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలి

వంతెనలు భూగర్భ కాలువలలో పని చేసే కార్మికులు అత్యంత దారుణమైన పరిస్థితుల్లో తమ విధులను నిర్వహిస్తుంటారు. భయంకరమైన దుర్వాసన మనుషుల మల విసర్జన ప్రవాహంలో పనిచేస్తూ నిర్మిస్తుంటారు. వీరికి దుర్వాసన నుండి అరికట్టడానికి ముఖానికి మాస్కులు చేతులకు గ్లౌజులు కాళ్ల రక్షణకు పొడవైన బూట్లుఉండవు.ఈపనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియలో తప్పకుండా కార్మికులకు అత్యంత నాణ్యమైన తగు రక్షణ పరికరాలు సమకూర్చుటకు పొందుపరచాలి.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

మన విధి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ప్రాథమిక హక్కులకు గ్రహణం?

**రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ఎసరు పెట్టే మెజారిటేరియనిజం ప్రమాదం కట్టెదుట నిలిచింది. రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణాలు ప్రధానంగా ఏవంటే రాజ్యాంగం అత్యున్నత స్థానం, దేశ ఐక్యత సమైక్యత, సర్వసత్తాకత, ప్రజాస్వామిక జీవన విధానం, రాజ్యాంగ లౌకికవాద, ఫెడరల్ స్వభావం, ప్రాథమిక హక్కులు, శాసన సభ, కార్య నిర్వాహక వర్గం, న్యాయస్థానాల మధ్య అధికార వేర్పాటు, సంక్షేమ రాజ్యం,సమానత్వం మొదలగునవి. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారం లోకి వచ్చిన తర్వాత నేటి పాలక పార్టీ మెజారిటేరియని జాన్ని ప్రోత్సహిస్తూ, అభివృద్ధి పేరిట తీవ్ర ఆర్థిక అసమా నతలు పెరిగే పంథాన పయనిస్తూ, ప్రభుత్వ రంగాన్నినీరు కారుస్తూ, ప్రతి పక్షాల నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని చెబుతూ రాజకీయ ప్రత్యామ్నాయ సిద్ధాంతాల సమూల నిర్మూలనకు సిద్ధమవుతున్నారు. ఇదే కొనసాగితే అవతరిం చేది సంకుచిత భారత్ కానీ వికసిత భారత్ కాదు.**

డా.జె. రవీంద్రనాథ్

ప్రజాస్వామ్యం ఈనాటి పరిస్థితుల్లో జీవించి వికసించాలంటే ప్రజలకు తమ గొంతు వినిపించే స్వేచ్ఛ ఉండాలి. తమ న్యాయమైన కోర్కెల కోసం రోడ్ల మీదకు వచ్చి శాంతియుతంగా ప్రదర్శనలు చేసే అవకాశం , ధైర్యం ఉండాలి. తమ అంతరాత్మకు నచ్చిన మతం అనుసరించే, ప్రచారం చేసే రాజ్యాంగ హక్కు మైనారిటీలకు కాగితంపై కాక ఆచరణలో ఉండాలి. మేజర్లు అయిన యువతీ యువకులు పరస్పర అంగీకారంతో కుల, మత, జాతి భేదాలకు అతీతంగా పరిణయమాడే స్వేచ్ఛ, సామాజిక, నైతికమద్దతు నిచ్చే చట్టాలు ఉండాలి. కానీ 'లవ్ జిహాద్ చట్టాల'తో వారి ప్రాథమిక హక్కులు సమకాలీన భారతంలో మృగ్యమయ్యాయి. రాజ్యాంగం చెప్పిన 'సహేతుక ఆంక్షల' స్థానంలో నిష్కారణ నిర్బంధం, అణచివేత, అగ్రకుల అహంకారపూరిత పరువు హత్యలు పరిపాటి అయ్యాయి. చివరకు జీవించే హక్కు నిస్సారమయ్యేలా వలస కాలం నాటి చట్టాలను మించిన కఠిన చట్టాలను ప్రతిపక్షాలు బైట ఆందోళనలో ఉన్నపుడు ఏ చర్చ లేకుండా పాలక పార్టీ పార్లమెంటులో ఆమోదించింది. అమలులో ఉన్న నల్ల చట్టాలని యథేచ్ఛగా ఉపయోగిస్తోంది. మరో వైపు కార్యనిర్వాహక వర్గాల అత్యుత్సాహం, న్యాయ విరుద్ధ చేష్టలు న్యాయ ప్రక్రియనే శిక్షగా మార్చాయి. రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ఎసరు పెట్టే మెజారిటేరియనిజం ప్రమాదం కట్టెదుట నిలిచింది. రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణాలు ప్రధానంగా ఏవంటే రాజ్యాంగం అత్యున్నత స్థానం, దేశ ఐక్యత సమైక్యత, సర్వసత్తాకత, ప్రజాస్వామిక జీవన విధానం, రాజ్యాంగ లౌకికవాద, ఫెడరల్ స్వభావం, ప్రాథమిక హక్కులు, శాసన సభ,కార్యనిర్వాహక వర్గం,న్యాయస్థానాల మధ్య అధికార వేర్పాటు, సంక్షేమ రాజ్యం,సమానత్వం మొదలగునవి. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి పాలక పార్టీ మెజారిటేరియనిజాన్ని ప్రోత్సహిస్తూ, అభివృద్ధి పేరిట తీవ్ర ఆర్థిక అసమానతలు పెరిగే పంథాన పయనిస్తూ, ప్రభుత్వ రంగాన్నినీరు కారుస్తూ, ప్రతి పక్షాల నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని చెబుతూ రాజకీయ ప్రత్యామ్నాయ సిద్ధాంతాల సమూల నిర్మూలనకు సిద్ధమవుతున్నారు. ఇదే కొనసాగితే అవతరించేది సంకుచిత భారత్ కానీ వికసిత భారత్ కాదు. 1950 నాటి ఏ కె గోపాలన్ కేసు నుంచి నేటి భీమా కోరేగాం కేసు దాకా పీడీ, ఊపా, పీఎంఎల్‌ఏ లాంటి చట్టాల మూలానా వేలాది మంది ఖైదీలు ఎన్నో యేళ్లుగా బెయిలు రాక బాగా కిక్కిరిసిన కారాగారాల్లో మగ్గుతున్నారు. భిన్నాభిప్రాయం, సిద్ధాంతాలు సమర్థించే మేధావులు, నిజాన్ని అన్వేషించే పాత్రికేయులు, భావ ప్రకటన స్వేచ్ఛను ప్రేమించే కళాకారులు తమ హక్కులు కోల్పోయే దుస్థితి రిపబ్లిక్‌తరహా ప్రభుత్వాన్ని కాక నిరంకుశ పాలనకు నిదర్శనం. ప్రపంచ న్యాయ ప్రాజెక్టు చట్టబద్ధ పాలన సూచిక 2024 ప్రకారం భారత్ మొత్తం 142 దేశాల్లో నేపాల్ (69), శ్రీలంక( 75) తర్వాత 79వ స్థానంలో ఉంది. విడి అంశాలలో చూస్తే భారత దేశం ప్రాథమిక హక్కులలో 102వ స్థానం, ప్రభుత్వ అధికారాలపై ఆంక్షల స్థానంలో 60వ స్థానం, పారదర్శకతలో 44వ స్థానం, అవినీతిరాహిత్యంలో 97వ స్థానం,




భద్రతలో 98వ స్థానం, సివిల్ న్యాయంలో 107వస్థానం, క్రిమినల్ న్యాయంలో 82వ స్థానంలో ఉంది. భారత్‌ను ఇతర దేశాలతో పోల్చి చూసినపుడు జర్మనీ(5),కెనడా (12), జపాన్ (24),యుకె (15), ఫ్రాన్స్(22), అమెరికా (27), ఇటలీ (32)వ స్థానాల్లో ఉన్నాయి. డెన్మార్క్, నార్వే, ఫిన్లాండ్‌లు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను మూడవ భాగంలో పొందుపరిచారు.వీటిలో సమానత్వ హక్కు (ఆర్టికల్స్ 1418), స్వేచ్ఛ హక్కు(19, 22), దోపిడీ వ్యతిరేక హక్కు(23, 24), మత స్వేచ్ఛ (25, 28),సాంస్కృతిక, విద్యాహక్కులు (29,30), రాజ్యాంగ పరిష్కారాల హక్కు (32, 35) ఉన్నాయి. ఇవి రాజ్యానికి వ్యతిరేకంగా ఆర్టికల్ 12లోని విశాల నిర్వచనానికి తగినట్లు అమలులో ఉంటాయి. దేశంలో ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా చట్టాలుంటే ఆ మేరకు ఆ చట్టాలు చెల్లనేరవని ఆర్టికల్ 13(1)చెబుతుంది. రాజ్యాంగ సభ చర్చల్లో ఆ నాడు పీడీ చట్టంపై 'న్యాయ ప్రక్రియ' స్థానంలో "చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన విధానం చేర్చారు. వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో కోర్టుల అధికారం తగ్గి సభ్యులందరూ తమ నమ్మకాన్ని శాసన సభ దయపైన, నేతల మంచి వ్యక్తిత్వంపైన పెట్టుకున్నారని గ్రాన్విల్ ఆస్టిన్ తన పుస్తకంలో రాశారు.అంబేద్కర్ ఆశించినట్లు సాంఘిక ఆర్థికన్యాయాలను, సమానత్వాన్ని విస్మరించి రాజ్యం మరింత నిర్బంధానికి పూనుకుంటే నిజమైన జాతీయ ఐక్యతకు భంగం కలుగుతుంది. భిన్నమతాలు, కులాలు, భాషలు, ప్రాంతాలు ఉన్న మన దేశంలో బలమైన వ్యక్తిత్వం,దార్శనికత, చిన్న బృందాలు, ప్రాంతాల కోసం దేశ ప్రయోజనాలను త్యాగం చేయనివారు, పై భేదాల వల్ల కలిగే అపోహలను నుంచి పైకి ఎదిగిన వారు వస్తారని ఆశిద్దాం అన్నారు అంబేద్కర్. కానీ మెజారిటీ మత, భాషా సంకుచిత భావాలను ప్రకటించే నేటి పాలకులకు అట్టి స్థాయి ఎక్కడిది? అయితే గతంలో ఎదురైన ఎమర్జెన్సీ అనుభవం తర్వాత సుప్రీం కోర్టు చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన విధానం అంటే ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాలని భావించింది. అంటే "అమలులోని చట్టం హేతుబద్ధత పరీక్షకు తట్టుకోవాలి" ఈ విధంగా రాజ్యాంగ నిర్మాతలు ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టిన 'న్యాయ ప్రక్రియ' సారాంశంలో మరింత సమాచారయుత వ్యాఖ్యానం ద్వారా తిరిగి ప్రవేశ పెట్టబడింది. ఆర్టికల్స్ 14,16 రాజ్య చర్యలోని వివాదస్పద గుణాన్ని దెబ్బతీసి న్యాయం,సమాన ట్రీట్మెంట్ జరిగేలా హామీ ఇస్తాయని రాయప్ప కేసు (1974)లో న్యాయ మూర్తులు కృష్ణయ్యర్, భగవతిలు తీర్పులో చెప్పారు. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం 2023 డిసెంబర్ నాటికి 5.3 లక్షల మంది ఖైదీల్లో 73.5 శాతం విచారణలో ఉన్న ఖైదీలు. వీరి సంఖ్య 3.9 లక్షలు కాగా, 1295 మంది ఐదేళ్ల కన్నా ఎక్కువ కాలం ఇప్పటికే జైలులో గడిపారు. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణయ్యర్ మాటల్ని గుర్తుచేసుకోవటం సముచితంగాఉంటుంది. జస్టిస్ కృష్ణయ్యర్‌ను నారిమన్ తన గ్రంథం ఇలా ఉటంకించారు. ప్రాథమిక నియమం బెయిల్ కానీ జైలు కాదు. అయితే న్యాయ ప్రక్రియ నుంచి తప్పించుకునే ప్రమాదం, నేరాలకు మళ్లీ పాల్పడటం లేదా సాక్షులను భయపెట్టడం లాంటి వాటి ద్వారా సమస్యలు సృష్టించే పరిస్థితుల్లో తప్ప చాలా కేసుల్లో డబ్బు స్యూరిటీ కాకుండా పిటిషనర్ బంధువులు లేదా అతడు చెందిన సంస్థ హామీ ఇవ్వటం మెరుగైనది, సామాజికంగా కూడా ప్రాసంగికమైనది. ప్రమోద్ సింగ్లా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా,ఇతరులు (2023) కేసులో ప్రివెంటివ్ డిటెన్షన్ కేసుల్లో న్యాయ విధాన అనుసరణలో ఎంత చిన్న తప్పుజరిగినా డిటెన్యూకు అనుకూలంగా సంశయ లాభం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చింది. జస్టిస్ లెర్నెడ్ హ్యాండ్ మాటల్లో స్వేచ్ఛ స్త్రీ పురుషుల హృదయాల్లో ఉంటుంది. అది అక్కడ మరణిస్తే ఏ రాజ్యాంగం, ఏ చట్టం, ఏకోర్టు దాన్ని కాపాడలేదు. ఏ రాజ్యాంగం, ఏ చట్టం, ఏ కోర్టు దానికి అంతగా సాయం చేయలేదు. ●

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై నీలినీడలు



రామ కిష్టయ్య సంగన భట్ల

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తెలుగు రాష్ట్రాల్లో విద్యా రంగంలో ఒక పెద్ద సంస్కరణగా నిలిచింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉన్నత విద్య అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో 2008లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి దీన్ని ప్రవేశపెట్టారు. ప్రారంభంలో రెండు వేలకోట్ల రూపాయల వ్యయం ఉండగా, కాలక్రమంలో విద్యార్థుల సంఖ్య పెరగడం, కోర్సుల విస్తరణ జరగడం వల్ల ఇది ఏటా ఎనిమిది నుండి పది వేలకోట్ల వరకుచేరింది. ఈపథకం ద్వారా ఇంజనీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో చదివే సుమారు ఇరవై లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందారు. ఇంజినీరింగ్ కళాశాలల్లోనే ఏడు నుండి ఎనిమిది లక్షల మంది విద్యార్థులు పూర్తిగా ఈ పథకం ఆధారంగానే చదువులు కొనసాగించారు. మొదట్లో ఇది సామాజిక సమానత్వానికి దారితీసే గొప్ప ఆలోచనగా నిలిచింది కానీ చెల్లింపులు ఆలస్యమవడం, బడ్జెట్ కేటాయింపులు తగినంతగా లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తాయి. ప్రభుత్వం నుంచి సమయానికి నిధులు రాక విద్యాసంస్థలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఉపాధ్యాయులకు జీతాలు ఆలస్యమయ్యాయి, లైబ్రరీలు, లాబ్‌లు వంటి మౌలిక సదుపాయాల నిర్వహణ దెబ్బతింది. నాణ్యత తగ్గిపోవడంతో పాటు అనేక కళాశాలలు మూతపడ్డాయి. గత దశాబ్దంలో రెండు వందలకు పైగా ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ కళాశాలలు తలదాచుకోలేక మూసివేయబడ్డాయి. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విడివిడిగా అమలు చేసినప్పటికీ రెండు రాష్ట్రాల్లోనూ బకాయిలు వేల కోట్లలో పేరుకుపోయాయి.ఈ నేపథ్యంతో విద్యార్థుల ఆందోళనలు తెలంగాణలో మరింత ఉధృతమయ్యాయి. బకాయిలు సకాలంలో చెల్లించాలని, కాలేజీల ఆర్థిక సంక్షోభం పేరుతో విద్యార్థులు నష్టపోకూడదని విద్యార్థి సంఘాలు నిరసనలు వ్యక్తం చేశాయి. కళాశాల యాజమాన్యాలకు కాకుండా నేరుగా విద్యార్థుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు జమచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



దీనిపై తెలంగాణ ప్రభుత్వం కూడా కొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. విద్యాసంస్థలకు కాకుండా నేరుగా విద్యార్థుల వ్యక్తిగత ఖాతాల్లోనే నిధులు జమ చేసే విధానం పరిశీలనలో ఉంది. దీనివల్ల డబ్బుల దుర్వినియోగం తగ్గి విద్యార్థులకే ప్రయోజనం నేరుగా అందుతుంది. అయితే ఇలాంటి విధానం అమలు చేయాలంటే విద్యార్థులు నిజంగా కళాశాలల్లో చేరారన్నది, వారు తరగతులు హాజరవుతున్నారన్నది, కోర్సులు కొనసాగిస్తున్నారన్నది కచ్చితంగా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. లేకుంటే ఈ సదుపాయం కూడా లోపాల పాలయ్యే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 9వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని యాజమాన్యాలు చెబుతుండగా, విద్యార్థులు విద్య కొనసాగించడానికి తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయి. ఫలితంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు చెల్లింపులు ఆలస్యమవడం వల్ల ఉపాధ్యాయులు జీతాలు సమయానికి పొందలేక నిరాశలో ఉన్నారు.నవంబర్ 1లోగా 8వేల కోట్లు ప్రభుత్వం ప్రకటించిన విధంగా చెల్లించకపోతే,3వ తేదీ నుండి కళాశాలలు మూసి వేస్తామని, మార్చి ఏప్రిల్ నెలలలో నిర్వాహించే పరీక్షలకు సహకరించేది లేదని ప్రైవేటుకళాశాలల యాజమాన్యాలు స్పష్టంచేస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టడం అనివార్యం. ఈపరిస్థితిలో పరిష్కార మార్గాలు అత్యవసరంగా అవసరం.ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభంలోనే తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి త్రైమాసికాల వారీగా నిధులు విడుదల చేయాలి. అర్హులైన విద్యార్థుల వివరాలను పారదర్శకంగా ఆన్‌లైన్ ద్వారా ధృవీకరించి చెల్లింపులు జరగాలి. ప్రైవేట్ కళాశాలలు పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వీయ నిధులతో కొంత శాతం నిర్వహణ చేపట్టాలి.అదేవిధంగా విద్యార్థుల ఖాతాల్లో నేరుగా నిధులు జమచేసే విధానం అమలులోకి వస్తే వారు నేరుగా లబ్ధిపొందే అవకాశం ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం విద్యార్థుల భవిష్యత్తుకు ఒక శక్తివంతమైన సాధనం. కానీ సమయపాలన, పారదర్శకత, బాధ్యత లేకుంటే ఇది విద్యార్థులకే కాకుండా విద్యాసంస్థలకు, ఉపాధ్యాయులకు, సమాజానికి నష్టాన్ని కలిగిస్తుంది. అందువల్ల దీన్ని రాజకీయ వాగ్దానాల పథకంగా కాకుండా విద్యారంగ అభివృద్ధి పునాదిగా పరిగణించి అమలు చేయాలి. అప్పుడే ప్రతి విద్యార్థి తన చదువును ఆర్థిక ఇబ్బందులు లేకుండా కొనసాగించ గలుగుతాడు,ప్రతి విద్యాసంస్థ నిలదొక్కుకుంటుంది, సమాజం ముందుకు దూసుకుపోతుంది. ●

# జీవిత ఖైదుతో అవినీతి అంతం అయ్యేనా?

పూసాల సత్యనారాయణ

ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రజాప్రతి నిధులను ఎన్నుకునే విధానం ఎలాఉంది అంటే 'గొర్రెలమందకు తోడేలును కాపలపెట్టిన' చందంగా ఉంది. నేడు ప్రజలు ఓటు వేసే విధానం. ప్రభుత్వ ఉద్యోగులు సైతం పైసా లేకుండా నయాపైసాపని చేస్తే ఒట్టు. అవినీతి పరులు ప్రజల రక్తం తాగుతున్నారు.కాల్చిచంపే ఉగ్రవాదుల కన్న దేశద్రోహుల కన్న కరడు గట్టిన నేరస్థులు అంత్యంత ప్రమాదకరమైన క్రూరమృగాలు. లంచం తీసుకోకుండా గ్రామ సర్పంచి పని చేస్తాడా? ప్రభుత్వ ఉద్యోగిగాని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగాని డిమాండ్ చేసినంత ముట్టచెప్పాల్సిందేనా?ఇంకెంతకాలం కొనసాగుతుంది? 'అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా' వర్ధిల్లుతున్నదంటే పవిత్ర భారత దేశంలో ఉన్న బూజుపట్టిన బలహీనమైన చట్టాలే కారణం. శతాబ్దాలు గడిచినా హై టెక్నాలజీ ఆకాశమంత ఎత్తుఎదిగి ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్‌తో విన్యాసాలు చేసినా అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించి వారేరీ?సమాచార హక్కుచట్టం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం ,అవినీతి అధికారులపై ఎక్కుపెట్టిన సత్పౌరుడెవ్వరు? ఉంటే 'పౌర రత్న'బిరుదుతో పాటు క్యాష్ అవార్డ్ఇచ్చి రాష్ట్రపతి గాని ప్రధాన మంత్రి గాని సన్మానం చేయాలి. అప్పుడే ప్రజలలో చైతన్యం కదలి అవినీతి కర్పూరంలా కరిగిపోతుంది.లోకపాల్,లోకాయుక్త ఉందని ప్రజలకు తెల్సా? ఏంటి కరప్షన్ బ్యూరో ఇంటెలిజెన్స్ బ్యూరో,సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, దర్యాప్తు సంస్థలు నీతి నిజాయితీగా సమర్థవంతంగా స్వతంత్రంగా పని చేస్తున్నాయా? సిగ్గులేని అవినీతి అధికారులను నిగ్గ తీసి ప్రశ్నించాలి. మలినమైన మనుషులను నిప్పుకణికలతో కడగాలి. తెగించి కొట్లాడే దమ్ము,ధైర్యం ఉన్నబాహుబలి మనిషి ఉంటే ఒట్టు. 54 శాతం మంది భారతీయులు లంచం చెల్లించి పని చేయించుకొని చేతులు దులుపుకొని జారుకుంటున్నారు. ఇది కూడా ఒక నేరమేకదా! ఆర్థిక వ్యవస్థకు అవినీతి క్యాన్సర్‌గా అవతారమెత్తితేమనిషి బతికి బట్ట కట్టగలడా !180 దేశాలలో భారత దేశం అవినీతిలో 96 స్థానంలో తళతళ మెరుస్తుంది.ఇది అసమర్థత పాలనకు నిలువెత్తు నిదర్శనం కాదా! సమాజంలో అసమానతలను కాలుష్యంలా పెంచే ఈసంస్కృతి మనకెందుకు? 542 మంది పార్లమెంట్ సభ్యులలో 220 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. నేరం రుజువైన వారిని జైలు నుండి బెయిల్ పై వచ్చిన వారిని పోటీ చేయుటకు అర్హత లేకుండా చట్టాలు ఎందుకు చేయడం లేదు.? ప్రశ్న ప్రశ్నగానే నిలిచిపోవాలా?ఫిన్‌లాండ్, సింగపూర్, న్యూజిలాండ్, స్వీడన్, ఆస్ట్రేలియా, దేశాలలో అవినీతి అంతం ప్రభుత్వ పంతం. కఠిన చట్టాలతో కొరడా ఝుళిపించి నిర్దాక్షిణ్యంగా కటకటాలకు నెట్టుతున్నారు. బలమైన చట్టాలతో బలాదూర్ అంటూ అని గల్లా ఎగరేసిగర్వపడుతున్నారు.అక్కడ ఆర్థిక వ్యవస్థ చిగురులు తొడిగి దీపావళి పండుగ చేసుకొంటుంది. ఇటీవల చైనాలో జరిగిన సంఘటన అవినీతి పరులగుండెల్లో రైళ్లు పరుగెత్తెలా చేసింది. ప్రపంచదేశాలకు షాక్ ఇచ్చింది.మాజీ వ్యవసాయ గ్రామీణ వ్యవహారాల శాఖా మంత్రి టాంగ్ రెన్ జియాన్' దాదాపు 337 కోట్ల అవినీతి ఉచ్చులో చిక్కుకొని నేరం రుజువైనందుకు ఆయనకు కోర్టుమరణ శిక్షవిధించింది. ఆయన పశ్చాత్తాపపడి కోర్టు విచారణకు సంపూర్ణంగా సహకరించినందులకు అక్రమంగా సంపాదించిన ఆస్తులను సొమ్మును స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పచెప్పినందులకు ఆయన మరణ శిక్షను రద్దుచేస్తూ రెండేళ్ల పాటు జైలుశిక్ష విధించినట్లు జిలిన్ ప్రావిన్స్‌లోని 'చంగ్ చున్ పీపుల్స్' కోర్టు తీర్పు వెలువరించింది.ఐతే ఉరి లేకుంటే జీవిత ఖైదీ. న్యాయ వ్యవస్థ లో అనకొండ ప్రవేశించింది. రేపిస్ట్ భూకబ్జాదారు ఆర్థిక నేరస్థుడు డేరా బాబాకు 40 రోజులు పెరోల్ 5సంవత్సరాల్లో 14వసారి పెరోల్ ఇవ్వడం ఏంటి? లోకం చుట్టిన వీరుడు ప్రధాని మోడీగారు. తన వాక్చాతుర్యంతో అత్యున్నత బిరుదులు అందుకొని భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పివారు. గ్లోబల్ లీడర్‌గా మొదటి స్థానంలో నిలిచి చరిత్ర సృష్టించడం భారతీయులందరికీ గర్వకారణం. ప్రధాని మోడీ గారికి "క్షణం తీరిక లేదు రూపాయి ఆదాయం లేదు ఇంటగెలిచింది లేదు గానిబయట రచ్చరచ్చ చేస్తున్నారు. పారిశ్రామిక దిగ్గజాలకు కోట్ల రుపాయలు రుణ మాఫీ చేయడం, బాంక్ ఖాతాలో మినిమం బ్యాలెన్స్ ఉంచే స్తోమత లేని పేదల నుండికోట్లు వసూల్ చేయడం న్యాయమేనా? ఓట్ చోరీతో అధికారంలోకి అడుగు పెట్టాడనే ఆరోపణ కొట్టి పడెయ్యలేము. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్‌గారి మాటలు గుర్తుకు వస్తాయి." సిరా చుక్క మోనం వహిస్తే మద్యం చుక్క రాజ్యంఏలుతుంది. మేధావులు మౌనం వహించినంత కాలం మూర్ఖులు రాజ్యం ఏలుతారు 'ఇప్పుడు అదే జరుగుతుంది. దేశ సంపద కొంత మంది చేతిలోకి పోతే ఆర్థిక క్రమశిక్షణ ఆగమైంది.అందుకే కేంద్రప్రభుత్వం 200 లక్షల కోట్లు అప్పు చేసింది.కాకులను కొట్టి గద్దలకు వేయడం అంటే ఇదేనేమో! కేంద్రంతో దోస్తీ చేస్తేనే కేంద్ర నిధులు అందుతాయా ! కేంద్రానికే జాతీయ గీతం ఉందా?ప్రజాస్వామ్యంలో పక్షపాత వైఖరి రాజ్యాంగ విరుద్ధం కాదా! కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలలో అవినీతి తీవ్ర స్థాయిలో ఉన్నట్లు సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. నీతి నిజాయితీ మానవీయ విలువలు పాఠశాల కళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. అవినీతి నిర్మూలన చట్టాల మీద సదస్సులు సమావేశాలు నిర్వహించాలి. నిజాయితీ గలవారికి అవార్డ్ ఇచ్చి ప్రోత్సహించాలి.అధికారులలో జవాబుదారీతనం ఉండాలి.పారదర్శకత పెరగాలి. డిజిటల్ టెక్నాలజీ వినియోగించి అవినీతిని అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని చట్టసభలలో అడుగు పెట్టనీయకూడదు. అవినీతి రుజువైతే అక్రమార్జన సొమ్ము ప్రభుత్వాలు స్వాధీనం చేసుకొని జీవిత ఖైదీ శిక్షవిధించితే అవినీతి అడ్రస్ లేకుండాపోతుందనిసామాన్య మానవుడు అనుకోవడంలో తప్పులేదు.ఆర్థికంగాబలపడితేనే దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.ఆ రోజులు తప్పని సరిగా వస్తాయని ఆశిద్దాం. ●

# బంగ్లా మ్యాప్‌లో భారత్ భూభాగాలు!

## వివాదాస్పద మ్యాప్‌ను పాక్ ఆర్మీచీఫ్‌కు అందించిన యూనస్



**ఢాకా, అక్టోబరు 27:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్ యూనస్ మరోసారి భారత్‌తో దౌత్యపరమైన ఉద్రిక్తతలకు కారణమయ్యారు. భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్‌లో అంతర్భాగంగా చూపిస్తున్న ఒక వివాదాస్పద మ్యాప్‌ను పాకిస్తాన్ ఆర్మీ ఉన్నతాధికారికి ఆయన బహుమతిగా ఇవ్వడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ చర్య ద్వారా భారత సార్వభౌమత్వాన్ని యూనస్ పరోక్షంగా ప్రశ్నించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పాకిస్తాన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ జనరల్ సాహిర్ షంషాద్ మీర్జా ఢాకాలో పర్యటించారు. యూనస్‌తో భేటీ తర్వాత, యూనస్ స్వయంగా తన ట్విట్టర్ ఖాతాలో కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. వాటిలో, పాక్ జనరల్‌కు ఆర్ట్ ఆఫ్ ట్రయంఫ్ అనే పుస్తకాన్ని బహుమతిగా ఇస్తున్న చిత్రం ఉంది. అయితే, ఆ పుస్తకం ముఖచిత్రంపై ఉన్న మ్యాప్‌లో భారతదేశానికి చెందిన ఏడు ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్ భూభాగంలో కలిపి చూపించారు. ఇది తీవ్రవాద ఇస్లామిక్ సంస్థలు కోరుతున్న గ్రేటర్ బంగ్లాదేశ్ వాదనకు బలం చేకూర్చేలా ఉంది. ఈ ఫోటో బయటకు రావడంతో సోషల్ మీడియాలో యూనస్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అనవసరంగా భారత్ అంతర్గత విషయాల్లోకి ప్రవేశిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. అయితే ఈ వివాదంపై భారత విదేశాంగ శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. 1971 విమోచన యుద్ధం తర్వాత చారిత్రాత్మకంగా దెబ్బతిన్న బంగ్లాదేశ్-పాకిస్తాన్ సంబంధాలను, యూనస్ అధికారంలోకి వచ్చాక మెరుగు పడుతున్నాయనడానికి ఈ భేటీ నిదర్శనంగా నిలుస్తోంది. యూనస్ భారత్ ఈశాన్య రాష్ట్రాల గురించి మాట్లాడటం ఇది మొదటిసారి కాదు. గత ఏప్రిల్‌లో చైనా పర్యటనకు వెళ్లినప్పుడు, "భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలు భూపరివేష్టిత ప్రాంతాలు. సముద్రానికి చేరుకోవడానికి వాటికి మార్గం లేదు. ఆ ప్రాంతానికి సముద్ర సంరక్షకులం మేమే అని వ్యాఖ్యానించి ఢిల్లీకి ఆగ్రహం తెప్పించారు. చైనా తన ఆర్థిక కార్యకలాపాలను ఈ ప్రాంతంలో విస్తరించుకోవడానికి ఇది మంచి అవకాశమని సూచించారు. యూనస్ వ్యాఖ్యల తర్వాత భారత్ తీవ్రంగా స్పందించింది. బంగ్లాదేశ్ వస్తువులు భారత భూభాగం గుండా నేపాల్, భూటాన్‌లకు వెళ్లేందుకు వీలు కల్పించే రవాణా ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీనికితోడు, యూనస్ సన్నిహితులు కూడా గతంలో గ్రేటర్ బంగ్లాదేశ్ మ్యాప్‌లను సోషల్ మీడియాలో షేర్ చేయడం, భారత్‌పైరెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వంటివి చేశారు. వరుస ఘటనలపై యూనస్ మౌనంగా ఉండటం, ఇప్పుడు స్వయంగా వివాదాస్పద మ్యాప్‌ను బహుమతిగా ఇవ్వడం చూస్తుంటే.. చైనా, పాకిస్తాన్ మద్దతుతో ఈ ప్రాంతంలో రాజకీయ సమీకరణాలను మార్చేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని అంతర్జాతీయ సంబంధాల నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# మీకుటుంబంలో ఒకడిగా చూడండి!

## మృతుల కుటుంబాలను క్షమించమని కోరిన టివికె చీఫ్ విజయ్



**మహాబలిపురం, అక్టోబరు 27:** తమిళనాడు కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ప్రచార ర్యాలీలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో మృతుల కుటుంబాలను కలిసారు. వీరికోసం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రిసార్టును బుక్‌చేసారు. ప్రతి కుటుంబానికి ఒక సూట్ చొప్పున బుక్‌చేసినటివికె పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమం మొత్తం సజావుగా సాగేటట్లు పర్యవేక్షించారు. భద్రతా కారణాల రీత్యా ఎక్కువమందిని మీడియాప్రతినిధులను కూడా అనుమతించలేదు. మీ కుటుంబంలో ఒకడిగా చూడాలని, ఏంసమస్య వచ్చినా తాను అండగా ఉంటానని టివికె చీఫ్ విజయ్ ఈసందర్భంగా మృతుల కుటుంబాల్లో భరోసా నింపారు. జరిగిన సంఘటన విషాదాంతమని ఈఘోరంపై తన ప్రమేయం లేకున్నా అందరూ క్షమించాలని నటుడు విజయ్ వారిని కోరారని పార్టీ నేతలు వెల్లడించారు. మహాబలిపురం లోని ఓ రిసార్ట్‌లో బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. ప్రతికుటుంబాన్ని ఆయన ఆప్యాయంగా పలకరించారు. మృతులకు చెందిన 37 కుటుంబాలతో సహా 200 మందితో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ కోసం టీవీకే దాదాపు 50 రూమ్స్‌ను బుక్ చేసింది. కరూర్‌తోపాటు ఇతర జిల్లాల్లో ఉన్న బాధిత కుటుంబాలను ప్రత్యేక బస్సుల్లో హోటల్‌కు తరలించారు. అక్కడ వారితో విజయ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రతీ కుటుంబం నుంచి నాలుగు నుండి ఐదుగురు వ్యక్తులు విజయ్‌ను కలవడానికి వచ్చారు. ప్రతి ఒక్కరినీ విజయ్ వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక ఈ భేటీకి మీడియా సహా ఇతరులను అనుమతించలేదు. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్త పార్టీని స్థాపించిన విజయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం మొదలుపెట్టారు. గత నెల 27న కరూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 మంది గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. ఇక మృతుల కుటుంబాలకు టీవీకే ఆర్థిక సాయంగా రూ.20 లక్షలు అందజేసిన విషయం తెలిసిందే.

# డంకీరూటులో అమెరికాకువెళ్లి పట్టుబడిన భారతీయులు!



**కర్నాల్, అక్టోబరు 27:** అమెరికాలో అడుగుపెట్టి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనుకున్న హర్యానా యువకుల కలలు కల్లలయ్యాయి. అక్రమంగా డంకీ మార్గంలో దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన సుమారు 50 మంది యువకులను అమెరికా అధికారులు అరెస్ట్ చేసి, బేడీలతో భారత్‌కు తిప్పి పంపారు. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న ఈ యువకులంతా హర్యానాలోని జింద్, కైథల్ జిల్లాలకు చెందిన వారు. ఈ ఘటనలో బాధితుడైన కైథల్ జిల్లాకు చెందిన నరేశ్ కుమార్ అనే యువకుడు తన ఆవేదనను మీడియా ముందు వెల్లడించాడు. వ్యవసాయ భూమిని అమ్మి ఓ ఏజెంట్‌కు రూ. 57 లక్షలు ఇచ్చాను. పనామా అడవుల గుండా అమెరికాకు పంపిస్తానని చెప్పాడు. కానీ, సరిహద్దు దాటుతున్నప్పుడు నన్ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. 14 నెలల తర్వాత బేడీలతో వెనక్కి పంపారని నరేశ్ వాపోయాడు. ఏజెంట్ తన నుంచి పలు దఫాలుగా డబ్బులు గుంజినట్లు తెలిపాడు. మొదట రూ. 42 లక్షలు తీసుకున్నాడు. గ్వాటెమాలలో రూ. 6 లక్షలు, మెక్సికోలో మరో రూ. 6 లక్షలు, సరిహద్దు దాటే ముందు మిగిలిన మొత్తాన్ని తీసుకున్నాడు. కానీ, నన్ను సురక్షితంగా అమెరికా చేర్చకుండా జైలు పాలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను మోసం చేసిన ఏజెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, యువత ఎవరూ డంకీ మార్గాన్ని ఎంచుకోవద్దని విజ్ఞప్తి చేశాడు. ఈ ఘటనపై కైథల్ ఎస్పీ ఉపాసన మాట్లాడుతూ, అమెరికా నుంచి బహిష్కరణకు గురైన యువకులను వారి కుటుంబాలకు అప్పగించినట్లు తెలిపారు. వారి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, వారిలో ఒకరికి నేరచరిత్ర ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. జింద్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులను కూడా ఇలాగే వెనక్కి పంపారని ఎస్పీ కుల్దీప్ సింగ్ వెల్లడించారు. డంకీ మార్గంలో విదేశాలకు వెళ్లడం తీవ్రమైన నేరం. ఇది మన సమాజ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. ఇలాంటి అక్రమ ప్రయాణాలు ఆర్థిక నష్టాన్ని కలిగించడమే కాకుండా, ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చిపెడతాయి. అనేక సందర్భాల్లో యువకులు శారీరక వేధింపులు, మోసాలు, చివరికి మరణాన్ని కూడా ఎదుర్కొంటున్నారని జింద్ ఎస్పీ కుల్దీప్ సింగ్ హెచ్చరించారు. విదేశాలకు వెళ్లాలనుకునే వారు చట్టబద్ధమైన మార్గాలను మాత్రమే ఎంచుకోవాలని ఆయన సూచించారు. యువతను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# వాణిజ్య ఒప్పందం దిశగా భారత్ - అమెరికా చర్చలు



- ఆసియాన్ సదస్సు వేదికగా సమాలోచనలు
- మార్కో రూబియోతో జైశంకర్ సమావేశం
- అటు యూఎస్‌లో జీన్ షాహీన్‌తో భారత్ రాయబారి భేటీ
- వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడి

**కౌలాలంపూర్, అక్టోబరు 27:** భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే దిశగా చర్చలు కొనసాగుతున్నాయి. భారత్ వస్తువులపై అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి రెండు వైపులా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథనయంలో మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత్ విదేశాంగ మంత్రి, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కీలక చర్చలు జరిపారు. మలేసియా వేదికగా ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలు జరుగు తున్నాయి. ఈ సమావేశాలకు ప్రధాని మోడీ గైర్హాజరయ్యారు.

మోడీ తరఫున భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మలేసియాకు వెళ్లారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను జైశంకర్ కలిశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు, ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులపై జైశంకర్- రూబియో చర్చించారు. ఈ మేరకు జై శంకర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు."ఈ ఉదయం కౌలాలంపూర్‌లో రూబియోని కల వడం ఆనందంగా ఉంది. ద్వైపాక్షిక సంబం ధాలతోపాటు ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిగాయి" అని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య కీలక చర్చలు జరిగినట్లుగా పేర్కొన్నారు. ఇంబంధించిన ఫొటోలను కూడా పంచుకున్నారు. ఆదివారం జైశంకర్ మలేసియా ప్రధానమంనరతి అన్వర్ ఇబ్రహీం, సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి సిహాసక్ ఫువాంగ్కెట్కియోలతో విడివిడిగా చర్చలు జరిపారు. ఇదిలా ఉంటే అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ర్యాంకింగ్ సభ్యురాలు జీన్ షాహీన్ సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం, ఇంధన భద్రత, చమురు, గ్యాస్ వాణిజ్యం గురించి చర్చించారు. ఇరు దేశాలకు సంబంధించిన కీలక చర్చలు జరిగినట్లుగా వినయ్ మోహన్ క్వానరాతా ఎక్స్‌లో తెలిపారు.

ఈ సందర్భంగా రష్యా- ఉక్రెయిన్ వివాదంపై భారత ప్రధాని మోడీ వైఖరిని రాయబారి క్వాత్రా స్పష్టంగా తెలియజేశారు.

మరోవైపు వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు బాగా పురోగమిస్తున్నాయని, రెండు వైపులా చాలా అంశాలపై కమ్యూనికేట్ అవుతున్నాయని, పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందం ఆసన్నమైందని సూచించారు.

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మనం చాలా దగ్గరగా ఉన్నట్లు భావిస్తున్నట్లు అగర్వాల్ తెలిపారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సుదీర్ఘంగా సాగుతున్నాయి. భారత్- అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశ కోసం ఇప్పటి వరకు ఐదు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం ముగింపునకు చాలా దగ్గరగా ఉంది. భారత్‌పై తొలుత 25శాతం సుంకాన్ని ట్రంప్ వేశారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25శాతం సుంకం విధించారు.

ఇలా మొత్తంగా భారత్‌పై 50శాతం సుంకం పడింది. అయితే రష్యాతో సంబంధాలు తెంచుకుంటే సుంకాలు తగ్గిస్తామని అమెరికా అంటోంది.

ప్రస్తుతం రష్యా దగ్గర చమురు కొనుగోలు తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోంది.

## పాక్- అఫ్ఘాన్ సమస్య పరిష్కరిస్తా

# మధ్యవర్తిత్వానికి సిద్ధం

## ఆసియాన్ సదస్సులో ట్రంప్



**కౌలాలంపూర్, అక్టోబరు 27:** పాకిస్థాన్- అఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని తానే పరిష్కరిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకొచ్చారు. మలేషియాలో జరిగిన ఆసియాన్ సదస్సులో ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య మళ్లీ వివాదం మొదలైందని విన్నాను. కానీ నేను దాన్ని చాలా త్వరగా పరిష్కరిస్తాను. వాళ్లిద్దరూ నాకు తెలుసు. మధ్యవర్తిత్వం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నా అని వ్యాఖ్యానించారు. వివాదాలను పరిష్కరించడం తనకు బాగా చేతనైన పని అని, దీని ద్వారా లక్షలాది ప్రాణాలను కాపాడగలనని ట్రంప్ చెప్పుకొచ్చారు. గతంలో భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడంలో తానే కీలకపాత్ర పోషించానని ట్రంప్ మళీ పాత పాటే పాడారు. ఇస్తాంబుల్ వేదికగా పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియాన్ సదస్సులో ప్రసంగించిన అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జపాన్ బయలుదేరి వెళ్లారు. టోక్యోలో ట్రంప్‌కు ఘనస్వాగతం లభించింది. జపాన్ ప్రధానమంత్రి సనాయి తకాచితో సమావేశమై, ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరుపనున్నారు. అనంతరం జపాన్- అమెరికా సదస్సులో పాల్గొననున్నారు.

# డిజిటల్ అరెస్టు.. అత్యంత భయంకర ముప్పు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆందోళన



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదరింపులకు గురిచేస్తూ.. భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపిఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరగాళ్లు విడియో కాల్స్ చేసి.. తాము పోలీసులమని బెదరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయ పెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

## షట్‌డౌన్‌తో 8 వేల విమానసర్వీసులకు ఎఫెక్ట్

### అమెరికాలో తీవ్రమవుతున్న రవాణా సమస్యలు



**వాషింగ్టన్,అక్టోబరు 27:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ షట్‌డౌన్‌తో వేల సంఖ్యలో విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ఈ షట్‌డౌన్‌తో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది విధులకు హాజరుకావడం లేదు. ఇది విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది. పలు విమానాశ్రయాల్లో దాదాపు 8 వేలకుపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. పలు విమానాలు రద్దైనట్లు తెలిసింది. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా చాలా చోట్ల ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది విధులకు హాజరుకావడంలేదు. ఫలితంగా అనేక ప్రాంతాల్లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది కొరత ఏర్పడింది. లాస్‌ఏంజిల్స్, కాలిఫోర్నియా, చికాగో, వాషింగ్టన్, న్యూజెర్సీలోని నెవార్క్ తదితర ప్రాంతాల్లో సిబ్బంది కొరత ఉన్నట్లు ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) తెలిపింది. ఫలితంగా దాదాపు 8వేలకు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు రానున్న రోజుల్లో సిబ్బంది కొరత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అమెరికా రవాణా మంత్రి శాన్ డఫీ వెల్లడించారు. దీంతో విమానాల ఆలస్యం, సర్వీసుల రద్దు మరింత ఎక్కువగా ఉండొచ్చని పేర్కొన్నారు. విమానాల ఆలస్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఉద్యోగి కాకుండానే అధికారి భార్యకు రెండేళ్లుగా జీతం

## రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చిన ఐటిడైరెక్టర్ నిర్వాకం



**జైపూర్, అక్టోబరు 27:** ఆమె అసలు సాఫ్ట్ వేర్ ఉద్యోగియే కాదు. అయినా రెండు టెక్ కంపెనీల్లో జాబ్. ఒక్క రోజు కూడా ఆఫీస్‌కు వెళ్లలేదు. అయినా ప్రతినెల ఠంచనుగా ఆమె అకౌంట్లలో జీతం పడించింది. ఇలా ఇంట్లో కూర్చునే రెండేండ్లలో ఏకంగా రూ.37 లక్షల 54 వేలు సంపాదించింది. ఇంజినీరింగ్, డిగ్రీ పట్టాలు ఉన్నా ఉద్యోగం ఎలా సంపాదించాలని చాలామంది నెలల తరబడి కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉంటారు.. అయినా ఆమె రెండు ఉద్యోగాలు ఎలా సంపాదించారనుకుంటున్నారా అంటే ఆమె భర్త రాజస్థాన్ ప్రభుత్వ ఐటీ శాఖలో డైరెక్టర్ కావడమే. ప్రద్యుమ్న దీక్షిత్ అనే వ్యక్తి రాజస్థాన్ ప్రభుత్వ రాజ్‌కాంప్ ఇన్ఫో సర్వీసెస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఒరియన్‌ప్రో సొల్యూషన్స్, ట్రీజెన్ సాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థలకు ప్రభుత్వ టెండర్లు దక్కేలా దీక్షిత్ చేశాడు. ప్రతిగా తన భార్య పూనమ్ దీక్షిత్‌కు ఉద్యోగం ఇవ్వాలని రెండు కంపెనీలను డిమాండ్ చేశాడు. ప్రతి నెల జీతం చెల్లించాలని ప్రతిపాదించాడు. దీంతో ఒరియన్‌ప్రో కంపెనీలో ఉద్యోగిగా, ట్రీజెన్ సాఫ్ట్‌వేర్‌లో ఫ్రీలాన్సింగ్ చేస్తున్నట్లుగా నకిలీ పత్రాలు సృష్టించాడు. ప్రతి నెలా అతడే నకిలీ అటెండెన్స్ సమర్పించేవాడు. ఇలా 2019 జనవరి నుంచి 2020 సెప్టెంబర్ వరకు పూనమ్ దీక్షిత్‌కు చెందిన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లలో జీతం రూపంలో రూ.37,54,405 జమ అయ్యాయి. ఇలా పెద్దమొత్తంలో లంచంగా సంపాదించాడు. ఈ తంతంగంపై రాజస్థాన్ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దీంతో న్యాయస్థానం ఏసీబీ విచారణకు ఆదేశించింది. అధికారుల దర్యాప్తులో భాగంగా ప్రద్యుమ్న దీక్షిత్ నకిలీ ఉద్యోగం వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

# షూవిసిరిన లాయర్‌పై ధిక్కార చర్యలకు సుప్రీం నో!



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఇటీవల షూ విసిరేందుకు ప్రయత్నించిన లాయర్‌పై కోర్టు ధిక్కార చర్యలు చేపట్టేందుకు అనుమతించేది లేదని సుప్రీంకోర్టు సోమవారం నాడు పేర్కొంది. ఈ విషయంపై సీజేఐ ఎలాంటి కేసు నమోదు చేయలేదని, లాయర్‌పై చర్యలు తీసుకోవడానికి సీజేఐ విముఖత చూపించారని తెలిపింది. లాయర్‌పై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కోర్టు ధిక్కార నోటీసు జారీ చేయడం వల్ల సీజేఐపై షూ విసిరిన లాయర్‌కు అనవసర ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని, ఈ ఘటన దానంతటదే సద్దుమణుగుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది. విష్ణుమూర్తి విగ్రహానికి సంబంధించిన ఒక కేసులో సీజేఐ వ్యాఖ్యలకు నిరసనగా రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ ఈనెల 6న ఆయనపై షూ విసిరేందుకు ప్రయత్నించారు. భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకుని బయటకు పంపారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ రాకేష్ కిషోర్ నినాదాలు చేశారు. కోర్టులో నినాదాలు చేయడం, షూ విసిరడం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని, అయితే దీనిపై చట్టం ప్రకారం ముందుకు వెళ్లడం అనేది సంబంధిత న్యాయమూర్తిపై ఆధారపడి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను పరిశీలిస్తామని కూడా తెలిపింది.

# సంక్షిప్తంగా..

## బాలీవుడ్ యువ నటుడు సచిన్ ఆత్మహత్య



**ముంబై, అక్టోబరు 27:** బాలీవుడ్‌లో విషాదం నెలకొంది. యువ నటుడు సచిన్ చాంద్‌వడే (25) ఆత్మహత్య చేసుకున్నారన్న వార్త అందరినీ షాక్‌కు గురి చేస్తోంది. ఈ ఘటన కొన్ని రోజుల క్రితం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలో ఉందిర్‌ఖేడ్‌లోని తన ఇంట్లో ఈ నెల 23న ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆయనను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో.. మరుసటిరోజు ఇంకో ఆస్పత్రికి తీసుకెళ్లాలనుకున్నా ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూనే సచిన్ ఈ నెల 24న మృతి చెందినట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణం తెలియాల్సి ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన సచిన్.. నటన పై ఆసక్తితో చిత్ర పరిశ్రమలోకి వచ్చారు. 'జాంతాఢా 2' వెబ్‌సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు.

## బ్రిటన్‌లో మరో సిక్కు యువతిపై లైంగిక దాడి


**లండన్, అక్టోబరు 27:** బ్రిటన్‌లో భారతీయ మూలాలున్న మహిళలపై జాత్యహంకార ప్రేరేపిత లైంగిక దాడులు పెరుగుతున్నాయి. గత నెలలో సిక్కు మహిళపై జరిగిన దారుణ ఘటన మరవక ముందే తాజాగా మరో 20 ఏళ్ల భారతీయ యువతిపై అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చింది. పశ్చిమ మిడ్‌లాండ్‌లోని వాల్సల్ ప్రాంతంలో ఈ దారుణం చోటు చేసుకోగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టారు. యూకే కాలమానం ప్రకారం శనివారం రోజు సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటన జరిగిన రోజే వాల్సల్ ప్రాంతంలో ఒక యువతిపై లైంగిక దాడి జరిగినట్లు వెస్ట్ మిడ్‌లాండ్స్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆపై దర్యాప్తు చేపట్టారు.

## మరణశిక్ష విధించినా సమ్మతమే :దర్శన్ తరపు న్యాయవాది



**బెంగళూరు, అక్టోబరు 27:** చిత్రదుర్గకు చెందిన రేణుకాచార్య హత్య కేసులో నిందితుడు దర్శన్‌పై ఉన్న ఆరోపణలపై విచారణ పూర్తి చేసి, మరణశిక్ష విధించినా సమ్మతమేనని ఆయన తరఫు న్యాయవాది సునీల్ ఉన్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. కారాగారంలో ఖైదీలకు ఇవ్వవలసిన కనీస సదుపాయాలను దర్శన్‌కు కల్పించలేదని వాదనలు వినిపించారు. దీనికి సంబంధించి 20 సార్లు బెయిలుకు అర్జీ వేసుకున్నా పరిగణనలోకి తీసుకోలేదని, కనీస సదుపాయాలు కల్పించాలని కోరినా పట్టించుకోలేదని తెలిపారు. విచారణ త్వరగా పూర్తి చేస్తే దానికి అనుగుణంగా శిక్షను అనుభవించేందుకు దర్శన్ సిద్ధంగా ఉన్నాడని చెప్పారు. వెన్నునొప్పి సమస్య తిరగబెట్టిందని, తనకు సైనేడ్ ఇస్తే తిని ఆత్మహత్య చేసుకుంటానని దర్శన్ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది.

## ఢిల్లీలో పెరుగుతున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం రోజు రోజుకు పెరుగుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతం వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జిటిబి నగర్‌లో 302, కశ్మీర్‌గేట్ ఐఎస్‌బిటి ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఎక్యూఐ నమోదైంది.

## తోబుట్టువుల అశ్లీల చిత్రాలతో బెదరింపులు: యువకుడి ఆత్మహత్య

**హర్యానా, అక్టోబర్ 27:** సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు ఓ యువకుడు బలయ్యాడు. తన తోబుట్టువులకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు పంపించి డబ్బులు డిమాండ్ చేయడంతో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫరిదాబాద్‌కు చెందిన రాహుల్ భారతి (19) అనే యువకుడికి రెండు వారాల క్రితం సైబర్ నేరగాళ్లు పలు చిత్రాలు పంపారు.

అందులో అతడి ముగ్గురు తోబుట్టువుల చిత్రాలు మార్ఫింగ్ చేసి ఉండడాన్ని చూసి షాక్‌కు గురయ్యాడు. నాటి నుంచి సైబర్ నేరగాళ్లు అతడికి పలుమార్లు కాల్ చేసి రూ.లక్షల్లో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బెదిరించారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# పోలీసులతోపాటు, జనం ముందుకు రావాలి

## పాతబస్తీ పెట్లబుర్జు సిఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిజిపి బి.శివధర్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణ దానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్త దానం చేయటానికి ముందు రావాలని రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పాతబస్తీ పేట్లబుర్జులోని సిఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డిజిపి బి.శివధర్‌రెడ్డి నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ముగ్గురి ప్రాణాలను రక్షించిన వారమవుతామని, పోలీసులతోపాటు ప్రజలు కూడ రక్తదానం చేయటానికి ముందుకు రావాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రతీ సంతవ్సరం ఎనిమిది వేల మంది చని పోతున్నారని, వారిలో చాలామందికి సకాలంలో రక్తం అందక పోవటం ఒక కారణమని ఆయన తెలియజేశారు. కోవిడ్ సమయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న వి.సి.సజ్జనార్ ఎన్నో సేవలు చేశారని, నగరంలో పెద్ద ఎత్తున రక్తదానం శిబిరాలను నిర్వహిం చటంపట్ల డిజిపి బి.శివధర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ దాతలను అభినందించారు.

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ మాట్లాడుతూ నగరంలోని అన్ని జోన్లలో పన్నెండు రక్తదాన శిబిరాలను నిర్వహించి 3,500 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగారక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. జంటనగరాలలోని అబిడ్స్ డివిజన్ కార్యాలయం, మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ (అంబర్‌పేట్), జయగార్డెన్ (పంజగుట్ట/బంజారా ఫంక్షన్‌హాల్) మాసాబ్ ట్యాంక్, పద్మశాలి భవన్ (సికిందరాబాద్), బషీర్ ఫంక్షన్‌హాల్ (సౌత్‌జోన్), కింగ్ క్లాసికల్ ఫంక్షన్ హాల్ (గుడ్డిమల్కాపూర్), సిఎఆర్ హెడ్‌క్వార్టర్స్ (పేట్లబూర్జు)లో సోమవారం రక్తదాన శిబిరాలను నిర్వహించారు.



రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డిజిపి బి.శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ విసి సజ్జనార్ తదితరులు

రక్త దానం చేసిన దాతలకు డిజిపి శివధర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి (క్రైమ్) ఎం.శ్రీనివాస్, జాయింట్ సిపి (లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి, డిసిపి స్పెషల్ బ్రాంచి కె.అపూర్వ రావు, ట్రాఫిక్ డిసిపి ఆర్.వెంకటేశ్వర్లు, సౌత్ వెస్ట్ జోన్ డిసిపి జి.చంద్ర మోహన్, ఉమెన్ సేఫ్టీ డిసిపి లావణ్య నాయక్ జాదవ్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, పలు బ్లడ్‌బ్యాంక్‌ల ప్రతినిధులు, డాక్టర్లు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో అవగాహన వారోత్సవాలు

## లోగో, టోల్‌ఫ్రీ నంబర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవగాహన వారోత్స వాలు సోమవారం ఘనంగా మొదల య్యాయి. బిఆర్‌కె భవన్‌లోగల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం ప్రధాన కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎం.జి గోపాల్ విజిలెన్స్ విభాగానికి సంబంధించిన లోగోతోపాటు టోల్ ఫ్రీ నంబర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి శిఖా గోయల్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నా రు. ఈ అవగాహన వారోత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయి. ఈ ఏడాది థీమ్ విజిలెన్స్ పేరిట అవగాహన వారోత్సవాలు జరపనున్నామని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డిజి డిజి శిఖా గోయల్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నంబర్ 14432కు తెలపవచ్చని ఆమె కోరారు. దీంతో పాటు ట్విటర్, ఇన్‌స్టాగ్రామం ఖాతాలను కూడా ఆమె ప్రారంభించారు. కాగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవగాహన వారోత్సవాల సందర్భంగా రూపొందించిన ప్రత్యేక వాల్ పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల తొలి వారంలో పిఎం కిసాన్ నిధులు జమ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా కేంద్రం ఇస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించిన ఆర్థిక సాయాన్ని నవంబరు మొదటి వారంలో విడుదల చేయనుంది. ఈ 21వ విడత పిఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాల్లో రూ.2000 జమ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రభుత్వం 4 నెలల వ్యవధిలో వాయిదా సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. గత వాయిదాను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వం తదుపరి అంటే 21వ వాయిదాను దీపావళి సందర్భంగా పీఎం కిసాన్ నగదు ఖాతాల్లో జమ చేస్తారని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. కాగా ఈ కిసాన్ యోజన పథకం కింద, ప్రతి సంవత్సరం రైతుల బ్యాంకు ఖాతాలో రూ.6 వేల ఆర్థిక సహాయం జమ చేస్తారు. సంవత్సరానికి 3 వాయిదాలలో కేంద్రం ఆ నగదును అందిస్తుంది. ఈ సంవత్సరం 20వ వాయిదాను ఆగస్టు 2వ తేదీన విడుదల చేశారు.

# ధర మద్దతు కింద పంటల కొనుగోలుకు అనుమతి ఇవ్వాలి

## కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధర మద్దతు పథకం కింద చేపట్టనున్న పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీ నుండి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ పథకంలో మొక్కజొన్న, జొన్న పంటలను కూడా చేర్చాలని సూచించారు. అలాగే తెలంగాణలో పెసర, మినుము పంటలు 100 శాతం, సోయాబీన్ పంటలను 50 శాతం వరకు కనీస మద్ధతు ధర కింద కొనుగోలు అనుమతి ఇవ్వాలన్నారు.

**తేమ శాతం ఎక్కువున్నా కొనుగోలు చేయాలి**

తెలంగాణలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తేమ శాతం ఎక్కువ ఉన్నా పత్తిని మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు మరో ప్రకటనలో తెలిపారు. తమ ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ట మద్ధతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చే వరకు రైతులు పత్తిలో తేమ శాతంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు పత్తిని అమ్ముకునేందుకు మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుకు తీసుకువచ్చే ముందు తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్‌లో నేరగాడి ఎన్‌కౌంటర్‌పై హెచ్‌ఆర్‌సిలో మరో ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో రియాజ్ అనే నేరగాడి ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో మరో ఫిర్యాదు అందింది. ఈ నెల 20వ తేదీన నిజా మాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఘటన జరగడం తెలిసిందే. అంతకు మూడు రోజుల ముందు రియాజ్ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి చంపడం విదితమే. దీని తరువాత మరో ముగ్గురిపైనా రియాజ్ కత్తితో దాడిచేయగా వారు తీవ్రంగా గాయపడ్డారు. వారంతా ప్రస్తుతం ఆసుపత్రుల్లో కోలుకుంటున్నారు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో రియాజ్‌కు కూడా గాయాల య్యాయి. ఈ గాయాలకు చికిత్స చేయించేందుకు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా ఎదురు తిరిగి, కానిస్టేబుల్ వద్ద వున్న తుపాకిని లాక్కుని కాల్పులకు యత్నించాడు. ఈ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో రియాజ్ హతమయ్యాడు. దీనిపై ఇది వరకే నిజామాబాద్ జిల్లా హక్కుల సంఘం తరపున రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు నమోదు కాగా తాజాగా సోమవారం నాడు రియాజ్ కుటుంబీకుల తరపున ఇంకో ఫి ర్యాదు వచ్చింది. రియాజ్ తల్లి, భార్య తరపున ఈ ఫిర్యాదు అందింది. కాగా ఈ ఫిర్యాదుపై స్పందించిన మానవ హక్కుల సంఘం దీనిపై డిజిపి నుంచి వివరణ కోరింది. నవంబర్ మూడవ తేదీ లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.



ఆటోలో ప్రయాణిస్తున్న కెటిఆర్, పక్కన కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

# ఉప ఎన్నికల్లో ప్రచార పోటీ

## ఆటో ఎక్కిన బిఆర్ఎస్.. బస్సెక్కిన కాంగ్రెస్

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచార పోటీ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్ ఆటో డ్రైవర్ల సమస్యపై సోమవారం ఆటో కార్మికులకు కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు ఆటో కార్మికులకు మద్దతుగా నిలిచారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో కేటీఆర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆటోలో ప్రయాణించారు. ఇంధన ధరల, భీమా, పర్మిట్ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అలాగే సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఎర్రగడ్డ ప్రాంతంలో ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఆటోలో ప్రయాణించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ ఆటో ప్రయాణానికి పోటీగా కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ బేగంపేట నుండి యూసుఫ్‌గూడ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ప్రయాణంపై ఆయన మాట్లాడారు. పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.




ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్‌కు ఫిర్యాదు చేస్తున్న అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, గణేష్ తదితరులు.

# బిఆర్ఎస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు, కేసులు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల కమిషన్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేయడంలో పోటీపడుతున్నాయి. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ర్యాలీని కాంగ్రెస్ శ్రేణులు అడ్డగించాయి. ఈ నేపథ్యంలోనే విషయాన్ని పోలీసుల, ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు గంటన్నర తరువాత ర్యాలీ ముందుకు కదిలింది. ఈ క్రమంలోనే అక్కడే ఉన్న కాంగ్రెస్ ప్రచార రథాన్ని కాలుస్తానంటూ అర్థంవచ్చేలా పెద్ది సుదర్శన్‌రెడ్డి సైగలు చేశారని కాం గ్రెస్ శ్రేణులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు పెద్ది సుదర్శన్‌రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ శ్రేణులు బహిరంగంగా అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తున్నాయంటూ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే గణేష్, అధికార ప్రతినిధి సామ రామ్మోహన్‌రెడ్డిలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆధారాలను అందించారు. మరోవైపు అధికారిక హోదాలో ఉన్న తెలంగాణ ప్రభుత్వ మీడియా డైరెక్టర్ కర్రి శ్రీరాం ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు బీఆర్ఎస్ నేతలు చిరుమల్ల రాకేష్, వాఉదేవరెడ్డి, సైదిరెడ్డి రిటర్నింగ్ అధికారి సాయిరామ్‌కు ఫిర్యాదు చేశారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మహిళల ఆర్థిక అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారవు అన్నారు. సోమవారం నాంపల్లి నుండి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆర్టీసీ బస్సులలో మహిళలతో ప్రయాణించారు. మహాలక్ష్మి స్కీం ద్వారా ప్రజలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారనే విషయం అమె అడిగి తెలుసుకొన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయని రేవంత్‌రెడ్డి పాలనలో సుభిక్షంగా ఉన్నామని వారు సంతోషం వ్యక్తం చేశారని ఆమె వివరించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఎక్కడికి వెళ్లాలన్న ఫ్రీగా వెళ్తున్నామని ఆఫీస్‌కు వెళ్లాలన్న కాలేజీకి వెళ్లాలన్న గుడికి వెళ్లాలన్న బంధువుల ఇంటికి వెళ్లాలన్న బస్సులో ఉచితంగా వెళుతున్నామని తనకు తెలిపారని ఆమె అన్నారు. మాకు ఈ పథకం ద్వారా చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారని అన్నారు.

# రైతు ఉత్పత్తి సంఘాలుగా సహకార సంఘాలు

## రాష్ట్రంలో 311 పిఎసిఎస్‌ల అప్‌గ్రేడ్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్‌లు) రైతు ఉత్పత్తి సంఘాలుగా (ఎఫ్‌పిఎస్) మారనున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ సహకార సంఘాలను దశలవారీగా రైతు ఉత్పత్తి సంఘాలుగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా 908 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉండగా, మొదటి విడతలో 311 సంఘాలను అప్‌గ్రేడ్ చేసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా మార్చుతున్నారు. ఒక్కో సంఘంలో దాదాపు 300 మందికి రైతులు సభ్యులుగా చేరి వాటా ధనం చెల్లించి కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి.

# విద్య, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజలకు పోషకాహారం ప్రాధాన్యతపై మరింత అవ గాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కళాభారతిలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు వేడుకలు నిర్వహించగా బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉండి పిల్లలు పోషకాహార లోపం బారిన పడకుండా చూసుకోవాలన్నారు. అందుకు తగ్గట్లు తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాల న్నారు. బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే చిన్నారులు శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని పేర్కొన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే కేంద్రం 21 వేల కోట్లు చిన్నారుల సంక్షేమానికి కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 52,000 మంది లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, వైద్యానికి జిల్లా కలెక్టర్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ప్రశంసించారు. నివేదికల ప్రకారం సంబంధిత శాఖ అధికారుల పనితీరుతో రాష్ట్రంలోనే మన జిల్లా ముందువరుసలో ఉందన్నారు.





అవగాహన లేకనే అనారోగ్య సమస్యలు వస్తాయని, ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ రోజు ఏదో ఒక టాబ్లెట్ వేసుకుంటున్నారని, ఇది తగ్గాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు అందిస్తానని ప్రకటించారు. పోషణ మాసోత్సవంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను అధికారులు వివరిం చారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ వెంకట రమణ, సిడిపివోలు,

# హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** పేద విద్యార్థులు చదువుకునే హాస్టళ్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూము లను అమ్మటాన్ని నిరసిస్తూ జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షుడు జి.అంజి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ ఆధ్వర్యం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో వేలాదిమంది విద్యార్థులతో కలసి భారీ ధర్నా, ర్యాలీ నిర్వ హించారు. ఈ ధర్నాను ద్దేసించి ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ ప్రభుత్వ భూ ములంటే ప్రజల ఆస్తు లని, వాటిని పేదల ఇళ్లకు, ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల నిర్మాణాలకు వినియోగించాలి తప్ప ప్రభుత్వం అమ్మటం సరికాదని హితవు పలికారు. రాష్ట్రంలో మూడు వందలకుపైగా ప్రభుత్వ హాస్టళ్లు ఉంటే ఒక్కటి కూడా సొంత భవనంలో లేదని, ప్రభుత్వానికి పేద విద్యార్థుల సంక్షేమంపై, విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచనే లేదని మండిపడ్డారు.



విద్యార్థుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

బిసి విద్యార్థుల కోసం 150 కాలేజీ హాస్టళ్లు, 240 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలని కోరారు. కార్య క్రమంలో బిసి యువజన సంఘం నాయకులు అనంత య్య, రాజేందర్, మోడీ రాందేవ్, కౌశిక్, శివ, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య వ్యసనం నుండి పుస్తక పఠనంలోకి మార్చాలి

## యువతకు మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు




కథాసంపుటిని ఆవిష్కరించిన మంత్రి కృష్ణారావు, నరసింహారెడ్డి, బాలాచారి, వెంకటదాసు, రాఘవరెడ్డి తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 27, ప్రభాతవార్త :** కవులు, రచయితలు, సాహితీవేత్తలు యువతను మాదకద్రవ్య వ్యసనం నుండి పుస్తకపఠనం వ్యసనం లోకి తీసుకువస్తేనే సమాజంలో సరైన మార్పు, చైతన్యం కలుగుతుందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పెద్దురి వెంకటదాసు రచించిన ప్రేమ చిగురించిన శుభవేళ కథా సంపుటికి అందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు. సమాజాన్ని మార్చేందుకు మరిన్ని గొప్పగొప్ప రచనలు చేయాలని వెంకటదాసుకు సూచించారు. అలాంటి రచనలను మీకు ఒక్కరూపాయి కూడా ఖర్చు కాకుండా అచ్చువేయించే బాధ్యత తనదని వాగ్దానం చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ, జి.వి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి లయన్ వి.వి.రాఘవరెడ్డి నేతృత్వంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, బైస దేవదాసు, పొత్తూరి సుబ్బారావు, మదన్‌మోహన్, పొత్తూరి విజయలక్ష్మి, వంశీరామరాజు, రాఘవరెడ్డి, ప్రముఖ వైద్యుడు డా. శ్రీనివాస్ కాశ, డా. పోరెడ్డి రంగయ్య తదితరులతో కలిసి పెద్దూరి వెంకటదాసు రచించిన ప్రేమ చిగురించిన శుభవేళ కథాసంపుటిని ఆవిష్కరించి శుభాభినందనలు తెలిపారు.

# బిఎస్‌సి(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల రేపు తుదిగడువు


## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న డిగ్రీ కాలేజీలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం(పిజేటిఏయు) అనుబంధ కాలేజీలో బిఎస్‌సి (హానర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ రేపటి(బుధవారం)తో ముగియనుంది. ఈ నెల 21 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించామని.. బుధవారం(అక్టోబరు 29)తో గడువు ముగుస్తుందని బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగుల సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులో ప్రవేశం కోసం ఇంటర్‌మీడియట్ (బైపీసీ గ్రూప్) దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణతతో పాటు, తెలంగాణ స్టేట్ టీజీ ఈఏపీసెట్-2025 పరీక్షలో అర్హత సాధించిన వెనుకబడిన తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ సెక్రటరీ సూచించారు. ఈ కోర్సులో చేరడానికి దరఖాస్తు చేసుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ 1,50,000.. పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2,00,000 మించకూడదని సూచించారు. ఈనెల 21 నుంచే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు ఆఫీస్ పని దినాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 040-23328266 నంబరులో హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# మహిళలను గౌరవించే సంప్రదాయం లేని బిఆర్ఎస్

## మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు మహిళలకు గౌరవం ఇచ్చే సంప్రదాయం లేదని మహిళ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలు అనేవి బిఆర్ఎస్ పార్టీకి ఫైనల్ పరీక్షలు లాంటివనీ ఆమె అభివర్ణించారు. బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజు రోజుకి దిగజారి పోతోందని ఆమె అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ లో చావు దెబ్బ తగిలిందని అన్నారు. మాగంటి గోపిచంద్ చనిపోయిన బాధ లో సునీత ఉంటే గృహిణిని ఎన్నికల బరిలో దించి తన స్వార్థ రాజకీయాల కోసం 'సానుభూతి'ని బిఆర్ఎస్ పార్టీ వాడుకుంటోంది. పిజెఆర్ చనిపోయాక ఆయన కుటుంబ సభ్యులు గతంలో కెసిఆర్ అపోయింట్మెంట్ కోసం గంటల తరబడి ఎదురుచూపులు తప్పలేదని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేలు చనిపోతే ఏకపక్షంగా ఎన్నికలు జరిగేవి, ఐతే బిఆర్ఎస్ పార్టీ పిజెఆర్ చనిపోయాక ఎన్నికలు తీసుకొని వచ్చిన నీచమైన పార్టీ మీదని ఆమె నిందించారు.




బిఆర్ఎస్ 10 ఏళ్ళు పాలన లో తెలంగాణ ప్రజలు చూశారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారని అన్నారు. తెలంగాణ భూమి పుత్రుడు బిసి బిడ్డకు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. రాష్ట్రం మొత్తం జూబ్లీహిల్స్ నియోజకవర్గం వైపు చూస్తున్నారని ఆమె తెలిపారు. 22 కేసులు ,పిడి యాక్ట్ ఉన్న సల్మాన్ ఖాన్ ను బిఆర్ఎస్ పార్టీ లోకి ఎలా తీసుకున్నారని ఆమె ప్రశ్నించారు.

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఉనికి ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. నాలుగు ముక్కలాట గా బిఆర్ఎస్ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ రాష్ట్రం ను ఎలా దోచుకున్నారో కవిత పూసగొచ్చినట్లుగా వివరించిందని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వల్ల మాగంటి సునీత పరువుపోయిందని ఆవేదన చెందారు. రాజకీయాలతో మాగంటి సునీతకు సంబంధం లేదని, బలవంతంగా జూబ్లీహిల్స్ అభ్యర్థి గా బరిలోకి దించారని అన్నారు.

# హైదరాబాద్ శివార్లలో 100 ఎకరాల్లో భారీ గోశాల

## రూ.157 కోట్లు మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు27:** హైదరాబాద్ నగరంలో నిరాదరణకు గురవుతున్న గోవులకు సురక్షిత ఆశ్రయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలో 100 ఎకరాల సువిశాల ప్రభుత్వ భూమిలో అతిపెద్ద,అత్యంత ఆధునిక గోశాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటీవల రూ. 157 కోట్లతో పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడంతో పనులు వేగవంతమయ్యాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ) ఆధ్వర్యంలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెజిసిఎల్) ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు గోశాల నిర్మాణానికి కేటాయించిన భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించి హెచ్‌ఎండీఏకు అధికారికంగా అప్పగించారు. ప్రస్తుతం అధికారులు ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే నిర్మాణ పనులు మొదలుకానున్నాయి.

# ఆర్టీఐ సమాచారం పోలీసులు సవ్యంగా ఇవ్వడం లేదు

## డిజిపికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం కింద కొందరు పోలీసులు తమ కు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిజిపి శివధర్ రెడ్డికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సహా ఇతర సభ్యులు సోమవారం నాడు డిజిపికి ఒక లేఖ అందజేశారు. పోలీసులు పౌరుల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించే విధంగా కిం దిస్థాయి అధికారులు, సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సభ్యులు డిజిపిని కోరారు. కొన్ని సందర్భాలలో పోలీసులు ఆర్టీఐ సమాచారం కూడా ఇవ్వడం లేదని, దీనిని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని వారు ఆరోపించారు, దీనిపై స్పందించిన డిజి పి పోలీసుల వల్ల పౌరులు ఇబ్బందులు ఎదుర్కొంటే కొత్తగా ఏర్పాటు చేసిన పోలీసు ఫిర్యాదుల విభాగాంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోలీసు వ్యవస్థలో సుపరిపాలన దిశగా ఫిర్యాదుల పట్ల స్పందించాల్సిన పద్దతులపై శిక్షణ చేబడతామని ఆయన తెలిపారు.

# 14వ అంతస్తు పైనుంచి దూకి ఐటీ ఉద్యోగి ఆత్మహత్య

**హైదరాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** చందానగర్‌లోని నల్లగండ్లలోని రాంకీ గెలాక్సీయా అపార్ట్‌మెంట్‌లోని 14వ అంతస్తు పైనుంచి దూకి శ్రీనివాసరావు (46) అనే ఐటీ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నారు. తన కుమారుడి ఆత్మహత్యకు కోడలు జ్యోతి కారణమని, ఆస్తులు రాయాలని వేధించడం వల్లే మానసిక ఒత్తిడికి గురై చనిపోయాడని మృతుడి తల్లి కమలమ్మ ఫిర్యాదు చేయగా, చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కాంగ్రెస్ గెలిస్తే రౌడీషీటర్లకు ప్రత్యేక కార్పొరేషన్

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు27:** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే రౌడీ షీటర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందేమోనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అనుమానం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయిందని, జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పక్కాగా ఈ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఎన్. రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదటి గ్యారంటీ జంట నగరాల్లోని రౌడీ షీటర్లపై కేసుల రెండో గ్యారంటీ ఎత్తివేత, మూడో గ్యారంటీ బెదిరింపులు, దౌర్జనాలపై కేసు నమోదు చేయకపోవడం, 4వ గ్యారంటీ వయసు పైబడిన రౌడీ షీటర్లకు నెలకు యాభై వేల రూపాయల పెన్షన్, 5వ గ్యారంటీ రౌడీ షీటర్ల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, భూకబ్జాలు, సెటిల్మెంటర్లకు ప్రత్యేక లైసెన్స్ జారీ ఆరో గ్యారంటీ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎటువంటి రాజ్యం కావాలన్నది జూబ్లీహిల్స్ ఓటర్లు నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో గన్ కల్చర్, హింస పెరుగుతుంటే, మరోవైపు కాంగ్రెస్ మజ్లీస్ పార్టీతో కలిసి శాంతిభద్రతలను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. శాంతిభద్రతల పరిస్థితులపై తాను ఇదివరకే డిజిపికి లేఖ రాశానని ఆయన గుర్తు చేశారు. చాదర్‌ఘాట్ ఘటన జరగక ముందే తాను ప్రభుత్వాన్ని హెచ్చరించానని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులను,ఉద్యోగులను, విద్యార్థులను, సామాన్యులను ఆదుకోవడం లేదని, చివరకు పోలీసులకూ రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అమర వీరుల పట్ల కూడా అన్యాయం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



# హాఫీజ్ పీర్ షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు27:** ఇటీవల అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్సీ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ మరణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. సోమవారం రాత్రి జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్ నగర్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సామాజిక సేవకుడు మైనారిటీ, మెజారిటీ మధ్యనే కాదు.. హిందూ ముస్లింలు కలిసి ఉండే ఒక మంచి వాతావరణాన్ని తీసుకొచ్చారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వారి మరణం ముస్లిం సోదరులకే కాదు, తెలంగాణకు తీరని లోటు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వారు చేసిన సేవలు మరువలేనివి, ఆయన లేకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు. అందుకే వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చా, మైనారిటీ సమస్యలను పరిష్కరించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. వారి సేవలను శాశ్వతంగా గుర్తించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, వారి ఆశయాలకు అనుగుణంగా మైనారిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

# కనిష్ట వ్యయం, గరిష్ట ప్రయోజనరీతిలో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

## సుందిళ్ల లింక్‌తో 12 శాతం మేరకు తగ్గనున్న ప్రాజెక్టు వ్యయం

## 15నుంచి 10కి తగ్గనున్న పంపుహౌజ్‌లు, నిడివి తగ్గనున్న సొరంగాలు, కాలువలు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరబాద్, అక్టోబరు 27,ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును కనిష్ట వ్యయంతో ఆర్థికంగా సాంకేతికంగా దీర్ఘకాలికంగా గరిష్ఠ ప్రయోజనం లభించేలా పునరుదనదరణ చేయడానికి సుందిళ్ల లింక్ వంటి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పరిశీలి స్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుందిళ్ళ అనుసంధానం చేసే కొత్త అలైన్‌మెంట్‌ను అధ్యయనం చేస్తున్నామని ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయాలలో రూ.1500 నుంచి రూ.1600 కోట్ల మేరకు తగ్గుతుందని నిపుణులు నిర్ధారించాని మొత్తం వ్యయంలో గరిష్ఠంగా 12శాతం మేరకు ఆదా చేసే అవకాశం ఉందని ఆయన వివరించారు. ప్రాణహిత చేవెళ్ళ పాత అలైన్‌మెంట్ బొగ్గునిక్షేపాలు ఉన్నచోటు నుంచి తీయడం జరిగిందని మంత్రి గుర్తుచేశారు. సుందిళ్ళ అనుసంధానంతో బొగ్గునిక్షేపప్రాంతాలు,బొగ్గు ఉత్పత్తికి భంగం కలుగకుండా నీటినితరలించడానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు.గోదావరి జలాలను తెలంగాణలోని ఎత్తైన భూములకు పర్యావరణ హితంగా, సాంకేతికపరమైన పటిష్టతో ఆర్థికవివేచనతో తరలించ డానికి తెలంగాణ ప్రభుత్వం సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకొనిపోతుందని చెప్పారు. తుమ్మడిహట్టి సుందిళ్ళ అనుసంధానం అనే సవరించిన ప్రతిపాదన పర్యావరణహితమైనదే కాకుండా ప్రత్యామ్నాయ ఆచరణ యోగ్యమైదని ఆయన అభిప్రాయపడ్డారు.సాంకేతిక ఆర్థిక పరమైన మూల్యాకన నిర్థారణ తుది అంకంకు చేరితే ఈ ప్రాజెక్టు మౌలిక వసతులనిర్మాణంతో సంభవించే గరిష్ఠ ప్రయోజన ఫలితాలు ప్రభుత్వం వెల్లడిస్తుందని అన్నారు. తుమ్మడిహట్టి బ్యారేజి నుంచి ఎల్లంపల్లికి 71 కిలోమీటర్లు తవ్వాల్సిన కాలువ మార్గంలో బొగ్గు నిక్షేపాలు ఉండటంతో టన్నెలింగ్ ప్రమాదకంగా ఉంటుందని ఖర్చుతో కూడుకొని ఉంటుదని నిపుణులు అంటున్నారని ఆయన తెలిపారు.కొత్త ప్రతిపాదన బొగ్గునిక్షేపాల ప్రాంతాలను తాకుండా ఆర్థికంగా సాంకేతికంగా పటిష్ఠమైన డిపిఆర్ సిద్ధంచేశామని తెలిపారు. అలైన్‌మెంట్ సుందిళ్ళవైపు మార్చడం వల్ల అనేక భౌగోళిక పర్యావరణ సమస్యలను నివారించే అవకాశం ఉందని తెలిపారు. పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సిన పరిమితులు కూడా చాలా తక్కువగా ఉంటాయని నిర్మాణం సులభతరంగా జరుపుకోవచ్చని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సాంకేతిక ఆర్థిక మెరిట్స్ ఆధారంగా మరోమారు సాధ్యాసాధ్యాలను నిర్దారణ చేయడానికి జియోలాజికల్ టోపోగ్రాఫికల్ సర్వేలను తాజాగా చేపట్టాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సుందిళ్ల అనుసంధానంతో 50శాతం భూసేకరణ వ్యయం తగ్గుతుందని పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సిన అవసరాలు కూడా అత్యధికంగా తగ్గుతాయని అన్నారు. పంపుహౌజ్‌లటన్నెల్ కాలువలు వంటి అనేకం తగ్గుతాయని తెలిపారు. గ్రావిటీ కాలువ 30 కిమి నుంచి 13కిమి తగ్గుతుందని సొరంగం 14కిమి నుంచి 10కిమి నిడివితో తవ్వేవెసులుబాటు ఉంటుందని వివరించారు. పంపుహౌజ్‌లు గతంలో రూపొందించిన ప్రణాళిక ప్రకారం 15 నిర్మించాల్సి ఉండాల్సి ఉండగా పది పంపుహౌజులతో పూర్తిచేయగలమని అన్నారు. 30 మెగావాట్ల సామర్థ్యంతో అక్సిలరీ స్టేషన్‌లు నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆదిత్యానాథ్ దాస్,ప్రిన్సిపల్ సెక్రటీ రాహుల్‌బొజ్జ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఇంజనీర్ ఇన్ చీప్ మహ్మద్ అమ్జెద్‌హుస్సేన్ పాల్గొన్నారు. అనంతరం మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ బ్యారేజిల పునరుద్దరణ కోసం ఎన్‌డిఎస్‌ఎ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించిన పునరుద్దరణ పనులపై కూడా సమావేశంలో చర్చజరిపారు. కాంట్రాక్టర్ ఎంపిక తదితర అంశాలు చర్చించారు. సీతారామాసాగర్, కాళేశ్వరం డిస్ట్రిబ్యుటరీ సిస్టమ్‌సమ్మక్క సారక్క బ్యారేజి పురగతిపై కూడా చర్చించారు.

# డిజిటల్ అరెస్టులపై సుప్రీం ఆగ్రహం

## దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న డిజిటల్ అరెస్ట్ మోసాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నామని ధర్మాసనం స్పష్టం చేసింది.



ఈ డిజిటల్ అరెస్ట్ మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది.
అందుకే ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది. కంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు భారత్ బయట నుంచి, ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్నాయని వివరించారు. విచారణ సందర్భంగా, హర్యానా ప్రభుత్వం స్పందిస్తూ అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేసింది. సంబంధిత ఇతర ఎఫ్ఐఆర్‌ల వివరాలు సమర్పించేందుకు వారం రోజుల సమయం కోరగా, ధర్మాసనం అనుమతించింది. ఈ క్రమంలో, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో నమోదైన డిజిటల్ అరెస్ట్ సంబంధిత ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతానికి అధికారికంగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని, కేవలం కేసుల వివరాలను రికార్డుల రూపంలో అందించాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నివేదికలు సమర్పించిన తర్వాత ఈ కేసుపై తదుపరి విచారణ జరగనుంది.

# కెనడాలో భారతీయులపై జాత్యహంకార దాడులు

**టొరంటో, అక్టోబరు 27:** కెనడాలో భారతీయులపై జాత్యహంకార దాడులు పెరుగుతున్నాయి. ఓక్‌విల్ నగరంలోని మెక్‌డొనాల్డ్స్ ఔట్‌లెట్‌లో భారతీయ ఉద్యోగిపై ఓ వ్యక్తి అత్యంత దారుణంగా జాత్యహంకార దూషణలకు పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి భారతీయ ఉద్యోగిని ఉద్దేశించి వెంటనే నీ దేశానికి తిరిగి వెళ్లిపో అసహ్యకరమైన భారతీయుడా అంటూ అనుచిత పదజాలంతో దూషించాడు. అక్కడే ఉన్న ఓ మహిళ అతడిని అడ్డుకుని ప్రశ్నించగా, ఆమెపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన దూషణలను కొనసాగించాడు. ఈ దృశ్యాలు కెమెరాలో రికార్డ్ అవ్వడంతో సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించాయి. ఈ వీడియోపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇది చాలా దారుణం. మా సమాజంలో ఇలాంటి వాటికి చోటు లేదు. ఆ ఉద్యోగి ధైర్యంగా నిలబడటం అభినందనీయమని ఒకరు వ్యాఖ్యానించారు. మరికొందరు మాత్రం, ఇది నిజమైన జాత్యహంకారమా? లేక యువత కేవలం రెచ్చగొట్టడానికి ఇలా ప్రవర్తిస్తున్నారా? అని సందేహం వ్యక్తం చేశారు. కెనడాలో భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు. ఈ నెల ప్రారంభంలోనే అంటారియో ప్రావిన్స్ చట్టసభ సభ్యుడు హార్‌దీప్ గ్రేవాల్‌పై ఇద్దరు వ్యక్తులు జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. హే టర్బన్ హెడ్, మీ ఇంటికి వెళ్లు. మీరంతా చనిపోవాలి అంటూ ఆయనపై విరుచుకుపడ్డారు. అలాగే ఇటీవల మిస్సిసాగాలోని ఓ చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో ఇండియన్ రాట్స్ అంటూ గోడలపై జాత్యహంకార రాతలు రాసిన ఫ్రెడా లూకర్ అనే 29 ఏళ్ల మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ తరహా ద్వేషపూరిత నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పీల్ రీజినల్ పోలీసులు (పీఆర్‌పీ) ప్రత్యేకంగా హేట్ క్రైమ్ యూనిట్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పరకామణి కేసుపై సిఐడి దర్యాప్తు



## హైకోర్టు ఆదేశం.. నిందితుడు రవికుమార్ ఆస్తులపై సమగ్ర దర్యాప్తునకు ఏసిబి డిజికి ఆదేశం

## లోక్‌అదాలత్ న్యాయమూర్తినీ వదలని కోర్టు

## గత టిటిడి ఛైర్మన్, అధికారులపైనా విచారణ జరపాలన్న జడ్జి

**తిరుమల, అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** మూడు సంవత్స రాల క్రిందట తిరుమల పరకామణిలో విదేశీకరెన్సీ చోరీజరిగిన కేసులో జరిగిన పరిణామలన్ని టిపై పూర్తిస్థాయిలో సమగ్రదర్యాప్తుకు హైకోర్టు ధర్మాసనం సిఐడిని ఆదేశించింది. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి ఆ తరువాత చోటుచేసుకున్న అంశాలపై, లోక్‌అదాలత్‌లో రాజీచేసు కోవడం వరకు అన్ని కోణాల్లోనూ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి డిసెంబర్ 2వతేదీకి గడువు విధిం చింది. అలాగే పరకామణిలో గుమస్తా అయిన సివి రవికుమార్ నిం దితుడు ఆస్తులపై దర్యాప్తుకు అవినీతి నిరోధకశాఖ(ఎసిబి)డిజికి ఆదేశా లిచ్చింది. ఈ కేసుతో సంబంధం ఉన్న గత టిటిడి ఛైర్మన్, అధి కారులు, పోలీసు అధికారులతోబాటు లోక్‌అదాలత్‌లో పరకా మణికేసు రాజీచేసిన న్యాయమూర్తిపై కూడా చర్యలు చేపట్టాలని హైకోర్టు సూచించడం సంచలనంగా మారింది. అత్యవసరంగా సిబిసిఐడితో విచారణకు ఆదేశించడంతో పరకామణి చోరీ వ్యవహా రంలో 'పెద్ద'లుగా వ్యవహరించి చేతివాటం చూపిన వారికి, అధి కారులకు చెమటలు పడుతున్నాయి. ఎటుపోయి ఈ కేసు విచారణ ఎక్కడకు దారితీస్తుందనే భయం గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. 2023లో పరకామణి చోరీ కేసులో తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసినా, ఆ తరువాత విచారణ చేయకుండా అడ్డుకున్న దెవరు?వారిపై ఎవరి ఒత్తిడి పనిచేసింది, లోక్‌అదాలత్‌తో రాజీకి ప్రోత్స హించిన అధికా రులు, గతబోర్డు పెద్దలెవరనేది ఇప్పుడు సిఐడి చేపట్టే విచారణలో వెలుగుచూడనున్న కీలక అంశాలు. తిరుమల తిరుపతిదేవస్థానం చరిత్రలోనే ఇలాంటి చోరీ కేసు నమోదుకాలేదు. ఆపైగా చోరీచేసిన గుమస్తా టిటిడి ఉద్యోగి కూడా కాకపోవడం మరో కొసమెరుపు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి కోట్లాదిమంది భక్తులు విశ్వాసంతో మొక్కుబడులుగా హుండీకి కానుకలు సమర్పిస్తారు. ఆ కానుకలను లెక్కించే పరకామణి భవనంలో అనధికార వ్యక్తికి ఎంతో బాధ్యత ఉన్న పరకామణిలో గుమస్తాగా నియమించి విధులు నిర్వర్తింపచేయడం కూడా పెద్ద తప్పిదంగానే తెలుస్తోంది. ఏకంగా ఆయన దేవునిసొమ్ము అనే పాపభీతి,భయం లేకుండా,నిర్భయంగా ఏకంగా 920 అమెరికన్ డాలర్లు చోరీ చేయడం,ఆపై 72వేల రూపా యలు విలువ మాత్రమేనని అప్పటి టిటిడి బోర్డుపెద్దలు, ఓ ఉన్న తాధికారి, పోలీసు అధికారులు కలసి సులభంగా కొట్టిపారే యడం ఇప్పుడు సంచలనం రేకెత్తిస్తోంది. తప్పుచేసిన వాడిని శిక్షించాల్సిన టిటిడి అధికారులు, పోలీసుశాఖ లోక్‌అదాలత్‌లో రాజీ ధోరణికి తీసుకెళ్ళడం ఎంతవరకు సరైందనే వాదనలు ఇప్పుడు అన్ని వర్గాల్లోనూ హాట్‌టాపిక్‌గా మారింది. టిటిడి ప్రస్తుత ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కూడా టిటిడి అనుమతిలేకుండానే చోరీ కేసులో పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమాం 'రాజీచేసుకోవడాన్ని తప్పుపట్టారు. హైకోర్టులో ఇదే అంశాన్ని తెలియజేస్తూ కౌంటర్ పిటిషన్ దాఖలు చేయడంతో ఇప్పుడు ఏం జరగనుందనేది పోలీసుశాఖలో భయంగొల్పిస్తోంది.ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ కౌంటర్‌దాఖలు చేసి కేసు రాజీలో తనకెలాంటి దురుద్దేశం లేదని పేర్కొనడం వెనుక అంతర్యమేమిటనేది కొందరు పోలీసు అధికారులు తప్పుపడుతున్నారు. టిటిడి పరిధిలోని అంశం గనుక బోర్డు, ఉన్నతాధికారులు ఆదేశాలు పాటించాలి. మరీ నేరం జరిగినా ఆయన ఫిర్యాదిదారుడుగా రాజీ చేసుకున్నాననడం ఎంతవరకు కరెక్ట్‌కూడా ఇప్పుడు సిఐడి విచారణలో తేలనుంది. సిఐడి డిసెంబర్ 2వతేదీకి ఇచ్చే దర్యాప్తు నివేదికలో పేర్కొనే సంచలన విషయాలపై పూర్వ టిటిడి ఉన్నతాధికారి, కొందరు పూర్వ పోలీసు అధికారుల ఉద్యోగాలకు కూడా ఇబ్బంది కలిగే అవకాశం లేకపోలేదు.

**దర్యాప్తు నిందితుడు రవికుమార్‌చుట్టూనే:** దేవునికి భక్తులు కానుకలుగా సమర్పించే కరెన్సీ నోట్లు, చిల్ల రనాణేలను టిటిడి పరకామణి భవనంలో లెక్కింపు చేస్తుంది. ఎంతో అమూల్యమైన ఈ వ్యవహారంలో బాధ్యతగా టిటిడి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్ స్థాయి అధికారులతో బాటు విజిలెన్స్ విభాగం పర్యవేక్షణ ఉంటుంది. విజిలెన్స్ విభాగం టిటిడి పరిధిలో ఉన్నా డిప్యూటేషన్‌పై పోలీసుశాఖ నుండి వచ్చే సిఐలు, డిఎస్పీ అధికారులు విధుల్లో ఉంటారు. వీరి కాలపరిమితి రెండేళ్ళు. టిటిడిలోకి వచ్చిన తరువాత డిప్యూటేషన్ అధికారులను తిరిగి వారి మాతృసంస్థలకు బదలాయించాలి. అయితే టిటిడిలో ఉన్న విఐ, ఏవిఎస్ఒ, విఎస్ఒల హోదా పరపతి, సామంతరాజుల్లా మందీమార్బలంతో సకలం జరిగి పోతూ రాజకీయపెద్దల అండతో ఏళ్ళతరబడి రకరకాల హోదాల్లో కాలం వెల్లబుస్తున్నారు. ఇలాంటి సమయంలో టిటిడిలో ఏదేని తప్పులు జరిగినా ఆ అదికారులదే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మరీ పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ వ్యవహారం ఇందుకు భిన్నంగా మారి, ఫిర్యాదిదారుడు తానే కావడంతో కేసు రాజీచేసుకునే అర్హత తనకుందని పిటిషన్‌లో పేర్కొనడం ఇప్పుడు రానున్న రోజుల్లో టిటిడి విజిలెన్స్ విభాగంలో ప్రక్షాళన తప్పదనేది కూడా చర్చమొదలైంది. పైగా టిటిడిలో ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగం పోలీస్ సిబ్బంది లేకపోవడం కూడా ఇలాంటి తప్పిదాలకు అవకాశం ఇచ్చినట్లేనని కొందరు ఉద్యోగులు వాదనలు. పరకామణిలో గుమస్తా అయిన సివి రవికుమార్ 2023ఏప్రిల్‌లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేసిన కేసు,ఎఫ్ఐఆర్, ఆ తరువాత దర్యాప్తు, అతను కూడబెట్టిన ఆస్తులు,కుటుంబసభ్యుల ఆస్తులు, బ్యాంక్‌ఖాతాలు, లోక్‌అదాలత్‌లో రాజీతో ఎవరెవరికి ఎంత మొత్తంలో లాభపొందారనేది సిఐడి నిగ్గుతేల్చాల్సిన కీలక అంశంగా మారింది.

# రెండేళ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మృతి

## కనీసం స్పందించని కాంగ్రెస్ సర్కార్: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు27:** మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య చేసుకున్న ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.వర్షిత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు. ఆమె కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గురుకులాలు ఎంతో వృద్ధి సాధించాయని చెప్పారు.కానీ కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల స్థాయి దిగజారిందని విమర్శించారు. రెండేండ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణాలపై కాంగ్రెస్ సర్కార్ కనీసం స్పందిం చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ మండి పడ్డారు. సానుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు.కరీంనగర్ జిల్లా హుజూరా బాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు వర్షిత (15) వంగర లోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురు కుల పాఠశాలలో పదోతరగతి చదువుతు న్నది. దీపావళి సెలవులకు వెళ్లిన వర్షిత ఈ నెల 23న తిరిగి పాఠశాలకు వచ్చింది. గత శుక్రవారం ఉద యం (ఈ నెల 24) పాఠశాల సిబ్బంది సెల్‌ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధిస్తు న్నారని, తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇక్కడ ఉండలేనని మొరపెట్టుకున్నది. దీంతో తల్లి దండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్న ట్టు బదులి చ్చారు. ప్రార్థనా సమయం కావడంతో విద్యార్థు లంతా బయటకు రాగా, వర్షిత కనిపిం చలేదు. దీంతో డార్మెటరీ హాల్‌కు వెళ్లి చూడగా చున్నీతో ఉరేసుకొని విగత జీవిలా కనిపించింది. కాగా, వర్షిత మృతదేహాన్ని కూడా అంబులెన్సులో కాకుండా ట్రాక్టర్లో తరలించడం తోటి విద్యార్థిను లతో పాటు అందరినీ కలచివేసింది. విద్యార్థినులు రోదిస్తున్న వీడియోను కేటీఆర్ పోస్టు చేశారు.

# ఫీజు బకాయిలు చెల్లించకపోతే యుద్ధమే

## ముఖ్యమంత్రికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్ పిజీ డిగ్రీ కాలేజీలు వచ్చే నెల 3వ తేదీ నుంచి నిర్వహించే నిరవధిక బంద్ పిలుపుపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. రాష్ట్రంలో చదువుతున్న 14 లక్షల విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరుతూ ముఖ్య మంత్రికి ఆయన లేఖ రాశారు. 'ఈ ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజ మాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు వచ్చిన అభ్యర్థులు అప్పులుచేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసు కోలేనివారు కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు. భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి పెండింగ్‌లో పడుతున్నారు' అని లేఖలో పేర్కొన్నారు. బిసిలు బలహీన వర్గా లు చదువుకోవద్దని కుట్ర దాగి ఉంది. ఫీజుల బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధం జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 'కృష్ణ లీల' మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత సురేష్ బాబు

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్ కి కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మాజీ సిబిఐ జే.డి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, యువతరం ఏది చేసినా ప్యాషన్ తో చేయమని చెబుతుంటాను. అలాంటి పాషన్‌తో వర్క్ చేస్తున్న దేవన్‌ని చూసిన తర్వాత ఎలాగైనా ఈ అబ్బాయిని సపోర్ట్ చేయాలనిపించింది. రామానాయుడు తెలుగు సినిమాకి చేసిన సేవలు అమోఘం ఆయన మూవీ మొఘల్. చదువుకున్న రోజుల నుంచి ఆయనతో నాకు మంచి అనుబంధం ఉంది. సురేష్ బాబు ఈ ట్రైలర్‌ని లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. రైటర్ కిరణ్ కుమార్ మాకు మంచి ఫ్రెండ్. ఆయన ఆలోచనలు చాలా బాగుంటాయి. ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్.నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, . అనిల్ చాలా అద్భుతంగా ఈ స్టోరీ ని రాశారు. చాలా పాజిటివ్ గా ఉంది. నిర్మాత జోష్ణకి బెస్ట్ విషెస్. దేవన్ హీరోగా డైరెక్టర్ గా వస్తున్నారు, చాలా పాషన్ తో తీశారు. తప్పకుండా సినిమాకి మంచి పాజిటివ్ రిజల్ట్ ఉంటుంది. ఈవెంట్ కి వచ్చి జెడికి థాంక్యూ. సినిమాకి పాజిటివ్ రిజల్ట్ ఉంటుంది. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. హీరో దేవన్ మాట్లాడుతూ, సురేష్ బాబుకి లక్ష్మినారాయణకి కృతజ్ఞతలు. సురేష్ బాబు గారు మాకు చాలా సపోర్ట్ చేశారు. అలాగే ఇండస్ట్రీలో చాలామంది పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. హానెస్ట్‌గా సినిమా తీస్తే అందరూ సపోర్ట్ చేస్తారని మా కృష్ణలీల సినిమా మరోసారి ప్రూవ్ చేసింది. కృష్ణ లీల ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ప్రేమంటే ఒక త్యాగం ప్రేమంటే ఒక యుద్ధం. మనం ప్రేమించిన వారి కోసం మనం ఎంత దూరం వెళ్తాం ఏ స్థాయి వరకు వెళ్తామనేది అసలైన ప్రేమ. ప్రేమ కోసం ఎన్ని త్యాగాలైనా



యుద్ధాలు అయినా చేస్తూనే ఉండాలి చివరిగా ప్రేమను గెలిపించడమే నిజమైన ప్రేమ. ఆ ప్రేమని కృష్ణ లీలలో చాలా వండర్ఫుల్‌గా థ్రిల్లింగ్ గా చూపించాం. ఈ సినిమాకి రండి. వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన అందరికీ థాంక్యూ.హీరోయిన్ ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ, సురేష్ బాబుకి, జెడి లక్ష్మీనారాయణకి హృదయపూర్వక కృతజ్ఞతలు. చాలా సిన్సియర్‌గా తీసిన సినిమా ఇది. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సినిమా తీశారు. దేవన్ చాలా హార్డ్ వర్క్ తో ఈ ప్రాజెక్ట్ ని మీ ముందుకు తీసుకు వస్తున్నాడు. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. నిర్మాత జ్యోత్స్న మాట్లాడుతూ, ఇది టీం వర్క్. మా నటీనటులు టెక్నికల్ టీం చాలా అద్భుతంగా వర్క్ చేశారు. దేవన్ చాలా అద్భుతంగా సినిమాని ముందుకు తీసుకెళ్లారు. ధన్య చాలా చక్కగా నటించారు. ఈ సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది.రైటర్ అనిల్ కిరణ్ మాట్లాడుతూ. ప్రేమనేది ఒక త్యాగం. ఒకరపట్ల మంచి భావం. ఇలాంటి గొప్ప లక్షణాల్లో ఎవరు కలిగి ఉంటారో వాళ్ళే ఈ ప్రేమ అనే ఫీలింగ్ ని మరొకరికి ఇవ్వగలరు. ఇందులో ప్రేమ కథ రెగ్యులర్ ఫార్మేట్ లో కాకుండా చాలా కొత్తగా ఉంటుంది. కచ్చితంగా ఈ జనరేషన్ పై ఈ ప్రేమ కథ చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. దేవన్ అద్భుతంగా నటించారు.చాలా హార్డ్ వర్క్ చేశారు. ఇక్కడికి సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.నటీనటులు: దేవన్, ధన్య బాలకృష్ణన్, వినోద్ కుమార్, పృధ్వి (పెళ్లి), రవి కాలే, తులసి, 7ఆర్ట్ సరయు, ఆనంద్ భరత్,సిబ్బంది:దర్శకత్వం : దేవన్, నిర్మాత : జ్యోత్స్న బ్యానర్: మహాసేన్ విజువల్స్ కథ,సంభాషణలు అనిల్ కిరణ్ కుమార్ జి డీవోపీ : సతీష్‌ముత్యాల,సంగీతం: భీమ్స్: సిసిరోలియో .

# వెంకీ అట్లూరి సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ రవీనా టండన్



వెంకీ కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్ లో వెంకీ అట్లూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా సెట్స్ మీద కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్‌లో వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న సినిమా సెట్స్ మీద ఉంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. ఐతే సినిమాలో బాలీవుడ్ ఒకప్పటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ నటిస్తున్నట్టు తెలుస్తుంది. రవీనా టాండన్ తెలుగు ఆడియన్స్‌కు సుపరిచితురాలే. బాలకృష్ణతో బంగారు బుల్లోడు, నాగార్జునతో ఆకాశవీధిలో సినిమాలు చేసింది రవీనా. అప్పట్లోనే తన గ్లామర్ తో తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకుంది. రవీనా టాండన్.. హీరోయిన్‌గా సినిమాలు చేయకపోయినా సినిమాలు, వెబ్ సీరీస్ లతో తన ప్రెజన్స్‌తో సర్ ప్రైజ్ చేస్తుంది. యష్, ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన కె.జి.ఎఫ్ 2లో నటించింది రవీనా టాండన్. .ఐతే ఇన్నాళ్లకు రవీనా మళ్లీ తెలుగు తెరపై కనిపించబోతుంది.

ఈ సినిమాలో ఆమె పాత్ర కూడా ఆడియన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. తొలిప్రేమ, సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో సక్సెస్ అందుకున్న డైరెక్టర్ వెంకీ అట్లూరి ఈసారి సూర్యతో మరో డిఫరెంట్ కథతో రాబోతున్నారు. ఈ సినిమాలో రాధికశరత్ కుమార్ కూడా మరో ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నారు.

మెగాస్టార్‌చిరంజీవి'మన శంకరవరప్రసాద్ గారు' ఫస్ట్ సింగిల్




మీసాల పిల్ల వైరల్ సెన్సేషన్, 36 మిలియన్ వ్యూస్‌తో గత 13 రోజులుగా ఇండియాలో నంబర్ 1 ట్రెండింగ్ మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ

# 36 మిలియన్ వ్యూస్‌తో 13 రోజులుగా ఇండియాలో నంబర్ 1 ట్రెండింగ్

చిత్రం ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లతో మెగాస్టార్ చిరంజీవి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ మెలోడీ ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మారడమే కాకుండా, తెలుగు పాటకు దేశవ్యాప్తంగా అరుదైన ఘనతను సాధించింది.విడుదలైన కొద్ది రోజుల్లోనే, మీసాల పిల్ల యూట్యూబ్ మ్యూజిక్ ఇండియాలో నంబర్ 1 స్థానానికి చేరుకుంది, వరుసగా 13 రోజులు అగ్రస్థానాన్ని కొనసాగించి 36 మిలియన్లకు పైగా వ్యూస్ సంపాదించింది. ఈ పాట పాన్‌ఇండియా సంచలనంగా మారింది, నేషనల్ మ్యూజిక్ స్టేజ్ పై తెలుగు సినిమాకు ఇది ప్రౌడ్ మూమెంట్.మన శంకర వర ప్రసాద్ గారు పండుగ వాతావరణంలో కుటుంబ భావోద్వేగాలు, వినోదం, నాస్టాల్జియాతో నిండిన ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది.'మీసాల పిల్ల' పాట చిరంజీవి టైమ్‌లెస్ చార్మ్, అద్భుతమైన డాన్స్ మూవ్స్, హ్యూమర్ తో ఆకట్టుకుంటోంది. ఇందులో హీరోయిన్‌గా నటించిన నయనతారతో ఆయన కెమిస్ట్రీ కొత్తదనాన్ని తీసుకొచ్చింది.ఈ పాటలోని ఎనర్జిటిక్ బీట్‌లు సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో అద్భుతంగా సమకూర్చారు. ఉదిత్ నారాయణ్, శ్వేతా మోహన్ వోకల్స్ పాటకు నాస్టాల్జిక్ టచ్ ఇచ్చి అందరికీ ఒకేలా కనెక్ట్ అవుతోంది.

ఈ పాటలోని క్యాచీ హుక్ స్టెప్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానులు పెద్ద ఎత్తున రీ క్రియేట్ చేస్తున్నారు.విక్టరీ వెంకటేశ్ ఈ చిత్రంలో పూర్తి స్థాయి కీలక పాత్రలో కనిపించనుండటం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని భారీ సెట్‌పై వేగంగా సాగుతోంది.

సాహూ గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

# 'జటాధర 'ఖచ్చితంగా గ్రేట్‌ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: శిల్పా శిరోద్కర్



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

బ్రహ్మ తర్వాత ఈ సినిమాతో మళ్లీ తెలుగులోకి వస్తున్నాను. చాలా ఆనందంగా ఉంది. ఇందులో శోభ అనే క్యారెక్టర్ కనిపిస్తాను. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. తనకి డబ్బంటే అత్యాశ. ఎలాగైనా సరే రిచ్ అయిపోవాలి అనుకునే క్యారెక్టర్. సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది.ఈ క్యారెక్టర్ ప్లే చేయడం చాలా చాలెంజింగ్ గా అనిపించింది.జటాధరతో రీఎంట్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది.

**సుధీర్ బాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సుధీర్ బాబుతో కలిసి వర్క్ చేయడం మంచి ఎక్స్పీరియన్స్. ఈ జనరేషన్ యాక్టర్స్ నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. సుదీర్ బాబుచాలా డెడికేషన్ తో ఈ ప్రాజెక్టు చేశారు. తన 100 ఎఫర్ట్ పెట్టారు. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.

**జటాధర ఎలాంటి సినిమా?**

ఇది మంచి సూపర్ నేచురల్ థ్రిల్లర్. స్టన్నింగ్ విజువల్స్ ఉంటాయి. ఎమోషన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. మంచి మ్యూజిక్ ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా ఇది. ఖచ్చితంగా ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**వెంకట కళ్యాణ్ అభిషేక్ డైరెక్షన్ గురించి?**

వెంకట్ అభిషేక్ చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్స్. యాక్టర్స్ నుంచి ఏం కావాలో వాళ్ళకి తెలుసు. ప్రతి యాక్టర్ నుంచి మంచి పెర్ఫార్మెన్స్ ని రాబట్టుకున్నారు.

**హిందీలో ఎలాంటి రెస్పాన్స్ ఉంది?**

సినిమా కోసం తెలుగు హిందీ అన్నిచోట్ల చాలా క్యూరియస్ గా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 7న ఖచ్చితంగా ఒక అద్భుతమైన సినిమాని చూడబోతున్నారు.

**మీకు ఇష్టమైన జానర్, డ్రీం రోల్?**

నాకు రొమాంటిక్ కామెడీలు ఇష్టం, మంచి సినిమాలు చేయడమే నా డ్రీం.

# '12ఎ రైల్వే కాలనీ' నవంబర్ 21న రిలీజ్



అల్లరి నరేష్ నటించిన యూనిక్ థ్రిల్లర్ '12ఎ రైల్వే కాలనీ' ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో గుర్తింపు తెచుకున్న డాక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి షోరన్నర్‌గా వ్యవహరిస్తూనే కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ప్రతిష్టాత్మక శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రంలో నాని కాసరగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనే ఎడిటర్.ఈరోజు ఈ చిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. 12ఎ రైల్వే కాలనీ నవంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా బిగ్ స్క్రీన్‌లలోకి రానుంది. ఆ వారంలో బిగ్ రిలీజెస్ ఏవీ లేకపోవడంతో ఈ చిత్రంకు బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఎడ్వాంటేజ్ కానుంది.రిలీజ్ డేట్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫోజ్‌లో డ్యాన్సర్స్ గ్రూప్‌తో కలిసి కనిపిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన స్పెషల్ వీడియో ఆకట్టుకుంది.ఈ సినిమా టైటిల్ టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అల్లరినరేష్ ఈ చిత్రంలో డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను పోషిస్తున్నారు. పొలిమేర సిరీస్‌లో ఆకట్టుకున్న డాక్టర్ కామాక్షి భాస్కర్ల ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు.కుశేంద్ర రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.విడుదల తేదీని ప్రకటించడంతో, మేకర్స్ త్వరలో ప్రమోషనల్ కాంపైయన్‌ని వేగవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు.నటీనటులు: అల్లరి నరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, సాయికుమార్, వైవాహర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్‌కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి.సాంకేతిక సిబ్బంది:బ్యానర్: శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌నిర్మాత: శ్రీనివాస చిట్టూరి, సమర్పణ: పవన్ కుమార్‌కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్,షోరన్నర్: డాక్టర్ అనిల్ విశ్వనాథ్‌ఎడిటర్,డైరెక్టర్: నాని కాసరగడ్డ, డిఓపి: కుశేందర్ రమేష్ రెడ్డి,సంగీతం: భీమ్స్ సిసిరోలియోవిఎఫ్ఎక్స్: త్రివేణి కాసరగడ్డ (నియో స్టూడియోస్)సౌండ్ డిజైన్: రఘునాథ్‌డిఐ: అన్నపూర్ణ స్టూడియోస్,కలరిస్ట్ : రఘు తమ్మారెడ్డిసౌండ్‌మిక్స్ ఇంజనీర్: కృష్ణ రాజ్ .

# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' నుంచి అందమైన ఫిగరు నువ్వా సాంగ్ రిలీజ్



హీరో నాగశౌర్య కంప్లీట్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్‌బాయ్ కార్తీక్‌లోపవర్‌ఫుల్ పాత్రలో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేష్) దర్శకత్వంలో శ్రీ వైష్ణవిఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి. టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా అందమైన ఫిగరు నువ్వా సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. హారిస్ జయరాజ్ రొమాంటిక్ ఫుట్ ట్యాపింగ్ నెంబర్ గా కంపోజ్ చేశారు. కృష్ణకాంత్ ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. శ్రీధర్ సేన, ప్రియా జెర్సన్ వోకల్స్ మరింత మెలోడీని యాడ్ చేశాయి. సాంగ్‌లో నాగ శౌర్య, విధి కెమిస్ట్రీ అదిరిపోయింది. ఈ సాంగ్‌కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈచిత్రంలో సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. రామాంజ నేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, నరేష్ వీకే, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ నెల్లూలు


# ట్రాలాలా ప్రొడక్షన్ నెం.2గా 'మా యింటి బంగారం ' ప్రారంభం

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.2గా ప్రారంభమైన 'మా ఇంటి బంగారం ' ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.2గా మా ఇంటి బంగారం'ను సగర్వంగా ప్రారంభించినట్లు అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ ఏడాది బ్యానర్ నుంచి వచ్చిన 'శుభం'సినిమా బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. 'మా ఇంటి బంగారం సినిమాలో సమంత, దిగంత్, గుల్షన్ దేవయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి సమంత, రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరు నిర్మాతలు. ఓ బేబి వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా ఇది. ఈ చిత్రానికి ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా... సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. సీతా మీనన్. వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. పల్లవి సింగ్ కాస్ట్యూమర్, ఉల్లాస్ హైదర్ ప్రొడక్షన్ డిజైనర్, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్‌చేస్తున్నారు.సన్నిహితులు, శ్రేయోభిలాషుల ఆత్మీయ కలయిక, ఆశీర్వాదాలతో సినిమా ప్రారంభమైంది. మూవీ ఫస్ట్ లుక్‌ను గమనిస్తే గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా అనిపించింది. అద్భుతమైన యాక్షన్ బ్యాంగ్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తామని ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభమైందని, మరిన్ని వివరాలను తెలిజేస్తామని మేకర్స్ పేర్కొన్నారు.



# 'సంతాన ప్రాప్తిరస్తు' మ్యూజికల్ హిట్ అవుతుంది సాంగ్ లాంచ్ ఈవెంట్ లో ప్రొడ్యూసర్ సురేష్ బాబు

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు "సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ సినిమా నుంచి తెలుసా నీ కోసమే లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు అతిథిగా రిలీజ్ చేశారు. "ఆయ్", "సేవ్ ది టైగర్స్ "వంటి సక్సెస్ ఫుల్ ప్రాజెక్ట్స్ కు వర్క్ చేసిన టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ తెలుసా నీ కోసమే. పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్



అందించగా.. అర్మాన్ మాలిక్ మనసుకు హత్తుకునే పాడారు. ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్ లో.. స్క్రీన్ ప్లే రైటర్‌షేక్ దావూద్. జి. మాట్లాడుతూ, జనాభాలో భారత్ చైనాను దాటేసింది. మనది ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం. మరోవైపు ఐవీఎఫ్, ఫర్టిలిటీ సెంటర్స్ చాలా పెరిగాయి. ఎందుకు అనే పాయింట్ ను డిస్కస్ చేస్తూ ఎంటర్ టైనింగ్ వే లో రాసుకున్న స్టోరీ ఇది. 'సంతాన ప్రాప్తిరస్తు' మంచి ఎంటర్ టైనింగ్ మూవీ. మీరంతా ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. ఈ చిత్రంలో మంచి వినోదం ఉంటుందని మేమంతా గట్టిగా చెప్పగలం. మా సినిమాకు మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.వప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అత్యధిక జనాభా ఉన్న మన దేశంలో పెద్ద సంఖ్యలో ఫర్టిలిటీ సెంటర్స్ ఉన్నాయి. ఈ పాయింట్ నుంచే కథ మొదలైంది. పిల్లలు పుట్టకపోవడం అనేది బిజీ లైఫ్ లో ఉన్న సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్‌గానీ ఇతర ప్రొఫెషన్స్‌లో ఉన్న వాళ్ల జీవితాల్లో పెద్ద సమస్యగా మారింది. ఆయనకు టీజర్, ట్రైలర్ చూపించాం. "సంతాన ప్రాప్తిరస్తు సినిమా కాంటెంపరరీగా ఉంటూ ఎంటర్ టైన్ చేస్తుంది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది. తెలుసా నీ కోసమే బ్యూటిఫుల్ సాంగ్, కథలోనుంచి వచ్చిన పాట ఇది. తప్పకుండా ఛాట్ బస్టర్ అవుతుంది. డైరెక్టర్ సంజీవ్ సిన్సియర్‌గా వర్క్ చేస్తారు. ఏబీసీడీ మూవీ నుంచి మేము కలిసి ట్రావెల్ చేస్తున్నాం. ఈ కథకు మంచి హీరో కావాలని చాలా రోజులు చూశాం. మాకు విక్రాంత్ దొరికాడు.నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, 'సంతాన ప్రాప్తిరస్తు'టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా.ఆయన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ నుంచి ప్రొడ్యూసర్‌గా మారారు. సినిమా అంటే ఎంతో ప్యాషన్ తో ఉంటారు. ఆయన ఎఫర్ట్స్ ఎప్పుడూ ఫెయిల్ కాలేదు. 'సంతాన ప్రాప్తిరస్తు' సాంగ్స్ చాలా బాగున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ కు కంగ్రాట్స్. ఈ సినిమా మంచి మ్యూజికల్ హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# బొమ్మలతో అంతర్జాతీయ గుర్తింపు



సరైన శిక్షణ దొరకలేదు. తగిన అవకాశం దక్కలేదు. ఇలా ప్రతిదానికీ కారణాలు వెతుక్కునే వాళ్లకి షాలినీ గుప్తాని చూపించాలి. అందరూ సందిగ్ధంలో ఉన్న సమయంలో ఆమె తనను తాను తీర్చిదిద్దుకుంది. అంతర్జాతీయ గుర్తింపుని సాధించింది. ఇంతకీ ఆమెవరు? ఏం చేసిందంటే...

2020 లాక్డౌన్ దీనికితోడు కరోనా భయం. దీంతో అందరూ ఇంటికే పరిమితమయ్యారు. కానీ ఖాళీగా భయపడుతూ కూర్చోవడం నచ్చలేదు షాలినీకి. అందుకే ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకుంది. ఈమెది రాజస్థాన్‌లోని అల్వార్. తనకు బొమ్మలు గీయడమంటే ఇష్టం. కానీ ఎక్కడా శిక్షణ తీసుకోలేదు. లాక్‌డౌన్‌లో దానిపై దృష్టి పెట్టింది. ఆన్‌లైన్‌లో నిపుణుల వీడియోలు చూస్తూ పోర్‌ట్రెయిట్‌లు గీయడం సాధన చేసింది. ఓ వైపు చదువుకుంటూనే హాబీనీ కొనసాగించింది. కొద్దిరోజుల్లోనే పట్టు సాధించిన షాలిని జాతీయ, అంతర్జాతీయ ప్రముఖుల బొమ్మలు గీసింది. వాటిని సోషల్‌మీడియాలో ఉంచడమే కాదు, దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లనూ పెట్టంది. వాటికి ఫాఓయర్లు పెరగడమే కాదు.. ప్రముఖుల నుంచీ ప్రశంసలొచ్చాయి. యూనియన్ మినిస్టర్ భూపేంద్ర యాదవ్, రాజస్థాన్ అటవీశాఖ మంత్రి సంజయ్ శర్మ ఆమె చిత్రాలను స్వయంగా మెచ్చుకున్నారు. దీంతో ఆమె వేసే పోర్‌ట్రెయిట్‌లకు ఆదరణ బాగా పెరిగింది. దేశీయంగానే కాదు, విదేశాల నుంచీ ఆర్డర్లు మొదలయ్యాయి. నా కోరిక చెప్పినప్పుడు అమ్మ ప్రోత్సహించింది. అందుకే ఉత్సాహంగా చిత్రాలు గీయడం మొదలుపెట్టా. ఒక్కోటీ వేయడానికి 45 రోజుల వరకూ పడుతుంది. కొంత మొత్తం తీసుకుని వీటిని వేసిస్తా. అందరూ మెచ్చుకుంటోంటే ఆనందంగా అనిపిస్తోంది. నా స్ఫూర్తితో మరికొందరు తమకు నచ్చింది చేసినా చాలు. తల్లిదండ్రులూ మా అమ్మలా పిల్లల ఆసక్తులను గమనించి వాళ్లు కోరుకునే క్రియేటివ్ రంగంలో ప్రోత్సహించాలి అంటోంది 24 ఏళ్ల షాలిని. ఆలోచించాలే కానీ కష్టకాలంలోనూ అవకాశాలను దక్కించుకోవచ్చు అన్న పాఠం ఈ అమ్మాయి ప్రయాణం ద్వారా నేర్చుకోవచ్చు అంటే అతిశయోక్తి కాదేమో కాదూ. ▫

# దివ్యాంగులు, అనాథలకు ఆశ్రయం కల్పిస్తూ..



**28 ఏళ్లకే మూడు ఓపెన్ హార్ట్ సర్జరీలు జరిగినామెకు. ఇంకొకరైతే భవిష్యత్తు గురించిన బెంగతో కాలం గడిపేవారేమో! కానీ, హైమావతి పాతిన అలా కాదు. సేవ వైపు అడుగులు వేశారు. ఇప్పటికే 'కేర్ అండ్ లవ్' సంస్థ ద్వారా మానసిక దివ్యాంగులు, అనాథలకు ఆశ్రయం కల్పిస్తున్న ఆమె... తాజాగా 'హర్ సేఫ్' సంస్థను ప్రారంభించి మహిళా సాధికారత దిశగా కృషి చేస్తున్నారు. ఆంత్రప్రెన్యూర్గా, ఫిలాంత్రపిస్టా రాణిస్తున్నారు. ఆ ప్రయాణం తెలుసుకుందాం..**

కాలం అనుకోని సవాళ్లను ఇవ్వొచ్చు. కానీ, వాటిని జయించి ముందుకెళ్తేనే ఏదైనా సాధించగలం అని నమ్ముతాను. మా సొంతూరు శ్రీకాకుళం జిల్లా, పొందూరు. నా పన్నెండో ఏట గుండె సంబంధిత సమస్యలున్నట్లు వైద్యులు నిర్ధారించారు. 28ఏళ్లు వచ్చేసరికి మూడు హార్ట్ సర్జరీలు జరిగాయి. డిప్రెషన్‌కి వెళ్లా. కానీ, ఎన్నాళ్లు... జీవితానికి ఓ అర్థాన్ని సృష్టించుకోవాలనుకున్నా, సర్జరీ సమయంలో 'ఇక నేను బతకను అనుకున్నా. ఒకవేళ బతికి బయటపడితే ఎవరికైనా సాయం చేయాలని నిర్ణయించుకున్నా. కోలుకున్నాక... ఏం చేద్దాం అని ఆలోచిస్తున్నప్పుడు మానసిక దివ్యాంగుల గురించి తెలిసింది. ఆహారం దగ్గరపెట్టినా కూడా తమంత తాము తినలేని పరిస్థితి వారిది ఇలాంటి వాళ్లకు సాయం చేయాలనుకున్నా. అలా 14ఏళ్ల క్రితం మానసిక దివ్యాంగులు, అనాథలకోసం విశాఖపట్నంలో 'కేర్ అండ్ లవ్' హోమ్‌ని ప్రారంభించారు. బ్లడ్ క్యాన్సర్ ఉన్న ఓ పాప గురించి తెలిసింది. చికిత్సకి రూ. 45"లక్షలు ఖర్చవుతాయన్నారు వైద్యులు. నిరుపేద కుటుంబం వాళ్లది. అప్పటికి నేను ఉద్యోగం చేయట్లేదు. భర్త, అమ్మానాన్నల సాయంతో సంస్థను నడిపిస్తున్నా. తనికి రూ. లక్ష దాకా మాత్రమే ఇవ్వగలిగాను. అప్పుడనిపించింది. నేను కూడా సంపాదిస్తే, ఇంకా ఇచ్చేదాన్ని కదా అని దాంతో వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నా. మావారు కూర్మారావు సాయంతో యూఎస్ వ్యాపారం ప్రారంభించాను. అలా వచ్చిన డబ్బు, స్థానిక దాతల సాయంతో సంస్థను నడిపిస్తున్నా. ప్రస్తుతం 200 మంది పిల్లలు సాయం పొందుతున్నారు. 25 మంది దాకా పూర్తి సమయంలో హోమ్‌లోనే ఉంటారు. వాళ్లకు వైద్యం ఆహారం విద్య నివాసం. వంటి సౌకర్యాలు కల్పిస్తున్నా. ఇదొక్కటే కాదు. మొదట్లో నలుగురు పిల్లల్ని దత్తత తీసుకుని వాళ్లకు నెలనెలా స్పాన్సర్‌షిప్ ఇచ్చి ఇంజినీరింగ్ వరకూ చదివించా. ఊళ్లో ఎవరికి అనారోగ్య సమస్యలు ఉన్నా చేతనైనంత సాయం చేస్తుంటా. నా భర్త, అమ్మ లక్ష్మి, నాన్న పిఎస్.రావు వద్దతు లేకపోతే ఇదంతా అసాధ్యం అనిపిస్తుంటుంది.



**హర్ సేఫ్'తో...**మూడో ఓపెన్ హార్ట్ సర్జరీ సమయంలో వాడిన మందుల వల్ల నాకు అనారోగ్య సమస్యలు వచ్చాయి. హిమోగ్లోబిన్ స్థాయులు పడిపోయేవి వీటన్నింటి నుంచీ కోలుకునేందుకు జీవనశైలి. మార్చుకున్నా ధ్యానం, వ్యాయామం.. తాత్కాలిక చేశా. నిజానికి 30, 40ల్లోకి అడుగుపెట్టిన మహిళల రక్తహీనత, హార్మోన్లలో మార్పులు, కాల్షియం లోపం... వంటి సమస్యలు చుట్టుముడతాయి. అలాంటి వారికి సాయమందించాలనే సంకల్పంతో 'హర్ సేఫ్' ప్రారంభించా క్షేత్రస్థాయి నుంచి చేయాలనుకున్నా. రోడ్డు పక్కన నివసించే మహిళలకీ, మతిస్థిమితం లేని వారికీ దుస్తులు, శానిటరీ ప్యాడ్స్, సరకులు, మల్టీ విటమిన్ ట్యాబ్లెట్‌లు అందజేస్తున్నా. టెన్త్‌తో చదువు ఆపేసిన మహిళలు, గృహిణులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, వీడియో ఎడిటింగ్ వంటివి నేర్పిస్తున్నా. మానసిక దివ్యాంగుల్లో... కొంచెం మెరుగ్గా ఉన్నవాళ్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నా 'హర్ సేఫ్' పేరుతో శానిటరీ ప్యాడ్లు తయారుచేయించా. త్వరలోనే వాటిని హైస్కూల్ విద్యార్థినులకీ, మురికివాడల్లోని అమ్మాయిలకూ పంపిణీ చేయనున్నాను. అన్ని దగ్గరు నేనే చేయాలన్నది నా కోరిక. అందుకే, ఏడాదిక్రితం మన దేశానికి తిరిగొచ్చా. ఇక్కడే ఏదైనా వ్యాపారం ప్రారంభించండి, ఆ సంపాదనతో సమాజానికి సేవ చేయాలని అనుకుంటున్నారా. అందుకు ఆర్థిక స్వేచ్ఛతోపాటు, ఏ పరిస్థితినైనా ఎదుర్కోగలిగే శక్తిని సంపాదించాలి. ఈ సాయాన్ని మరింతమందికి విస్తరించాలన్నది నా లక్ష్యం. 'ఇంకెన్ని రోజులు ఈ సంస్థను నడిపిస్తావ్' అని కొందరు స్నేహితులు, తెలిసిన వాళ్లు అడుగుతారు. 'నా గుండె లయ ఉన్నన్ని రోజులు' అని సమాధానరమిస్తుంటా. ▫

# కరివేప్యాక్!

కూరల్లో కరివేపాకు కనిపించగానే.. పక్కన పడేస్తుంటారు. కానీ, అనేక ఔషధ గుణాలున్న కరివేపాకు.. ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెడుతుంది. ఆయుర్వేదంలోనూ విరివిగా ఉపయోగపడుతుంది. అయితే.. అందాన్ని మెరుగుపరచడంలోనూ కరివేపాకు ముందుంటుంది. కరివేపాకు ఫేస్ ప్యాక్..మచ్చలేని, కాంతిమంతమైన చర్మాన్ని అందిస్తుంది. కరివేపాకులో యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటి మైక్రో బయల్ వంటి గుణాలు పుష్కలం. ఇవి చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. చర్మాన్ని మెరిసేలా చేయడంలోనూ సాయపడతాయి. కరివేపాకులో ఉండే ఔషధ గుణాలు.. చర్మానికి తేమను అందిస్తాయి కూడా!



కొన్ని కరివేపాకులను నీటిలో వేసి ఉడకబెట్టాలి. చల్లారాక.. మిక్సీలో వేసి పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పేస్ట్‌కు తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులకు ప్యాక్‌లా రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వారంలో రెండుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే.. ముఖం ప్రకాశవంతం గా తయారవుతుంది. కరివేపాకు పేస్ట్‌లో రెండుమూడు నిమ్మరసం చుక్కలు వేసి.. ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. ఆరిన తర్వాత ముఖాన్ని కడిగేసుకుంటే.. చర్మం కాంతిమంతం గా మారుతుంది. కరివేపాకు పేస్ట్‌కు, కొద్దిగా పాలు కలిపిముఖానికి ప్యాక్ వేసుకున్నా.. మచ్చలు, ముడతలు తగ్గుతాయి. ▫

# సీతాఫలంతో ఎన్నో లాభాలు..

ఏ రుతువులో లభించే పండ్లను ఆయా రుతువుల్లో తప్పకుండా తినాలన్న విషయం తెలిసిందే వివిధ కారణాల వల్ల చాలామంది ఈ సూత్రాన్ని అంతగా పాటించరు. ఆశ్వయజ, కార్తిక మాసాల్లో సమృద్ధిగా లభించే సీతాఫలం, ఆకుపచ్చగా, తియ్యగా ఉండే ఈ అమృత ఫలం శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది. సీతాఫలంలో క్యాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉంచేందుకు దోహదపడతాయి. ఇందులో విటమిన్ బి6 కూడా ఎక్కువగా ఉంటుంది. మధుమేహం, ఉన్నవాళ్లు కూడా సీతాఫలాన్ని మొహమాటం లేకుండా తినొచ్చు. దాదాపు ఎక్కువగా ఉండే పదార్థ మధుమేహం వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. సీతాఫలం మూడ్ను, రోగాన్నిస్తుంది. వాతాన్ని నివారిస్తుంది. కండ్లు, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని అరికడు తుంది. అల్సర్లు, ఎసిడిటీని నివారిస్తుంది. చర్మానికి మునుపుదనాన్ని ఇస్తుంది. మెదడును ఆరోగ్యం గా ఉంచుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచుతుంది. ఊబకాయం, క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. పండ్లను భోజనం తర్వాత కానీ, భోజనంతోపాటు కానీ తినకూడదని పోషకాహార నిపుణుల సూచన. ఉదయం 11, సాయంత్రం 4 గంటల సమయంలో తినాలట, ఒకసారి ఒక రకం పండును తింటే మంచి రసం తీయడం కంటే పండుగ తింటేనే ఎక్కువ ప్రయోజ నం. సీతాఫలాన్ని పండుగనే కాకుండా బాసుంది ఫోర్, ఐస్క్రీం, హల్వా, కేకుల్లో కూడా వాడుకోవచ్చు. ▫





అందంగా, ఆకర్షణీయంగా కనిపించడానికి అమ్మాయిలు రకరకాల క్రీములు ఎన్నో వాడుతుంటారు. కానీ, మేనికి అందాన్ని తేవడంలో సహజ పదార్థాలకు మించినవి లేవనడం అతిశయోక్తి లేదు. అలాంటి వాటిలో కోడిగుడ్డు కూడా ఒకటి. చర్మం, శిరోజాల సంరక్షణకు భలేగా పనిచేస్తుంది. గుడ్డులోని తెల్లసొనలో కాస్తంత మొక్కజొన్నపిండి, చిటికెడు పంచదార కలిపి, మెత్తని పేస్టులా తయారుచేసి ముఖానికి రాసుకుంటే సరి. ముఖం, పై పెదవి మీద ఉంటే అవాంచిత రోమాలు తొలగిపోతాయి. చర్మం బిగుతుగా తయారై, నల్లమచ్చలనీ తొలగిస్తుంది. దీన్లో

# ఎగ్ అందానికీ, శిల్పాలకు ..



ఉండే విటమిన్లు, మల్టీ విటమిన్లు చర్మానికి తేమ నందించి మృదువుగా ఉండేలా చేస్తాయి. కళకు అనర్హం అన్నట్లుగా కోడిగుడ్డు పెంకులతో అనేక కళాఖండాలు తయారు చేస్తున్నారు. మొజాయిక్ ఆర్ట్‌లో రకరకాల జంతువులు, పక్షులు, మొక్కల్లాంటి అందమైన చిత్రాలు, అద్భుతమైన శిల్పాలుగానూ మారుస్తు న్నారు. ఇక సూక్ష్మంగా, సున్నితంగా చేసే ఎగ్ కార్వింగ్లనూ సృజనాత్మకంగా తీర్చిదిద్దుతారు కళాకారులు. ఏదిఏమైనా గుడ్డు అందానికి అందం ఇవ్వడంతోపాటు, ఆర్ట్ రూపంలో ఆకర్షణీయ రూపాల్లోకీ మారుతోంది. ▫



# పోషకాలు అందించే నీళ్లు..

ఉదయాన్నే ఓ గ్లాసు గోరు వెచ్చని నీళ్ల తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే, వట్టి నీళ్ల కాకుండా అందులో పండ్లు, మూలికలు, కూరగాయలు లాంటివి వేసిన 'ఇన్ఫ్యూజ్డ్' నీటిని తాగడం అలా కొంత మంది అమ్మాయిలకు అలవాటు. ఇవి ఆరోగ్యానికి మంచిదే అయినా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. నిపుణులు.

**జ్ఞాపకశక్తి పెంచే నెయ్యి...** గోరువెచ్చని నీళ్లలో ఓ టీస్పూన్ నెయ్యి వేసుకుని పరగడుపున తీసుకుంటే మెటబలిజం మెరుగుపడుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. హార్మోన్ల క్రమం తప్పకుండా అయ్యి, పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తాయి. వయసు పైబడేకొద్దీ మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గిపోతుంటుంది. కాబట్టి, నెయ్యిని రోజూ తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయి. గుండె ఆరోగ్యం, జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతాయి. అయితే, రోజుకి ఒకటి లేదా రెండు టీస్పూన్ల కంటే ఎక్కువగా తీసుకోవద్దు అంటున్నారు న్యూట్రిషనిస్టులు, నెయ్యిని అధికంగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. అది కూడా ఖాళీ కడుపుతో తీసుకునేట ప్పుడు శరీరం ఎలా ప్రతిస్పందించాలో గమనించుకుని కొనసాగుతుంది.



**మెరిపించే మునగ...** మెరిసే చర్మం కోరుకోని ఆడవాళ్లు ఎవరు? అందుకే, మునగాకుని నీళ్లలో వేసుకుని తాగుతుంటారు. ఇందులో ఉండే విటమిన్ ఎ, సి, ఈ, కాల్షియం, పొటాషియంలు చేసే మేలెంతో, మునగ రక్తంలో చక్కెరస్థాయులనునియంత్రిస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలోనూ, గర్భధారణ సమయంలో వచ్చే భావోద్వేగాలను అదుపులో ఉంచడంలోనూ దీని పాత్ర కీలకం. తల్లుల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది. అందుకే, దీన్ని 'పోషకాల గని' అంటారు. అయితే, మునగ నీళ్ల వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందట. ముఖ్యంగా అధిక మొత్తంలో తీసుకుంటే విరేచనాలు, కడుపునొప్పి, వికారం లాంటివి వస్తాయంటున్నారు నిపుణులు.

**బ్యాక్టీరియకకాలను అరికట్టే ఉప్పు...** కొంతమంది గోరువెచ్చని నీటిలో కాస్తంత ఉప్పు వేసుకుని తాగుతారు. దీనివల్ల శరీరానికి ఎలక్ట్రోలైట్లు అందాయి నరాల పనితీరు మెరుగుపడుతుంది. ఆ నీటితో పుక్కిలిస్తే, నోట్లో ఉంటే చెడు వాతావరణం నశించి, నోటి ఆరోగ్యమూ బాగుంటుంది. అయితే, రోజుకి 5గ్రాములు(టీస్పూన్) కంటే అధికంగా ఉప్పు తినొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. మోతాదు ఎక్కువైతే వాంతులు, అధిక రక్తపోటు.. లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వీటన్నింటి వల్ల ప్రయోజనాలు, జాగ్రత్తలూ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ▫

# అల్లం-వెల్లుల్లి పేస్ట్ పాడవకుండా!

మనం రోజూ చేసుకొనే కూరలు, మాంసహార వంటకాల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయనిదే వాటి తయారీ పూర్తి కాదు. వంటకాలకు రుచిని అందించడంలో దీని తర్వాత ఏదైనా అని చెప్పచ్చు. అలాగని రోజూ దీన్ని తయారుచేసుకోవడం పెద్ద పని. అందుకే ఎక్కువ మొత్తంలో తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు చాలామంది. అయితే ఈ కోరిక ఇది పాడైపోకుండా ఎక్కువ రోజులు ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే. నిపుణులు, అమెటో తెలుసుకుందాం..

◆ .తేమ తగిలితే ఏ పదార్థమైనా త్వరగా పాడైపోతుంది. అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా అంతే! అందుకే దీని తయారీలో వాడే అల్లం ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని శుభ్రం చేసినా.. పొడిగా తుడివాకే మిక్సీ పట్టుకోవాలి. ఎందుకంటే ఇది ఎక్కువ కాలం మన్నుతుంది.



◆ అల్లం వెల్లుల్ని పేస్ట్ తయారుచేసుకున్నాక.. ఈ మిశ్రమానికి ఒకటిన్నర టేబుల్ స్పూన్ పొద్దుతిరుగుడు/పల్లీ/ఆలివ్ నూనె, టీస్పూన్ ఉప్పు కలిపి, గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచుకోవాలి. ఇవి సహజసిద్ధమైన ప్రిజర్వేటి పనిచేసి.. అల్లం వెల్లుల్ని పేస్ట్ ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తుంది.

◆ అల్లంవెల్లుల్లి పేస్ట్ని గాలి చొరబడని జిల్లాక్ బ్యాగ్లో వేసి రిఫ్రిజిరేటర్లో భద్రపరిచినా ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది. అయితే దీనికి ఎలాంటి రంధ్రాలు, లీకేజీలు చూసుకోవడం ముఖ్యం.

◆ కొన్నిసార్లు అల్లం వెల్లుల్లి పేస్ట్ పైలేయర్ పసుపు లేదా ఆకుపచ్చ రంగులోకి మారడం గమనిస్తాం. ఇలా మారడం కూడా అది పాడవుతుందనడానికి ఓ సంకేతమే అంటున్నారు నిపుణులు. ఇలా జరగకుండా ఈ పేస్ట్‌లో టీస్పూన్ నిమ్మరసం వేసి.. గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.

◆ క్లింగ్ ఫిల్మ్, పార్మెంట్ పేపర్.. వీటికి బయటి వాతావరణంలోని తేమ, జిడ్డుదనాన్ని ఆపే లక్షణాలుంటాయి. అందుకే అల్లం వెల్లుల్లి పేస్ట్ని గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకొని.. ఆ గ్లాస్ జార్న క్లింగ్ ఫిల్మ్/పార్మెంట్ పేపర్‌తో మూసేయాలి. ఇది ఈ పేస్ట్ ఎక్కువ కాలం తాజాగా ఉండేందుకు సహాయపడుతుంది. మార్కెట్లో మనం కొనే చాలాపార్యూ క్లింగ్ ఫిల్మ్/మెంట్ పేపర్‌తో సీల్ చేసి రావడం మనం చూస్తుంటాం. ఆయా పదార్థాలు ఎక్కువ కాలం తాజాగా ఉండడానికే ఇలా ప్యాక్ చేస్తుంటార!

◆ అల్లం వెల్లుల్లి పేస్ట్ చిన్న చిన్న ముద్దల్లా చేసుకోవాలి. వీటిని ఫాయిల్ పేపర్/ఐస్క్యూబ్ ట్రేలో పెట్టి కొన్ని గంటల పాటు ఫ్రీజర్‌లో ఉంచాలి. దీనితో ఈ బాల్స్ గడ్డకట్టుకుపోతాయి. ఇప్పుడు వీటిని గాలి చొరబడని జిల్లాక్ బ్యాగ్లో వేసి.. ఫ్రిజ్లో పెట్టుకోవాలి. ఇలా ఫ్రీజ్ అయిన ఈ బాల్స్ కనీసం మూడు నెలల పాటు నిల్వ ఉంటాయ! కావాలనుకున్నప్పుడు ఒక బాల్ తీసుకొని నేరుగా వంటకాల్లో వేసుకుంటే సరిపోతుంది.

◆ అల్లం వెల్లుల్లి పేస్ట్ భద్రపరచుకునేలా గాలి చొరబడని గ్లాస్ జార్‌లో నింపుతాం. ఇప్పుడు ఈ పేస్ట్ పైలేయర్ మునిగేలా వెనిగర్ పోయాలి. ఆపై మూత గట్టిగా బిగించి ఫ్రిజ్లో పెట్టేయాలి. ఇలా నిల్వ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ కొన్ని నెలల పాటు తాజాగా ఉంటుంది.

◆ నిల్వ చేయాలనుకున్న అల్లం వెల్లుల్లి పేస్ట్ బేకింగ్ షీట్లపై పరిచి.. 50 సెంటీగ్రేడ్ ఉండే ఉష్ణోగ్రత వద్ద కాసేపు అవెన్‌లో పెట్టాలి. దీనివల్ల అందులో ఉండే తేమ ఆవిరైపోతుంది. ఇప్పుడు దీన్ని గాలి చొరబడని సీసాలో వేసి ఫ్రిజ్లో పెట్టుకోవాలి. ఇలా డీహైడ్రేట్ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ▫

# కార్తికంలో దానం

మనం ఏ పురాణాన్ని చదివినా మానవతా దృక్పథాలు కనబడతాయి. కార్తీక పురాణములో ఒక కథ ఉంది. కార్తీక మాసంలో ఏ దానము ముఖ్యమో, ఎవరికి దానము ఇవ్వలేనో చెప్పమని జనకుడు వశిష్టమహర్షిని అడిగాడు.. అన్ని దానాలు మంచివేనంటూ దీపదానము అతిముఖ్యమని శివాలయమునగాని, వైష్ణవాలయమునగాని దీపదానం చేయటం, దీపాన్ని వెలిగించటం మంచిదని వశిష్ట మహర్షి చెప్పి, ఉదాహరణకు ఒక కథ చెబుతాడు. పూర్వము పాంచాల దేశమును పాలిస్తున్న రాజు సంతానములేక ఎన్నెన్నో యజ్ఞ యాగాదులను చేశారు. అయినా సంతానము కలుగలేదు. ఆయన విసుగు చెంది గోదావరి తీరాన తపస్సుకు కూర్చున్నాడు. పిప్పలాదుడను మునిపుంగవుడొచ్చి ఎందుకు తపస్సు చేస్తున్నావని అడిగాడు. సంతానము కొరకు అవి రాజు చెప్పాడు. ఆ ముని రాజుతో, "ఓయీ! కార్తీక మాసమున శివ సనిధిని శివదేవుని ప్రతికొరకు దీపదానము చేస్తే నీ కోరిక తీరుతుంది. అని చెప్పాడు. అత్యంత భక్తితో శివాలయమున కార్తీక మాసమంతా దీపారాధన చేసి, ఆ రాజు భార్య గర్భవతి అయి ఒక కుమారుని కన్నది మనకు కార్తీక పురాణములో కనబడే కథ. అన్ని దానాలు మంచిమే శివాలయం, వైష్ణవాలయం రెండు పుత్ర స్థలాలే. భేదం లేదు. యజ్ఞయాగాదులు చేసే సంతానం కలుగలేదు. సంతానం కొరకు తపిస్తే, సరైన మార్గదర్శి వచ్చాడు. ఏవిషయం లోనైనా తపన తపస్సు) ముఖ్యం, అది ఉంటేనే ఉద్దేశం నెరవేరుతుంది..దానము చేస్తే శివుడు ప్రతినొందుతాడు. కోరిన వరాన్ని ఇస్తాడు. చేసే ఆ దానం నిర్లక్ష్యంతో చేయరాదు, భక్తి శ్రద్ధలతో చేయాలి విద్యుచ్ఛక్తి లేని ఆ రోజుల్లో ఊరికి కేంద్రమైన ఆలయం ప్రతి సాయంత్రం దీప కాంతులను దశ దిశల వ్యాపింప చేయాలన్న సద్భావంతో ఆలయంలో దీపాలను వెలిగించాలి అని చెప్పి ఉంటారని అర్థమవుతుంది. అంతేకాదు, ఇంట్లో దీపం కూడా వెలిగించుకోలేని పేదరికంలో మ్రగ్గుతువు వారికి ఉపకారం చేస్తే దృష్టితో దీప దానం చేయండి, ఇతర దానాలు చేయండి, మీకు మంచి కలుగుతుంది అని ధనవంతులకు హితవు చెప్పినట్టు తెలుస్తుంది మనం నీతిని గ్రహించి, నేటి పరిస్థితుల్లో ఎవరికి ఏది అవసరమో దాన్ని దానం చేయాలి ఋషుల ఆశయం నెరవేరుతుంది

- రాచమడుగు శ్రీనివాసులు



ఆధ్యాత్మికం

# మైక్రో-డోసింగ్ ఇప్పుడిదే ట్రెండ్ !




ఉదయాన్నే లేవాలి. జిమ్ముకు వెళ్లాలి. నడక, పరుగుకు సమయం కేటాయించాలి. మెట్లు ఎక్కి దిగాలి. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలిని ఏర్పాటుచేసుకోవాలని కోరుకోని మహిళలు ఉంటారా? ఇక కాలేజీ అమ్మాయిల విషయంలో చెప్పనక్కర్లేదు. ఫిట్‌నెస్ అంశానికి ఫిదా అయ్యి వేలకు వేలు జిమ్‌లకు కడుతున్నారు. అయితే ఈ ప్రణాళికలన్నీ మాటల్లోనే... క్షేత్రస్థాయిలోకి వచ్చేటప్పటికీ సమయం లేదు, నిద్రలేమి, అలసట, ఈరోజు వద్దులే రేపు వెళ్లాం అంటూ సరిపెట్టుకుంటున్నారు. దాంతో రోజువారీ కార్యకలాపాల్లో ఒకేచోట స్థిరంగా ఉండిపోతూ శరీరానికి కదలికలు లేక అనారోగ్యాల పాలవుతున్నాయి.

మీరూ ఆ కోవకు చెందిన వారేనా... అయితే ఇలాంటి వారందరికీ ఈ మైక్రోడోసింగ్ ట్రెండ్ సరిగ్గా సరిపోతుంది. రోజులో విడతల వారీగా శరీరానికి కావాల్సిన శ్రమను అందించడమే మైక్రోడోసింగ్. జిమ్‌కంటూ ప్రత్యేకంగా సమయం కేటాయించకుండా. డెస్క్‌లూ, ఆఫీసులూ, స్కూళ్లూ, కాలేజీలూ ఇలా ప్రాంతమేదైనా.. కూర్చున్న చోటే వ్యాయామం చేయడం. టీ బ్రేక్స్ తీసుకుని బాల్కనీ దాకా నడవడం, అలారం పెట్టుకుని మరీ ఆఫీస్ చుట్టి రావడం.. దీనిలోని ప్రత్యేక అంశాలు. అయితే ఇవన్నీ ఇప్పటికే చాలామంది పాటిస్తున్నా.. ఈ మధ్య ఇలాంటి వాటికి ప్రాధాన్యం ఎక్కువైందని ఇటీవల విడుదలైన హెల్త్ సర్వేలు చెబుతున్నాయి. బాగా ఒత్తిడిగా అనిపించినప్పుడో.. అలసట, ఆందోళనా చుట్టుముట్టినప్పుడో మైక్రో-డోసింగ్ అంటూ ఈ తరహా వ్యాయామాలు చేసునతన్నారట. మీరూ చేస్తున్నారా? లేకపోతే మొదలుపెట్టండి మరి. ▫



## ఆసియా యూత్ గేమ్స్
# స్వర్ణం సహా ప్రీతికి డబుల్ మెడల్స్

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ప్రీతిస్మిత భోయ్ యూత్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. ఈ గేమ్స్‌లోని వివిధ విభాగాల్లో ప్రీతి స్వర్ణం, రజత పతకాలను సాధించింది. బహ్రెయిన్‌లోని మనామాలో సోమవారం జరిగిన ఆసియా యూత్ గేమ్స్‌లో ప్రీతిస్మిత భోయ్ 92 కిలోల బరువును ఎత్తి యూత్ వరల్డ్ రికార్డ్‌తో వెయిట్ లిఫ్టింగ్‌లో క్లీన్ జెర్క్ స్వర్ణం సాధించింది. ఆమె స్నాచ్ విభాగంలో 66 కిలోల ఎత్తి రజత పతకాన్ని కూడా గెలుచుకుంది, కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో ఆమె మునుపటి యూత్ నేషనల్ రికార్డును ఈ సారి 3 కిలోలు అధిగమించింది. గత సంవత్సరం యూత్ వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 76 కిలోల లిఫ్ట్‌తో ఆమె నెలకొల్పిన 40 కిలోల కేటగిరీ రికార్డు తర్వాత, 16 ఏళ్ల ఆమె సాధించిన రెండవ యూత్ ప్రపంచ రికార్డు ఇది. ఆమె తన మొదటి ప్రయత్నంలోనే స్నాచ్‌లో విజయవంతంగా 66 కిలోల బరువును ఎత్తడంతో రోజును ప్రారంభించింది. కానీ తదుపరి రెండు ప్రయత్నాలలో వరుసగా 68 కిలోలు మరియు 69 కిలోలు ఎత్తడంలో విఫలమైంది. దీని వలన ఆమె డబుల్ స్వర్ణం సాధించే అవకాశాన్ని కోల్పోయింది, ఎందుకంటే చైనాకు చెందిన జిహాంగ్ వు స్నాచ్‌లో ఆమెను అధిగమించి 68 కిలోల ఉత్తమ ప్రదర్శనతో బంగారు పతకాన్ని సాధించింది.



## కెనడా మహిళల ఓపెన్
# వరల్డ్ ర్యాంకర్‌ను ఓడించిన అనాహత్

**న్యూఢిల్లీ:** కెనడా మహిళల స్క్వాష్ ఓపెన్‌లో ప్రపంచ 20వ ర్యాంకర్‌ను అనాహత్ సింగ్ ఓడించింది. టొరంటోలో జరిగిన కెనడియన్ మహిళల ఓపెన్ స్క్వాష్‌లో భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్ విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ప్రపంచ ర్యాంక్‌లో 43వ స్థానంలో ఉన్న 17 ఏళ్ల అమ్మాయి అనహత్, ఫ్రాన్స్‌కు చెందిన ఆరో సీడ్ మెలిస్సా అల్వేస్‌ను 17 నిమిషాల్లో 3-1 (12-10, 12-10, 8-11, 11 -2) తేడాతో ఓడించింది. ఆమె తదుపరి మంగళవారం బెల్జియంకు చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ మరియు రెండవ సీడ్ టిన్నె గిలిస్‌తో తలపడనుంది. కాగా ఈ నెల ప్రారంభంలో, ఐదు ఆటల థ్రిల్లర్‌లో ఈజిప్టుకు చెందిన జానా స్వైఫీ చేతిలో ఓడిపోయిన తర్వాత అనాహత్ బోస్టన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్ నుంచి నిష్క్రమించింది. అయితే ఆగస్టులో అనాహత్ ఏడు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమ ప్రపంచ ర్యాంకింగ్ 46కి చేరుకున్నప్పుడు మొదటిసారి టాప్ 50లోకి ప్రవేశించింది.

## మహిళల వన్డే వరల్డ్ కప్..
# సెమీస్‌కు వర్షం ఎఫెక్ట్





### ఇండియా, ఆస్ట్రేలియా ఫైనల్?

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్స్ నాలుగు జట్ల మధ్య జరగనుంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, భారత జట్లు సెమీఫైనల్స్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఆస్ట్రేలియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. టీమిండియా నాల్గవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందువల్ల, భారత్, ఆస్ట్రేలియా సెమీఫైనల్స్‌లో తలపడతాయి.





ఈ రెంటి మధ్య సెమీఫైనల్స్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. అలాగే ఇంగ్లాండ్ రెండవ సెమీఫైనల్లో ఈ నెల 29న దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. సెమీఫైనల్ చిత్రం స్పష్టంగా ఉన్నప్పటికీ, వర్షం భయం ఉంది. శ్రీలంకలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే 5 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. ఇప్పుడు మొంథా తుపాన్ ప్రభావంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. అందువల్ల, సెమీఫైనల్‌లో వర్షం పడితే విజేతను ఎలా నిర్ణయిస్తారనే ప్రశ్న తలెత్తుతుంది. గ్రూప్ దశలో వర్షం పడి మ్యాచ్ రద్దు అయితే, రెండు జట్లకు చెరో పాయింట్ ఇవ్వనున్నారు. కానీ, ఈ నియమం సెమీఫైనల్‌కు వర్తించదు. కాబట్టి, సెమీఫైనల్‌లో వర్షం పడి మ్యాచ్ రద్దు చేస్తే, ఫలితం ఎలా నిర్ణయించనున్నారో అనేది చర్చ జరుగుతోంది. సెమీఫైనల్స్‌లో వర్షం పడితే మ్యాచ్‌ను కొనసాగించడానికి రిజర్వ్ డేను నిర్ణయించారు. షెడ్యూల్ చేసిన రోజున మ్యాచ్ జరగకపోతే, మరుసటి రోజు మ్యాచ్ జరుగుతుంది. అంటే, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ మధ్య జరిగే మ్యాచ్‌లో వర్షం పడితే, ఆ మ్యాచ్‌ను మరుసటి రోజు నిర్వహిస్తారు. మరోవైపు, భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే మ్యాచ్‌లో కూడా అదే పరిస్థితి తలెత్తితే, ఈ నెల 31ని రిజర్వ్ డేగా పక్కన పెట్టారు. రిజర్వ్ డేన కూడా వర్షం కారణంగా మ్యాచ్ జరగకపోతే, పాయింట్ల పట్టిక ఆధారంగా ఫలితం నిర్ణయించబడుతుంది. అంటే, వర్షం కారణంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరగకపోతే, ఆస్ట్రేలియాకు చివరి రౌండ్‌కు టికెట్ లభిస్తుంది. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉన్న జట్టుకు ముందుకు సాగే అవకాశం లభిస్తుంది. ఇక ఫైనల్స్‌కు రిజర్వ్ డేను రిజర్వ్ చేశారు. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. వర్షం కారణంగా ఆ రోజు మ్యాచ్ జరగకపోతే, నవంబర్ 3న జరుగుతుంది. అయితే, ఈ రోజు కూడా మ్యాచ్ జరగకపోతే, ఫైనల్‌కు అర్హత సాధించిన రెండు జట్లను విజేతలుగా ప్రకటిస్తారు.

## ఆసియా రగ్బీ ట్రోఫీలో..
# రన్నరప్‌గా భారత్



**న్యూఢిల్లీ:** ఆసియా రగ్బీ ఎమిరేట్స్ ట్రోఫీ-2025లో భారత్ రన్నరప్‌గా నిలిచింది. కోచ్ బెన్ గొల్లింగ్స్ నేతృత్వంలోని భారత్ జట్టు ఆసియా టాప్‌టైర్ సెవెన్స్ సిరీస్‌కు అర్హత సాధించింది. మస్కట్‌లో జరిగిన ఆసియా రగ్బీ ఎమిరేట్స్ సెవెన్స్ ట్రోఫీలో భారత సీనియర్ పురుషుల రగ్బీ సెవెన్స్ జట్టు రన్నరప్‌గా ప్రచారాన్ని ముగించింది. అగ్రశ్రేణి రగ్బీ సెవెన్స్ పోటీ అయిన ఆసియా రగ్బీ ఎమిరేట్స్ సెవెన్స్ సిరీస్ కి ప్రమోషన్‌ను సంపాదించింది. మాజీ ఇంగ్లాండ్ అంతర్జాతీయ ఆటగాడు, ప్రధాన కోచ్ బెన్ గొల్లింగ్స్ నేతృత్వంలో, భారత జట్టు టోర్నమెంట్ అంతటా క్రమశిక్షణ, నైపుణ్యం మరియు స్థితిస్థాపకతను ప్రదర్శించింది. లెబనాన్‌పై 14-10 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించింది, ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌పై 26-5 తేడాతో విజయం సాధించి గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. నాకౌట్ దశల వరకు ఈ జోరు కొనసాగింది. క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ఇరాన్‌ను 21-7 తేడాతో ఓడించి, సౌదీ అరేబియాపై 17-0 సెమీఫైనల్ విజయాన్ని నమోదు చేసి ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్ పోరులో, భారత్ రగ్బీ జట్టు తీవ్రంగా పోరాడినా కాని కజకిస్తాన్ చేతిలో 0-27 తేడాతో ఓడిపోయి రన్నరప్‌గా మిగిలింది.

# రంజీలో చరిత్రాత్మక విజయం

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ చరిత్రలో అరుదైన సంఘటన నమోదైంది. కేవలం 90 ఓవర్లలోనే మ్యాచ్ ముగిసింది. 91 ఏళ్ల రంజీ ట్రోఫీ హిస్టరీలో ఇంత తొందరగా (ఓవర్ల పరంగా) ముగిసిన మ్యాచ్ ఇదే కావడం విశేషం. పూర్తిగా బౌలర్ల ఆధిపత్యం కనబర్చిన ఈ మ్యాచ్‌లో 4 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 32 వికెట్లు నేలకూలాయి. ఓవరాల్‌గా 359 రన్స్ నమోదు అయ్యాయి. 2025 -26 రంజీలో భాగంగా రెండో రౌండ్ మ్యాచ్‌లో ఎలైట్ గ్రూప్ సి నుంచి సర్వీసెస్-అసోం జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన అసోం 17.2 ఓవర్లలో 103 రన్స్‌కు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన సర్వీసెస్ 29.2 ఓవర్లకు 108 రన్స్‌కు కుప్పకూలింది. దీంతో తొలి రోజు ముగియక ముందే మొదటి ఇన్నింగ్స్‌ల్లో రెండు జట్లు ఆలౌట్ అయ్యా యి. చివరి సెషన్‌లోఅసోం రెం డోఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారం భించింది. ఇందులో కూడా తొలిరోజే అసోం5వికెట్లు కోల్పోయింది. 565 స్కోర్‌తో తొలి రోజు ఆట ముగిసింది. ఇక రెండో రోజు మొదటి సెషన్ లోనే అసోం ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 565కు అసోం కేవలం 19 రన్స్



జోడించి మిగిలిన 5 వికెట్లు కోల్పోయి 29.3 ఓవర్లలో 75 పరుగులకు కుప్పకూలింది. ఇక71పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి మొత్తం 540 బంతులు మాత్రమే ఆడాయి. దీంతో ఓవరాల్‌గా రంజీ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ముగిసిన మ్యాచ్‌గా రికార్డు కొట్టింది.

# దలాల్‌స్ట్రీట్‌లో ఈక్విటీ సూచీల ర్యాలీ



**ముంబయి, అక్టోబరు 27:** దేశీయ స్టాక్ సూచీలో వారం ప్రారంభంలో లాభాలతో పరుగులు తీసాయి. త్రైమాసిక ఫలితాలు,అ ంతర్జాతీయ ధోరణులు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరి చాయి. ఇంధనం, ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్‌స్టాక్స్ భారీగా ర్యాలీ తీసాయి. అమెరికా చైనా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తున్నాయన్న వార్తలకు తోడు అమెరికా ద్రవ్యోల్బణం కొం తమేర దిగిరావడం కూడా ఫెడ్‌రిజర్వు రేట్ కట్‌లకు మార్గం ఏర్పరిచిందని ఇన్వెస్టర్ల అం చనా. బిఎస్ఇ సెన్సెక్స్ 566.96 పాయింట్లు పెరిగి 84,788.84 పాయింట్లవద్దముగిసింది. నిఫ్టీ సూచీ కూడా 170.90 పాయింట్లు పెరిగి 25,966.05 పాయింట్లవద్దముగిసింది. ఇక కంపెనీలపరంగాచూస్తే భారతి ఎయిర్‌టెల్ 2.56శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.24శాతం, హెచ్‌డిఎఫ్‌సి 0.82శాతం పెరిగాయి. ఇక బిఎస్ ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.72శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.51శాతం పెరిగాయి. మొత్తం 2178 కంపెనీలషేర్లుపెరిగితే 2114 షేర్లు క్షీణించాయి. మరో 218 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. భారత విదేశీకరెన్సీ రిజర్వులు 4.496 బిలి యన్‌డాలర్లుపెరిగి రికార్డుస్థాయి అంటే 702.28 బిలియన్ డాలర్లకు చేరడం మార్కెట్లకు కలిసొచ్చింది. బంగారం నిల్వలు కూడా 6.181 బిలియన్‌డాలర్లు పెరిగి 108.546 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇక డాలరుతో రూపా యి మారకం విలువలు 87.83వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ 1.44శాతం క్షీణించి 1,21,676వద్ద కొనసాగాయి. బ్రెంట్ ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 44సెంట్లు పెరిగి 65.50డాలర్లుగా కొనసాగాయి. డౌజోన్స్ ఫ్యూచర్స్ ప్రస్తుతం 259 పాయింట్లుపెరిగింది. యూరోపియన్ సూచీలు అన్నీ కూడా ఫెడ్‌రి జర్వు నిర్ణయాలకు అనుగుణంగా కదిలాయి. జపాన్‌నిక్కీ రెండుశాతంపెరిగి 50వేల మార్కును చేరింది. నిఫ్టీలో పిఎస్‌యు సూచీ 2.22శాతం పెరిగింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా 5.05, కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా 3.38శాతం, సెంట్రల్ బ్యాంకు 2.88శాతం, పీఎన్‌బి 2.78 శాతం, యుకోబ్యాంకు 2.65శాతం, యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.63శ్శాతం, ఎస్‌బిఐ 2.48శాతం, ఐఒబి 2.15శాతం, పంజాబ్‌సింధ్ బ్యాంకు 1.66శాతం, ఇండియన్ బ్యాంకు 1.63 శాతం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 0.53శాతం చొప్పున పెరిగాయి. కోటక్ బ్యాంకు 1.74శాతం క్షీణించింది.

# డెట్ సెక్యూరిటీల్లో రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రాధాన్యం

### ఎక్కువ డిస్కౌంట్లు, ఎక్కువ కూపన్‌రేట్ల ఆఫర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:**స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ డెట్ సెక్యూరిటీల మార్కెట్‌లో రిటైల్ ఇన్వెస్టర్లను ప్రోత్సహవించాలని నిర్ణయించింది. డెట్‌సెక్యూరిటీల పబ్లిక్ ఇష్యూల్లో వీరికి ప్రాధా న్యత ఇచ్చేందుకుగాను ఒక సంప్రదింపుల పత్రం విడుదలచేసింద.ఇ సెబీ ఇందుకోసం కొన్ని ప్రోత్సాహకాలు కూడా సిఫారసుచేసింది. వీరికి ఎక్కువ కూపన్‌రేటు లేదా ఎక్కువ డిస్కౌంట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఇష్యూధరకంటే మరికొంత ప్రోత్సాహకం ఉంటే వారి భాగస్వా మ్యం పెరుగుతుందని అంచనా. సీనియర్ సిటిజన్లు, మహిళలు, సాయుధదళాల సిబ్బంది వంటి కేటగిరీలకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవలి ఇష్యూ అయిన ఎన్సీడీలలో 81.49 బిలియన్ రూపాయలకు తగ్గడాన్ని సెబీ సీరియస్‌గా తీసుకుంది. అదే గత ఏడాది అయితే 191.68 బిలియన్ రూపాయలు పబ్లిక్ ఇష్యూలో వచ్చాయి. ఈ తగ్గుదలను భర్తీ చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రాధాన్యం పెంచాలని నిర్ణయించింది. అయితే సెబీ జారీ చేసిన ఈ సంప్రదింపుల పత్రంపై సంబంధిత వర్గాల నుంచి అభిప్రాయాలను కోరింది. వచ్చే నెల 17వ తేదీలోపు తమకు తెలియజేయాలని సూచించింది.



# అదానీ ఎనర్జీ నికరలాభం రూ.557 కోట్లు




**ముంబయి, అక్టోబరు 27:** ఆదాని ఎనర్జీ సొల్యూషన్స్ రెండోత్రైమాసికంలో 21శాతం నికరలాభాలను పెంచుకోగలి గింది. 557 కోట్లు ఆర్జించినట్లు ఎక్ఛేంజిలకు నివేదిక్చింది. ఏడాదిక్రితం ఇదే కాలంలో 314 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈ త్రమాసికంలో 557కోట్లు రా బట్టింది. ఇక రాబడులు మొత్తం 6767 కోట్లుగా ఉన్నాయి. మొదటి ఆరునెలల కాలంలోనే 13,793కోట్లు ఆర్జిం చామని కంపెనీ ప్రకటిం చింది. ఇబిటిడా అయితే 2126 కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే 12శాతం పెరిగింది. స్మార్ట్ మీటరింగ్ బిజినెస్‌లో పంపిణీ విభాగం రాబడులు పెరిగాయి. అర్ధసంవత్సర కాలంలో ఎబి టిడా 13శాతం పెరిగి రూ.4144కోట్లుగా ఉంది. మొదటి ఆరునెలల కాలంలోనే 1404 కోట్లుగా ఉంది. రెండో త్రైమాసికంలో 25శాతం పెరిగింది. మార్కెట్ సమయం ముగిసిన తర్వాత కంపెనీ తన ఫలితాలు ప్రకటించింది. కంపెనీ షేర్లు 0.16శాతం పెరిగి బిఎస్ఇలో రూ.946 వద్ద ట్రేడ్ అయ్యాయి.




**వాణిజ్యం**

## ఇండియన్ ఆయిల్ నికరలాభం
# 7817.55 కోట్లు

**ముంబయి, అక్టోబరు 27:** ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రెండోత్రైమాసికం లో 7817.55 కోట్ల నికరలాభం ప్రకటించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 169.58 కోట్ల నికరనష్టం చవిచూసిన సంస్థ ఈ ఏడాది లాభా ల్లో దూసుకుపోయింది. అంతర్జాతీయంగా ముడి చమురుదరలు తగ్గడంతో ప్రతి బ్యారెల్‌ముడి చమురుపైనా 19.6 డాలర్లు రాబడి సాధించింది. ఏప్రిల్ సెప్టెంబరుకాలంలో స్థూల రిఫైనింగ్ మార్జిన్ బ్యారెల్‌కు 6.32 డాలర్లుగా ఉంది. అం తకుముందు 4.08 డాలర్లు మాత్రమే ఉండేది. కార్యకలాపాలద్వారా రాబడులు 2.06 లక్షల కోట్లు సాధించింది. వార్షికపద్ధతిలోచూస్తే 3.9శాతం నమోదుచేసింది. మొత్తం వ్యయాలు 1.96 లక్షలకోట్లుగా చూపింది. అంతకుముందు ఏడాది రెండోత్రైమాసికంలో 2.01 లక్షలకోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కూడా 2.14 లక్షలకోట్లు వ్యయాలుచూపించింది. కంపెనీ ఇప్పటివరకూ 17.609 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడిచమురును శుద్ధిచేసింది. స్థూలంగా చెప్పాలంటే రాబడులు 2.06 లక్షల కోట్లుకాగా నికరలాభం 7817.55 కోట్లు, ప్రతి వాటాకు రాబడి 5.68 రూపాయలుగా ఉంది.

## టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు రూ.148.16 కోట్లు లాభం

**ముంబయి, అక్టోబరు 27:** టాటాస్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ రెండోత్రైమాసికంలో నికరలాభం 19.8శాతం పెంచుకోగలిగింది. 148.16 కోట్ల నికరలాభం అర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో 123.69 కోట్లు ఆర్జించిన టాటా ఇన్వెస్ట్‌మెంట్‌కార్పొరేషన్ ఈసారి లాభాలు పెంచుకోగలిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చిన రాబడులు 153.98 కోట్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదేకాలంలో 142.48 కోట్లు




రాబడులు నమోదు చేసింది. టాటా గ్రూప్ లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థగా కొనసాగుతున్న మధ్యస్థాయి హోదాతో నడుస్తోంది. రెండో త్రైమాసికంలో డివిడెండ్ల ద్వారా కేవలం 116.44 కోట్లు ఆర్జించింది. కంపెనీ అంతకు ముందు ఏడాది 102.14 కోట్లు రాబట్టినసంగతి తెలిసిందే. ఇక కంపెనీ వ్యయాలు 11.40 కోట్లు పెరిగాయి. అంతకుముందు ఏడాది 9.43కోట్లు మాత్రమే ఉన్నాయి. సోమవారం కంపెనీ స్టాక్ 837.20 వద్దముగిసింది. ముందురోజు కంటే 0.03శాతం క్షీణించినట్లు కనిపించింది.

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ ఎండి బెయిల్ పిటిషన్‌పై సిబిఐకి నోటీసులు




**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** డిహెచ్‌ఎఫ్ఎల్ ఎండి కపిల్‌వాద్వాన్ దాఖలుచేసుకున్న బెయిల్‌పి టిషన్‌పై అభ్యంతరాలుంటే వెంటనే వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐని ఆదేశించింది. కంపెనీ వేలాదికోట్ల అవినీతి కుంభకోణానికి పాల్పడిన కేసులో వాద్వాన్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ జెకె మహేశ్వరి, విజయక్ష బిష్ణోయ్‌లతో కూడిన బెంచ్ ఇందుకు సంబంధించి తన వివరణ ఇవ్వాలని సిబిఐకి నోటీసులు జారీ చేసింది. అలాగే ఢిల్లీ హైకోర్టు తన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడాన్ని కూడా వాద్వాన్ సుప్రీంలో సవాల్‌చేసారు. సిబిఐనుంచి వివరణ అందిన తర్వాత సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయం ప్రకటిస్తామని చెప్పింది. కపిల్‌వాద్వాన్ ఆయన సోదరుడు ధీరజ్ వాద్వాన్‌లు భారీ ఎత్తున ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని, 34,900 కోట్లరూపాయలు 17 బ్యాంకులనుంచి తీసుకున్న రుణమొత్తాన్ని దారిమళ్లించారని సిబిఐ ఆరోపించింది. మొత్తం 87 డొల్ల కంపెనీలను సృష్టించి తమ అసోసియేట్లు, ఉద్యోగులపేరిట ఏర్పాటుచేసి నిధులను మళ్లించినట్లు సిబిఐ గుర్తించింది. మనుగడలోలేని బాంద్రా బ్రాంచ్ 001 పేరిట గృహరుణాలు ఇచ్చినట్లుగా చూపించింది. సిబిఐ వాద్వాన్‌ను 2022 జులైలోనే అరెస్టుచేసింది. అదే ఏడాది ఆయనకు దిగువకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అయితే సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను 2024 జనవరిలో పక్కనపెట్టింది. కేసులో తీవ్రస్థాయి ఆర్థికనేరాలు న్నందున బెయిల్ రద్దుచేసినట్లు వెల్లడించింది. అలాగే ఢిల్లీ హైకోర్టుకూడా ఈ ఏడాది ఆగస్టులో బెయిల్ తిరస్కరించింది. ఆరోపణలు తీవ్రస్థాయి లో ఉన్నందున వీలుకాదని చెప్పింది. ఈ అవినీతి ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలిగించేదిగా ఉందని అందువల్ల కస్టడీలోనే ఉంచాలని కోర్టు ఆదేశించింది. అయితేరుణాలరూపంలో సేకరిం చిన ఈ నిధులను వివిధ సంస్థలకు మళ్లిం చారని, ఇవన్నీ కూడా వాద్వాన్ కుటుం బం, వారి అనుబంధ సంస్థల్లోకి వెళ్లాయని, వాటికి రుణాలు మంజూరు చేసినట్లుగా రికార్డుల్లో చూపించారన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకుల్లోకి 49% విదేశీ పెట్టుబడులు

### ఆర్బీఐ అభిప్రాయం కోరిన ఆర్థికశాఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రభుత్వరంగ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 49శాతంగా ఉండేవిధంగా ఆర్థికశాఖ సూచిస్తోంది. ఇందుకు ఆర్బీఐ అభిప్రాయాన్ని కూడా కోరింది. ప్రస్తుతం విదేశీ పెట్టుబడులను 20శాతానికి మాత్రమే పరిమితంచేసారు. ప్రైవేటు బ్యాంకులు మాత్రం 74శాతం వరకూ విదేశీ యాజమాన్య హక్కులు పొందేవిధంగా ఫ్‌డిఐకి అనుమతులిచ్చినట్లు తెలిపింది. భారత్‌లోప్రస్తుతం 12 ప్రభుత్వరంగ బ్యాంకులున్నాయి.వాటి మొత్తం ఆస్తుల విలువ 1.95 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. దేశ బ్యాం కింగ్ రంగంలో వీటి వాటా 55శాతంగా ఉంది. ప్రభుత్వం కనీసం 51శాతం వాటాలను ఈ బ్యాంకుల్లో సర్కారువాటాగా ఉంచి మిగిలిన మొత్తానికి విదేశీ పెట్టుబడులను ఆమోదించాలని చూస్తోంది. బ్యాంకింగ్ రంగ మనుగడకోసమే ఈ చర్యలు అవసరమని ఆర్థికశాఖ చెపుతోంది. దుబాయి కేంద్రంగా ఉన్న ఎమిరేట్స్‌కు చెందిన ఎన్బీడీ ఆర్బీఎల్ బ్యాంకులో 60శాతం వాటా కొనుగోలుకు ముందుకువచ్చింది. ఈ డీల్ విలువ




300 కోట్ల డాలర్లు. ప్రిఫరెన్షియల్ ఇష్యూగా 51శాతం వాటాకు ముందుకువచ్చింది. అలాగే జపాన్‌కు చెందిన సుమితోమో మిట్సుయి బ్యాంకింగ్‌కార్పొరేషన్ 20శాతం వాటాను ఎస్‌బ్యాంకులో కొనుగోలుచేసింది. సింగపూర్ డిబిఎస్, కెనడా ఫెయిర్‌ఫ్యాక్స్ సంస్థలుకూడా బ్యాంకుల్లో వాటాలు కొంటున్నాయి. అయితే ఇవి కేవలం ప్రైవేటు బ్యాంకులకే పరిమితం అయ్యాయి. ఈ డీల్స్ ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దీర్ఘకాలిక డీల్‌గా ఉండాలని సంస్థాగత ఇన్వెస్ట ర్లనుంచి అయితే మరింతగా మేలుజరుగుతుందని ఆర్థికశాఖ అధికారులు చెపుతున్నారు. ఇపుడు ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కూడా ఎఫ్‌డిఐల పరిమితిని పెంచేందుకు నిర్ణయించడంవల్ల ఆర్థి కంగా బ్యాంకులు మరింతగా నిలదొక్కుకోగలవని అంచనా.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.